www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 20-10-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 202
శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, బహుళపక్షం; తిథి: చతుర్దశి మ.3.45 తదుపరి అమావాస్య నక్షత్రం: హస్త రా.8.17 తదుపరి చిత్త, వర్జ్యం: తె.5.11-6.57; దుర్ముహూర్తం: మ.12.22-1.09, మ.2.41-3.27; అమృతఘడియలు: మ.1.40-3.26; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 6.13; సూర్యాస్తమయం: 5.46 | వరంగల్
Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

3 నుంచి కాలేజీల సమ్మె

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రైవేటు కళాశాలల సమాఖ్య నిర్ణయం

ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు

సర్కారుపై నమ్మకం సన్నగిల్లుతోంది

ప్రభుత్వం తీరుతో కాలేజీలను కొనసాగించలేని దుస్థితి: యాజమాన్యాలు

11





21 ఏళ్లకే ఎమ్మెల్యే!

ఎన్నికల్లో పోటీకి అర్హత వయసును తగ్గిస్తూ తీర్మానం చేస్తాం

పార్లమెంటులో చట్ట సవరణ చేయాలి

గాంధీ పేరు దేశానికి పర్యాయపదం

మతతత్వవాదులు బ్రిటిషర్ల కన్నా ప్రమాదం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌పై కుట్ర

బీఆర్ఎస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందాలు

రాజీవ్ సద్భావన సంస్మరణలో ముఖ్యమంత్రి

నమ్మకానికి మారుపేరు యాదవులు

రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తాం

సదర్ సమ్మేళనంలో సీఎం రేవంత్‌రెడ్డి



సల్మాన్ ఖుర్షీద్‌కు అవార్డును అందజేస్తున్న సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్

హైదరాబాద్ సిటీ/కవాడిగూడ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తును యువత నిర్ణయించాలనే ఉద్దేశంతో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఓటు హక్కు వయసును 18 ఏళ్లకు తగ్గించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో చట్టసభలకు పోటీ చేసే అర్హత వయసును కూడా 21 ఏళ్లకు తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ పరిపాలనా యంత్రాంగంలో 21 ఏళ్లకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా కీలక పాత్ర పోషిస్తున్నప్పుడు అసెంబ్లీకి పోటీ చేసే వయసును 21 ఏళ్లకు ఎందుకు తగ్గించరాదని ప్రశ్నించారు. అందుకే ఎమ్మెల్యేగా పోటీచేసే అర్హత వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గిస్తూ త్వరలో రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి పార్లమెంటులో చట్టసవరణ చేస్తే.. రాజకీయాల్లో యువత మరింత క్రియాశీలంగా మారుతుందని చెప్పారు. ఆదివారం మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర సంస్మరణ దినోత్సవం సందర్భంగా చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఎం రేవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "గాంధీ పేరు దేశానికి పర్యాయపదం. తమపై పోరాడిన మహాత్మాగాంధీని బ్రిటిషర్లు ఏమీ చేయలేకపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలల్లోనే మతతత్వవాదులు ఆయనను పొట్టన పెట్టుకున్నారు. గాంధీని హత్య చేసినవారు బ్రిటిషర్ల కంటే ప్రమాదకరమైన వ్యక్తులు. దేశ సమగ్రతను, సమైక్యతను కాపాడటానికి గాంధీ, ఇందిర, రాజీవ్ ప్రాణాలు కోల్పోయారు" అని రేవంత్ అన్నారు. గాంధీ కుటుంబం దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుతోందని, మూడు తరాలుగా దేశం కోసం పని చేస్తోందని తెలిపారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకుని ఎస్సీ వర్గీకరణతో పాటు కులగణన చేశామన్నారు. జూబ్లీహిల్స్ ఉప

మిగతా 12వ పేజీలో...

ధరణి వల్లే బీఆర్ఎస్ ఓటమి

కొంతమంది దొరలకు అది చుట్టంగా మారింది

అందుకే పేదలకు చుట్టంగా భూ భారతిని తెచ్చాం

భూ సరిహద్దుల నిర్ణయ అధికారం ఇక సర్వేయర్లదే

గత ప్రభుత్వంలో దందాలకు అడ్డాగా టీఎస్‌పీఎస్సీ

మేం ప్రక్షాళన చేశాం: సీఎం

శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ

12



ట్రంప్‌పై పెల్లుబికిన ప్రజాగ్రహం

న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ వద్ద భారీ సంఖ్యలో గుమిగూడిన ట్రంప్ వ్యతిరేక నిరసనకారులు

'నో కింగ్స్' నిరసనలతో దద్దరిల్లిన అమెరికా

దేశంలోని 50 రాష్ట్రాల్లో రోడ్డెక్కిన ప్రజానీకం

ఆందోళనల్లో పాల్గొన్న 70 లక్షల మంది..!

భారీ ర్యాలీలు, ప్లకార్డులతో ప్రదర్శనలు

నిరసనకారులను హేళన చేస్తూ ఏఐ వీడియోలు పోస్టు చేసిన ట్రంప్

వాషింగ్టన్, అక్టోబరు 19: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రజాగ్రహం పెల్లుబికింది. ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజానీకం 'నో కింగ్స్' అంటూ ఆందోళన బాట పెట్టింది. నో కింగ్స్ పేరిట దేశవ్యాప్తంగా శనివారం నిర్వహించిన నిరసనల్లో లక్షలాది ప్రజలు ట్రంప్‌కు వ్యతిరేకంగా రోడ్డెక్కి తమ నిరసనను తెలియజేశారు. వలసల నియంత్రణకు ట్రంప్ తీసుకుంటున్న చర్యలు, విశ్వవిద్యాలయాలకు

మిగతా 2వ పేజీలో...

పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ఆంధ్రజ్యోతి' దీపావళి శుభాకాంక్షలు

సెలవు



దీపావళి సందర్భంగా సోమవారం మా కార్యాలయాలకు సెలవు. కావున 'ఆంధ్రజ్యోతి' మంగళవారం (21-10-2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

- మేనేజింగ్ డైరెక్టర్



గ్రామీణ ప్రాంత ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలు?

నిమిషాల్లోనే 132 రకాల వైద్య పరీక్షలు

2 నెలలుగా పైలట్ ప్రాజెక్టుగా కింగ్‌కోఠి, మలక్‌పేట ఏరియా ఆస్పత్రుల్లో ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో 'హెల్త్ ఏటీఎం'లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సర్కారు యోచిస్తోంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా హైదరాబాద్‌లోని కింగ్ కోఠి ఆస్పత్రి, మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ అభివృద్ధి చేసిన హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేశారు. రెండు నెలల పాటు వీటి సేవలను పరిశీలించారు. ఈ హెల్త్ ఏటీఎంల ద్వారా క్షణాల్లో ప్రాథమిక ఆరోగ్య పరీక్షలన్నీ పూర్తవుతున్నాయి. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అవసరమైన రక్త, మూత్ర పరీక్ష నమూనాలను సేకరించి, జిల్లా కేంద్రాల్లోని టీ డయాగ్నస్టిక్ కేంద్రాలకు పంపుతున్నారు. వాటి ఫలితాలు వచ్చి, రోగ నిర్ధారణ అవ్వడానికి ఒక్కోసారి ఒకటి రెండు రోజుల సమయం పడుతోంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు విజృంభించే సమయంలో రోగులకు ప్రాథమిక పరీక్షలు తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తక్షణమే ప్రాథమిక ఆరోగ్య పరీక్షల నివేదికలు అందించే హెల్త్ ఏటీఎంలపై సర్కారు దృష్టిసారించింది. ఈ హెల్త్ ఏటీఎంలు అత్యంత ఆధునికమైన ఇంటిగ్రేటెడ్ వైద్య పరికరాలతో పనిచేస్తాయి. ఇవి మనిషి ముఖ్యమైన ఆరోగ్య సూచికలను వెంటనే గుర్తిస్తాయి. శరీరాన్ని స్కాన్ చేసి, శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు (బీపీ), బరువు, ఎత్తు, బీఎంఐ, రక్తంలో ఆక్సిజన్ స్థాయి వంటి వాటిని తక్షణమే కొలుస్తాయి. అంతేకాకుండా రోగ నిర్ధారణ పరీక్షలైన రక్తంలో గ్లూకోజ్ (షుగర్), ఈసీజీ, కొలెస్ట్రాల్, యూరిన్

మిగతా 11వ పేజీలో...



జేఈఈ మెయిన్ షెడ్యూల్ వచ్చేసింది

మొదటి సెషన్ జనవరి 21-30వరకు నిర్వహణ

రెండో సెషన్ ఏప్రిల్ 1-10వ తేదీ వరకు

దరఖాస్తుల్లో తప్పుల్లేకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధార్‌తో లింక్

2

పండక్కి అక్కా పిల్లల్ని తీసుకొస్తూ అనంతలోకాలకు!

బైక్‌ను ఢీకొట్టిన కారు

ఘటనలో ముగ్గురి మృతి

మరో చిన్నారికి గాయాలు

కుమరంభీం- ఆసిఫాబాద్ జిల్లాలో ఘటన

3



శాంతికి తూట్లు

గాజాలో ట్రంప్ కుదిర్చిన సంధికి పురిట్లోనే సంధి!

రఫాలో ఇజ్రాయెల్ సైనికులపై హమాస్ దాడి

గగనతల దాడులతో విరుచుకుపడ్డ ఐడీఎఫ్

గాజాకు మానవతా సాయం అందకుండా ఆపివేస్తున్నట్లు ఇజ్రాయెల్ ప్రకటన

33 మంది మరణించారు: గాజా అధికారులు



వెస్ట్‌బ్యాంక్, అక్టోబరు 19: గాజాలో శాంతి మూణ్నాళ్ల ముచ్చటే అయ్యింది! హమాస్, ఇజ్రాయెల్ నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుదిర్చిన బలవంతపు 'సంధి'కి పురిట్లోనే సంధి కొట్టింది!! హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) గగనతలదాడులకు పాల్పడడంతో గాజా మళ్లీ నెత్తురోడింది. రఫాలో తమ సైనికులపై హమాస్ దాడులు చేసి కాల్పుల విరమణ ఒప్పందాన్ని తీవ్రంగా ఉల్లంఘించిందని.. అందుకే తాము గగనతల దాడులు చేశామని ఇజ్రాయెల్ చెబుతుండగా, ఒప్పందాన్ని తొలుత ఉల్లంఘించింది ఇజ్రాయెలేనని హమాస్ ఆరోపిస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని

మిగతా 2వ పేజీలో...

ఆర్టీఏ చెక్‌పోస్టులు.. అవినీతికి అడ్డాలు!

వాహన యజమానుల నుంచి ప్రైవేటు సిబ్బందితో వసూళ్లు

రాష్ట్రవ్యాప్తంగా 12 చెక్‌పోస్టుల్లో ఏసీబీ తనిఖీలు

రూ.4.18 లక్షల నగదు, చెక్‌పోస్టుల రికార్డులు జప్తు

ఏసీబీ అదుపులో పలువురు ప్రైవేటు సిబ్బంది

విధుల్లో అధికారుల నిర్లక్ష్యం

రాష్ట్ర రవాణాశాఖకు ఏసీబీ అధికారుల నివేదిక

3



రవాణా రంగానికి రాజమార్గం!

త్వరలో జాతీయ స్థాయి సంస్థ జీటీపీఆర్‌వో ఏర్పాటు

2

రోడ్డు, రైలు, షిప్పింగ్, విమాన రంగాల ప్రాజెక్టులకు సత్వర అనుమతులు

రూ.500 కోట్లు దాటిన పథకాలకు వర్తింపు

యాసంగి సన్నాల బోనస్ ఎప్పుడిస్తారో?



4 నెలలుగా రైతుల ఎదురుచూపులు.. మొత్తం 23.36 లక్షల టన్నుల సన్నాల కొనుగోళ్లు

వీటికి రూ.1,168 కోట్ల బకాయిలు.. తాజాగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

రెండు సీజన్లవి కలిపి ఇస్తారా? వేర్వేరుగా ఇస్తారా?

హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో... గత యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్ బకాయిల సంగతేంటి? అనేది రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. 4 నెలలుగా సన్నాల బోనస్ కోసం రైతులు ఎదురు చూస్తుండగా... ఆర్థిక శాఖ నుంచి ఇంకా నిధులు విడుదల కావడంలేదు. మరోవైపు.. మళ్లీ ఖరీఫ్ కొనుగోళ్ల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రెండు సీజన్ల బోనస్ డబ్బులు ఒకేసారి చెల్లిస్తారా? ముందు పాత బకాయిలు చెల్లిస్తారా? లేకపోతే యాసంగి బకాయిలు అలాగే ఉంచి... ప్రస్తుత వానాకాలం బోనస్ చెల్లిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత (2024- 25) యాసంగి సీజన్‌కు మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం 74.40 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసింది. సేకరించిన ధాన్యంలో దొడ్డు రకాలు 51.04 లక్షల టన్నులు కాగా, సన్న రకాలు 23.36 లక్షల టన్నులు ఉన్నాయి. దొడ్డు, సన్న రకాలకు కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ) ప్రకారం అప్పుడే చెల్లింపులు పూర్తి చేశారు. అయితే, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ మాత్రం చెల్లించలేదు. ఇందుకు సంబంధించి మొత్తం రూ. 1,168 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో ధాన్యం సేకరణకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ.. నాలుగైదు రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తుంది. అయితే, బోనస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఓపీఎమ్మెస్ (ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) చెల్లించడానికి అవకాశం లేదు. ఈక్రమంలోనే ఎమ్మెస్పీ చెల్లింపులు, బోనస్ చెల్లింపులు వేర్వేరుగా జరుగుతున్నాయి. బోనస్ చెల్లింపుల ప్రతిపాదనలను గతంలోనే పౌరసరఫరాల సంస్థ ప్రభుత్వానికి పంపించగా.. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈలోగా ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభం కావడంతో పాత బకాయిల సంగతేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

దీపాలు, కొవ్వొత్తులపై ఖర్చు ఎందుకు?

» క్రిస్మస్ నుంచి నేర్చుకోవాలి: అఖిలేశ్ యాదవ్



న్యూఢిల్లీ, అక్టోబరు 19: సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ దీపావళి ఉత్సవాల సందర్భంగా దీపాలు, కొవ్వొత్తులపై చేసే ఖర్చు తోపాటు క్రిస్మస్ వేడుకల నుంచి నేర్చుకోవాలంటూ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. యూపీ ప్రభుత్వం దీపావళి సందర్భంగా చేసే ఖర్చును ప్రస్తావిస్తూ శనివారం అఖిలేష్ మాట్లాడారు. 'నేను రాముడి పేరు మీద ఒక సలహా ఇస్తాను. క్రిస్మస్ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా అన్ని నగరాలు వెలిగిపోతుంటాయి. నెలల తరబడి పండగ లైటింగ్స్ ఉంటాయి. వారి నుంచి మనం నేర్చుకోవాలి. మనం ఎందుకు దీపాలు, కొవ్వొత్తులపై డబ్బు ఖర్చు చేయాలి? ఈ ప్రభుత్వం నుంచి మనం ఏం ఆశించగలం. ఈ ప్రభుత్వాన్ని దింపివేయాలి. మేం మరిన్ని అందమైన లైట్లు ఉండేలా చూసుకుంటాం" అని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యల పట్ల బీజేపీ నేతలు, వీహెచ్‌పీ నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

నమ్మక ద్రోహులైన మైనారిటీల ఓట్లు అక్కర్లేదు

» కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు



పట్నా, అక్టోబరు 19: మైనారిటీలంతా నమ్మక ద్రోహులని కేంద్ర చేనేతశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ ఆరోపించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నమ్మక ద్రోహులైన మైనారిటీల ఓట్లక్కర్లేదని అర్వార్ జిల్లాలో శనివారం జరిగిన బహిరంగసభలో ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'నేనొకసారి మౌల్వీ (ముస్లిం మత పెద్ద)ను ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కార్డు కలిగి ఉన్నారా? అని అడిగితే.. అవును తీసుకున్నానని చెప్పారు. ఆ కార్డులు హిందూ-ముస్లింల ప్రాతిపదికన పంపిణీ చేశారా అంటే లేదన్నారు. మరి నాకు ఓటేశావా..? దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతావా? అంటే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి ముస్లింలు లబ్ధి పొందుతారు. కానీ ఓటు మాత్రం వేయరు. అటువంటి వారంతా నమ్మక ద్రోహులు. అటువంటి నమ్మక ద్రోహుల ఓట్లు మాకు అక్కర్లేదని మౌల్వీకి చెప్పాను' అని గిరిరాజ్ సింగ్ చెప్పారు. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. కేంద్ర మంత్రికి వాక్ స్వాతంత్ర్యం ఉందన్న ఎన్డీఏ మిత్రపక్షం జేడీయూ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్.. ఆయన భాష ఆందోళనకరమన్నారు.

బిహార్ ఎన్నికల్లో ఒంటరిగా జేఎంఎం పోటీ!

» ఆరు సీట్లలో తమ అభ్యర్థులు ఉంటారని వెల్లడి

» 25 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన ఎంఐఎం

పట్నా, న్యూఢిల్లీ, అక్టోబరు 19: జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. తమ అభ్యర్థులు ఆరు సీట్లలో పోటీ చేస్తారని పేర్కొంది. జేఎంఎం జనరల్ సెక్రటరీ సుప్రియో భట్టాచార్య ఆదివారం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఈమేరకు వివరాలు వెల్లడించారు. తమ అభ్యర్థుల తరఫున పార్టీ అధ్యక్షుడు, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధ్వర్యంలో 20 మంది స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రచారంలో దిగుతారని తెలిపారు. తాము పోటీ చేసే సీట్ల సంఖ్య కూడా 10కి చేరవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా ఎంఐఎం పార్టీ ఆదివారం బిహార్‌లో 25 సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో ఇద్దరు ముస్లిమేతరులు. కాగా పట్నాలోని ఆర్జేడీ అధినేత లాలు ప్రసాద్ యాదవ్ ఇంటి వద్ద ఆదివారం హైడ్రామా చోటు చేసుకుంది. మధుబన్ నుంచి టికెట్ ఆశించిన మదన్ సా అనే ఆర్జేడీ నాయకుడు ఆ సీటు దక్కకపోవడంతో లాలు ఇంటి ముందు బట్టలు చింపుకొని రోడ్డుపై పొర్లుగింతలు పెట్టాడు.

చెన్నై-హైదరాబాద్ విమానంలో సాంకేతిక లోపం

చెన్నై/శంషాబాద్ రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చెన్నై నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. 104 మంది ప్రయాణికులు, ఐదుగురు విమాన సిబ్బందితో ఎయిరిండియా విమానం ఆదివారం ఉదయం 10.45 గంటలకు చెన్నై విమానాశ్రయం నుంచి బయలుదేరింది. రన్‌వేను దాటి నింగిలోకి ఎగిరేందుకు సిద్ధమవుతుండగా విమాన ఇంజన్‌లో సాంకేతికలోపం తలెత్తినట్టు పైలెట్లు గుర్తించి ఏటీసీ అధికారులకు సమాచారమిచ్చారు. వారి ఆదేశం మేరకు పైలెట్ విమానాన్ని తిరిగి ఎయిర్‌పోర్టులోనే ల్యాండింగ్ చేశారు. సాంకేతిక లోపాన్ని సరిచేశాక మధ్యాహ్నం 12 గంటలకు విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. ఇక భువనేశ్వర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సిన విమానం నాలుగున్నర గంటలు ఆలస్యం కావడంతో ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఇదిలా ఉండగా.. ఆదివారం ఉదయం 6.30 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తిరుపతి వెళ్లాల్సిన స్పైస్‌జెట్ విమానం సాంకేతిక లోపం కారణంగా రద్దయింది. మరోవైపు, న్యూఢిల్లీ నుంచి నాగాలాండ్‌లోని దిమాపూర్‌కు ఆదివారం వెళ్లిన ఇండిగో విమానానికి ముప్పు తప్పింది. ఆ విమానం న్యూఢిల్లీలో బయలుదేరడానికి సిద్ధమవుతున్న సమయంలో ఓ ప్రయాణికుడు తీసుకెళ్తున్న పవర్ బ్యాంక్‌లో మంటలు కనిపించాయి. అప్రమత్తంగా ఉన్న సిబ్బంది సెకన్ల వ్యవధిలో వాటిని అదుపులోకి తీసుకొచ్చారు.

రష్యాలో చిక్కుకున్న భారతీయులను రప్పించాలి

» విదేశాంగ మంత్రి జై శంకర్‌కు ఒవైసీ లేఖ

హైదరాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఉపాధి కోసం రష్యాకు వెళ్లి చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా వెనక్కి రప్పించాలని మజ్లిస్ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శికి, మాస్కోలోని భారత రాయబార కార్యాలయానికి కూడా ఆయన లేఖ పంపారు. హైదరాబాద్ నుంచి రష్యాకు వెళ్లిన మొహమ్మద్ అహ్మద్‌ను ఏజెంట్‌లు మోసగించి, బలవంతంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి పంపినట్టు ఆయన కుటుంబసభ్యులు తనకు చెప్పారని ఒవైసీ తెలిపారు. హరియాణాకు చెందిన సుమిత్‌కుమార్, అనూప్‌కుమార్, రాజస్థాన్‌కు చెందిన మనోజ్‌కుమార్ కూడా రష్యాలో చిక్కుకుపోయారని, వీరిని భారత్‌కు తీసుకువచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

భారత్‌లో 'ఎంటీవీ'ని మూసివేయడం లేదు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: భారత్‌లో ఎంటీవీ ఛానెల్‌ను మూసివేయడం లేదని ఆ సంస్థ ప్రకటించింది. 'మేము ఎక్కడికీ వెళ్లడం లేదు' (హమ్ కహీ నహీ జా రహే) అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. యూరోప్‌లో పలు ఎంటీవీ ఛానెళ్లను డిసెంబరు 31 నుంచి మూసివేస్తున్నట్టు మాతృ సంస్థ పారామౌంట్ గ్లోబల్ ప్రకటించింది. దాంతో భారత్‌లోని ఎంటీవీ ఛానెల్‌ను కూడా మూసివేస్తారంటూ వదంతులు వ్యాపించడంతో అలాంటిదేమీ లేదని వివరణ ఇచ్చింది.



దీపావళిని పురస్కరించుకొని అయోధ్యలోని సరయూ తీరం వెంబడి ఆదివారం 26.17లక్షల దీపాలను వెలిగించారు. ఏకకాలంలో 2,128మందితో గంగా హారతి నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో సరయూ ఘాట్‌లు కిటకిటలాడాయి. దీప కాంతులతో నదీ తీరం దేదీప్యమానమైంది. ఈ రెండు కార్యక్రమాలూ గిన్నిస్ రికార్డులకెక్కినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

ట్రంప్‌పై పెల్లుబికిన ప్రజాగ్రహం



(మొదటిపేజీ తరువాయి)

నిధుల తగ్గింపు, దేశంలోని చాలా రాష్ట్రాల్లో సైనికుల మోహరింపు, షట్‌డౌన్‌తో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం వంటి అనేక కారణాలు ఈ నిరసనల వెనుక ఉన్నాయి. ట్రంప్ దేశ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన మూడో ఆందోళన ఇది. మీడియా కథనాల ప్రకారం అమెరికాలోని 50 రాష్ట్రాల్లోని 2,700 ప్రాంతాల్లో నోకింగ్స్ నిరసన ప్రదర్శనలు జరిగాయి. దాదాపు 70 లక్షల మంది ప్రజలు ఈ నిరసనల్లో పాల్గొన్నారని అంచనా. న్యూయార్క్, వాషింగ్టన్, బోస్టన్, కాలిఫోర్నియా, షికాగో వంటి ప్రధాన నగరాలతోపాటు చిన్నచిన్న పట్టణాలు, కమ్యూనిటీల్లో కూడా ప్రజలు నిరసన ప్రదర్శనలు చేశారు. బ్యాండు మేళాలు, విచిత్ర వేషధారణలతో నిరసనల్లో పాల్గొన్న ప్రజలు నిరంకుశత్వానికి, ఇమ్మిగ్రేషన్ విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. న్యూయార్క్ టైమ్ స్క్వేర్, బోస్టన్, కాలిఫోర్నియా, షికాగోల్లో జరిగిన నిరసన ప్రదర్శనల్లో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇలా ఉంటుంది. భయం లేదు, ద్వేషం లేదు. వలసదారులకు స్వాగతం అంటూ నినాదాలు చేశారు. లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన నిరసనల్లో ఆందోళనకారులు వలసదారుల హక్కులకు ప్రాధాన్యం ఇచ్చారు. మెక్సికో, అమెరికా జెండాలను ప్రదర్శించారు. కెనడా, బెర్లిన్, రోమ్, పారిస్, స్వీడన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాల బయట కూడా నిరసనలు జరిగాయి. దేశవ్యాప్తంగా 2500కు పైగా నిరసన ప్రదర్శనలు జరిగాయని, శాంతియుతంగా జరిగిన ఈ ర్యాలీల్లో ఎవర్నీ అరెస్టు చేయలేదని పోలీసులు ప్రకటించారు.



నో కింగ్ అంటూ శాన్‌ఫ్రాన్సిస్కోలో నిరసనకారుల ప్రదర్శన

నేనే రాజు అనేలా ట్రంప్ ఏఐ వీడియోలు

నోకింగ్స్ అంటూ వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్న ప్రజలను వెటకారం చేస్తూ అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతాలో పలు ఏఐ వీడియోలు షేర్ చేశారు. అందులో ఓ వీడియోలో తలపై కిరీటంతో రాజు వేషధారణలో ఉన్న ట్రంప్.. కింగ్ ట్రంప్ అనే యుద్ధ విమానంలో వెళుతూ.. కింద తనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారిపై బురద చల్లుతాడు. మరో వీడియోలో ట్రంప్ తలపై కిరీటం, రాజు వస్త్రాలు ధరించి కత్తితో అభివాదం చేయగా.. డెమొక్రటిక్ పార్టీ నేతలు అతనికి మోకరిల్లినట్టు ఉంటుంది. ఈ వీడియోను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా షేర్ చేశారు. కాగా, నోకింగ్స్ ఆందోళనలపై శుక్రవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడిన ట్రంప్.. " వాళ్లు నన్ను రాజు అని అంటున్నారు. కానీ నేను రాజుని కాదు" అని అన్నారు. ఇక, నోకింగ్స్ నిరసనలను అమెరికా వ్యతిరేక ఆందోళనలని రిపబ్లికన్ పార్టీ వర్గాలు విమర్శించాయి.

ఏమిటీ నో కింగ్స్

డొనాల్డ్ ట్రంప్ రెండో సారి దేశ అధ్యక్షుడు అయ్యాక ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్‌ను ఏర్పాటు చేసి వేలాది మంది ఉద్యోగులపై ఓటు వేశారు. పౌరసత్వం, ట్రాన్స్‌జెండర్ల రక్షణ, అక్రమ వలసల అంశాల్లో కీలక మార్పులు చేశారు. ఈ క్రమంలో వలసదారులపై అధికారులు చేపట్టిన సోదాలు వివాదాస్పదంగా మారాయి. దీనిపై స్థానికంగా ప్రజలు నిరసనలు తెలియజేయడం మొదలుపెట్టారు. ఆ నిరసనలను నియంత్రించేందుకు ప్రభుత్వం జాతీయ బలగాలను రంగంలోకి దించింది. దీంతో ట్రంప్ విధానాలు నిరంకుశంగా ఉన్నాయని, అమెరికాలో రాచరికం లేదని చెప్పేలా 'నో కింగ్స్' అంటూ ట్రంప్ వ్యతిరేకులు ఆందోళనలు మొదలుపెట్టారు. ఇటీవల షట్‌డౌన్‌తో అనేక ప్రభుత్వ సేవలు నిలిచిపోవడంతో నోకింగ్స్ ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.

లోకం తీరు



పాక్ బలగాలను భారత సరిహద్దు వరకు తరిమికొడతాం

» అఫ్గాన్ మంత్రి నబి ఒమరి హెచ్చరిక

» అఫ్గాన్, పాక్ మధ్య ఫలించిన శాంతి చర్చలు



దోహా/కాబూల్, అక్టోబరు 19: తమ దేశంపై ఆక్రమణకు యత్నిస్తే పాక్ బలగాలను భారత సరిహద్దు వరకు తరిమికొడతామని అఫ్గాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి ముహమద్ నబి ఒమరి హెచ్చరించారు. అఫ్గాన్ ఒకసారి నిర్ణయించుకుంటే పాక్ బలగాలకు భారత సరిహద్దు వరకు ఎక్కడా భద్రత ఉండదన్నారు. పాక్ ప్రభుత్వం, సైనిక నాయకత్వంపై కూడా ఒమరి విమర్శలు గుప్పించారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వీర సానుభూతిపరుడిగా మారి ముఖస్తుతి చేస్తున్నారని, పాక్‌లో సైనిక పాలన ఇతరుల ఇష్టాలపై ఆధారపడి ఉంటుందని ఒమరి ఎద్దేవా చేశారు. డ్యూరాండ్ రేఖ కారణంగా అఫ్గాన్ కోల్పోయిన భూభాగాలన్నీ పాక్ తిరిగి ఇచ్చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, అఫ్గాన్, పాక్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతల వేళ దోహాలో జరిగిన శాంతి చర్చలు ఫలించాయి. ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంలో జరిగిన ఈ చర్చలకు పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్, అఫ్గాన్ రక్షణ మంత్రి ముల్లా యాకూబ్ హాజరయ్యారు. రెండు దేశాల మధ్య శాంతి, సుస్థిరత కోసం సరిహద్దుల్లో కాల్పుల విరమణ పాటించాలని నిర్ణయించారు. భవిష్యత్తులోనూ చర్చలు జరిపేందుకు అంగీకరించారు. ఈ మాసంలో పాక్ వైమానిక దాడుల్లో అఫ్గాన్ క్రికెటర్లు, సామాన్య పౌరులు పెద్ద సంఖ్యలో మృతిచెందారు. దీనికి ప్రతీకారంగా తాలిబన్ ఫైటర్లు దాడులకు పాల్పడటంతో పాక్ సైన్యానికి తీవ్ర నష్టం వాటిల్లింది.

తేజస్ ఎమ్‌కే1ఏ విమానాల డెలివరీ ఇప్పట్లో లేనట్లే!

న్యూఢిల్లీ, అక్టోబరు 19: స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తేజస్ ఎమ్‌కే1ఏ యుద్ధ విమానాల తొలి విడత డెలివరీ మరింత జాప్యమయ్యే సంకేతాలు కనిపిస్తున్నాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) ఈ నెల 17నే రెండు తేజస్ యుద్ధ విమానాలను భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్) డెలివరీ చేయాల్సి ఉంది. అయితే, ఈ విమానాలకు ఆయుధాలను అమర్చి, విస్తృత స్థాయిలో నిర్వహించే పరీక్షలు విజయవంతంగా పూర్తయితేనే, వాటిని వైమానిక దళానికి అప్పగించడానికి వీలవుతుందని హెచ్ఏఎల్ చెబుతోంది. దీన్ని బట్టి చూస్తే విమానాల డెలివరీ మరింత ఆలస్యం కానుంది. 2026 మార్చి నాటికి కనీసం ఆరు విమానాలను ఐఏఎఫ్‌కు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్ఏఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ చెబుతున్నారు.

శాంతికి తూట్లు

(మొదటిపేజీ తరువాయి)

బెంజమిన్ నెతన్యాహు.. ఆ దేశ రక్షణ మంత్రి, ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తదితరులతో అత్యవసర భద్రతా సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై చర్చించారు. హమాస్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే తీవ్రంగా ప్రతిస్పందించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు. కాగా.. తమ సేనలు రఫాలో గగనతల దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ సైన్యం ధ్రువీకరించింది. "రఫా ప్రాంతంలో ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్న ఐడీఎఫ్ ట్రూప్స్ మీద.. హమాస్ ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. యాంటీ ట్యాంక్ క్షిపణులను ప్రయోగించారు. యుద్ధవిమానాలు, శతఘ్నులతో ఐడీఎఫ్ వారికి దీటుగా బదులిచ్చింది. ఉగ్రవాదులకు చెందిన పలు సైనిక నిర్మాణాలు, సొరంగాలు ఈ దాడుల్లో దెబ్బతిన్నాయి" అని ఒక ప్రకటనలో పేర్కొంది. ఐడీఎఫ్ దాడుల్లో 33 మంది మరణించినట్టు గాజా స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ పరిణామాలన్నీ జరగడానికి కొన్ని గంటల ముందే.. గాజాలోని పాలస్తీనా పౌరులపై హమాస్ దాడులకు పాల్పడబోతున్నట్టు తమకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందిందంటూ అమెరికా విదేశాంగ శాఖ పేర్కొనడం గమనార్హం. కానీ, అదంతా ఇజ్రాయెల్ దుష్ప్రచారమేనంటూ హమాస్ ఖండించింది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. శనివారం రాత్రి మరో ఇద్దరు ఇజ్రాయెలీల మృతదేహాలను అప్పగించింది. దీంతో ఇప్పటిదాకా హమాస్ 12 మృతదేహాలను అప్పగించినట్టయింది. హమాస్ దాడుల నేపథ్యంలో.. తదుపరి నోటీసులు జారీ చేసేదాకా గాజా ప్రాంతంలోకి మానవతా సహాయాన్ని అందకుండా నిలిపివేస్తున్నట్టు ఇజ్రాయెల్ భద్రతాధికారి ఒకరు తెలిపారు. కాల్పుల విరమణ కారణంగా కొద్దిరోజులుగా ఆ ప్రాంతానికి అందుతున్న మానవతా సాయం తాజా పరిణామాలతో నిలిచిపోయినట్టయింది.

జేఈఈ మెయిన్-2026 షెడ్యూల్ విడుదల

» మొదటి సెషన్ జనవరి 21-30వరకు నిర్వహణ

» రెండో సెషన్ ఏప్రిల్ 1-10వ తేదీ వరకు

» దరఖాస్తుల్లో తప్పులు జరగకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధార్ డేటాబేస్‌తో లింక్

న్యూఢిల్లీ, అక్టోబరు 19: జేఈఈ మెయిన్-2026 పరీక్షల షెడ్యూల్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించింది. ఈ ప్రకటన ప్రకారం జేఈఈ మెయిన్ మొదటి సెషన్‌ను జనవరిలో, రెండో సెషన్‌ను ఏప్రిల్‌లో నిర్వహిస్తారు. మొదటి సెషన్ పరీక్షలు జనవరి 21 నుంచి 30వరకు జరుగుతాయి. రెండో సెషన్ పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 10వరకు నిర్వహిస్తారు. జనవరి సెషన్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబరులోనే ప్రారంభం అవుతుంది. విద్యార్థులు రెండు సెషన్లలో ఏదైనా ఒకటి రాయవచ్చు. లేదా రెండూ రాయవచ్చు. ఎందులో ఎక్కువ మార్కులు వస్తే దాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. కాగా, జేఈఈ మెయిన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు దరఖాస్తుల్లో తప్పులు దొర్లకుండా ఉండేందుకు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధార్ డేటాబేస్‌తో అనుసంధానం చేశారు. విద్యార్థి ఆధార్ నెంబర్ ఎంటర్ చేస్తే.. అతని పేరు, వయస్సు, చిరునామా ఇలా ఆధార్ కార్డులోని అన్ని వివరాలు రిజిస్ట్రేషన్ ఫారంలోకి ఆటోమేటిక్‌గా వస్తాయి. విద్యార్థుల వివరాలు ఆధార్ కార్డులో ఒకలా.. స్కూల్ సర్టిఫికెట్లలో మరోలా ఉంటున్న నేపథ్యంలో ఎన్‌టీఏ దరఖాస్తు ప్రక్రియను ఆధార్‌తో అనుసంధానం చేసింది.

కొత్తగా 10,650 ఎంబీబీఎస్ సీట్లు


» 41 నూతన కాలేజీలకూ ఎన్ఎంసీ ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 19: 2024-25 విద్యాసంవత్సరానికి గాను కొత్తగా 10,650 ఎంబీబీఎస్ సీట్లను జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) ఆమోదించింది. రానున్న ఐదేళ్లలో 75వేల కొత్త వైద్య సీట్లను సృష్టిస్తామని గతేడాది స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే 41 నూతన మెడికల్ కాలేజీలకు కూడా ఆమోదం తెలిపింది. దీంతో దేశంలోని మొత్తం వైద్య విద్యాసంస్థల సంఖ్య 816కు చేరింది. యూజీ సీట్ల పెంపు కోసం 41 ప్రభుత్వ కాలేజీలు, 129 ప్రైవేట్ సంస్థల నుంచి దరఖాస్తులు రాగా, 10,650 సీట్లు ఆమోదం పొందాయని ఎన్ఎంసీ చీఫ్ డాక్టర్ అభిజిత్ సేథ్ వెల్లడించారు. దీంతో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 1,37,600కు పెరుగుతుందని, వీటిలో ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ (ఐఎన్ఐ)కు చెందిన సీట్లు కూడా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పీజీ కోర్సుల్లో కొత్త పునరుద్ధరణ సీట్ల కోసం 3,500 దరఖాస్తులు ఎన్ఎంసీకి వచ్చాయని పేర్కొన్నారు. దీంతో దేశవ్యాప్తంగా మొత్తం పీజీ సీట్లు 67వేలకు చేరతాయని చెప్పారు. యూజీ, పీజీ సీట్లు రెండింటిలోనూ కలిపి మొత్తం పెరుగుదల 15వేల వరకూ ఉంటుందని సేథ్ అభిప్రాయపడ్డారు.

మల్లోజుల, ఆశన్న విప్లవ ద్రోహులు

వారిని ప్రజలే శిక్షిస్తారు.. ఇద్దరినీ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నాం

» మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రకటన






హైదరాబాద్, చర్ల, చింతూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్, ఆశన్నలకు ప్రజలే శిక్ష విధిస్తారని మావోయిస్టు పార్టీ పేర్కొంది. వారి లొంగుబాటు విప్లవ ద్రోహమని మండిపడింది. వారితోపాటు లొంగిపోయినవారందరినీ మావోయిస్టు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు.. మావోయిస్టు పార్టీ కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పేరిట నాలుగు పేజీల లేఖ విడుదల చేసింది. మల్లోజుల భార్య గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిందని.. అప్పటి నుంచే ఆ రాష్ట్ర సీఎం ఫడణవీస్‌తో ఆయనకు సంబంధాలు ఏర్పడినట్లు అనుమానిస్తున్నామని ఆ లేఖలో అభయ్ పేర్కొన్నారు. ఆయన కోవర్టు చర్యకు పాల్పడినట్లు ఆరోపించారు. 2011 చివరి నుంచి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురైందని, అప్పటి నుంచే మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయని తెలిపారు. 2020లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో దండకారణ్య విప్లవాచరణలోని కొన్ని లోపాలపై ఆయన స్వీయ విశ్లేషణ చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టారని, దాన్ని కేంద్ర కమిటీ తిరస్కరించిందని వివరించారు. తర్వాత పలుమార్లు జరిగిన కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సమావేశాల్లో ఆయనను సరిదిద్దడానికి పార్టీ ప్రయత్నించినట్లు తెలిపారు. 2011 నుంచే మల్లోజుల తీవ్ర అహంభావాన్ని, పెత్తందారీతనాన్ని ప్రదర్శిస్తున్నారని.. దీంతో పార్టీ పలుమార్లు ఆయన్ను హెచ్చరించిందని వివరించారు. ఈ ఏడాది మేలో జరిగిన కగార్ దాడిలో పార్టీ కార్యదర్శి బసవరాజ్ మరణం తర్వాత మల్లోజులలో బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకొని శత్రువు ముందు మోకరిల్లేలా చేశాయని.. ఆయనలో ప్రాణభీతి ఏర్పడిందని అభయ్ పేర్కొన్నారు. ఆయుధాలను పార్టీకి అప్పగించాలని కేంద్ర కమిటీ చెప్పినప్పటికీ మల్లోజుల వాటిని శత్రువుకు అప్పగించి, విప్లవ ద్రోహిగా మారారని పేర్కొన్నారు. ఎందరో కామ్రేడ్స్ శత్రు బలగాలతో పోరాడి, ప్రాణాలు అర్పించి, వారి నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను మళ్లీ శత్రువుకు అప్పగించడమంటే విప్లవకారులను హత్య చేయడమేనని.. హత్య చేయాలని సూచించడమేనని.. ఇది విప్లవ ఘాతుకమవుతుందని అభయ్ పేర్కొన్నారు. పార్టీలోని ఎంత మంది సరెండర్ అయినా పార్టీ మాత్రం శత్రువులకు సరెండర్ కాదని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నామని అభయ్ లేఖలో పేర్కొన్నాడు. మల్లోజుల, ఆశన్నల్లో పెరిగిన మితవాద భావాలను సకాలంలో గుర్తించడంలో పార్టీ విఫలమైందన్న ఆయన.. ఈ వైఫల్యంపై సమీక్షించుకొని గుణపాఠాలు నేర్చుకుంటామని స్పష్టం చేశారు. విప్లవోద్యమంలో వెనుకంజలు తాత్కాలికమేనని.. పార్టీ పునర్నిర్మాణానికి ప్రయత్నిస్తామని అభయ్ తెలిపారు.

లవ్రే మ్యూజియంలో 7 నిమిషాల్లోనే భారీ చోరీ!

» పారిస్‌లోని ఈ మ్యూజియంలోనే మోనాలిసా చిత్రం



పారిస్, అక్టోబరు 19: ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత లవ్రే మ్యూజియంలో సినీఫక్కీలో భారీ చోరీ జరిగింది. కేవలం 7నిమిషాల్లోనే దొంగలు తమ పని కానిచ్చేశారు! అత్యంత విలువైన పురాతన నగలు ఎత్తుకెళ్లిపోయారు! పారిస్‌లో ఉన్న లవ్రే మ్యూజియానికి పటిష్ఠ భద్రత ఉంటుంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మోనాలిసా అసలైన చిత్రం ఈ మ్యూజియంలోనే ఉంది. ఆదివారం తెల్లవారుజామున దోపిడీ జరిగినట్లు ఫ్రాన్స్ అంతర్గత శాఖ మంత్రి లారెంట్ నూనెజ్ వెల్లడించారు. హైడ్రాలిక్ నిచ్చెన ఉపయోగించి, ఫెన్సింగ్‌ను డిస్క్ కట్టర్లతో కత్తిరించి.. దొంగలు మ్యూజియంలోకి ప్రవేశించినట్లు చెప్పారు. అపోలో గ్యాలరీలోని విలువైన నగల్ని ఎత్తుకెళ్లినట్లు వివరించారు. ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఈ చోరీ చేసి ఉంటారని పేర్కొన్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతుండడంతో ఆదివారం మ్యూజియాన్ని మూసివేసినట్లు లవ్రే నిర్వాహకులు తెలిపారు. కాగా, మ్యూజియంలో ఓ వైపు నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. దొంగలు అక్కడి నుంచే మ్యూజియం లోపలికి చొరబడ్డారని స్థానిక మీడియా వర్గాలు తెలిపాయి. నెపోలియన్ కాలం నాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న అపోలో గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులో నుంచి తొమ్మిది వస్తువులను దొంగిలించినట్లు వెల్లడించాయి. ఈ మ్యూజియంలో మెసపొటోమియా, ఈజిప్టుకు చెందిన అనేక వస్తువులు, వివిధ రాజ్యాల చిత్రాలు, శిల్పాలు వంటి వస్తువులు 33 వేల వరకు ఉన్నాయి. మ్యూజియాన్ని రోజూ దాదాపు 30 వేల మంది సందర్శిస్తుంటారు. లవ్రే మ్యూజియంలో గతంలో కూడా చోరీలు జరిగాయి. మోనాలిసా చిత్రాన్ని 1911లో మ్యూజియంలో పనిచేసిన మాజీ కార్మికుడు విన్సెంజో దొంగిలించాడు. రెండేళ్ల తర్వాత ఇటలీలోని మోనాలిసా చిత్తరువును విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా విన్సెంజోను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. 1913లో మోనాలిసా చిత్రం తిరిగి మ్యూజియానికి చేరింది.

రవాణా రంగానికి రాజమార్గం!

» త్వరలో జాతీయ స్థాయి సంస్థ ఏర్పాటు

» రూ.500 కోట్లు దాటిన పథకాలకు వర్తింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 19: రవాణా వ్యవస్థలకు సంబంధించి ప్రణాళికా రచన, నిర్వహణ కోసం జాతీయ స్థాయిలో అత్యున్నత స్థాయి సంస్థను ఏర్పాటు చేయనున్నారు. దీనికి కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఉపరితల రవాణాతో పాటు రైల్వే, షిప్పింగ్, పౌర విమానయానం వంటి రవాణా వ్యవస్థలన్నీ దీని పరిధిలోకి వస్తాయి. దేశంలోని రవాణా రంగాలకు మరింత ఊతమివ్వడం దీని ఉద్దేశం. గతిశక్తి రవాణా ప్రణాళిక, పరిశోధన సంస్థ (జీటీపీఆర్‌వో) పేరిట ఈ సంస్థను క్యాబినెట్ సెక్రటేరియెట్‌లో ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటి కనీస రెండంచెల అనుమతుల వ్యవస్థ దీనితో తొలగిపోనుంది. బదులుగా ఆయా ప్రాజెక్టులకు సత్వర లభించనున్నాయి. ప్రధాని అధ్యక్షతన ఈ నెల 9న జరిగిన ఐదుగురు క్యాబినెట్ మంత్రులు, సంబంధిత శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారుల సమావేశంలో ఈ సంస్థ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్త సంస్థ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనను రూపొందించాల్సిందిగా పరిశ్రమలు, అంతర్జాతీయ వాణిజ్య అభివృద్ధి (డీపీఐఐటీ) విభాగాన్ని కోరారు. కార్యదర్శి (రవాణా ప్రణాళిక) హోదాలో సీనియర్ అధికారి ఈ కొత్త సంస్థకు సారథ్యం వహిస్తారు. కంపెనీల చట్టంలోని సెక్షన్-8 కింద కొత్త సంస్థ ఏర్పాటవుతోంది. ఇది 500 కోట్లకు పైబడిన రోడ్డు, రైలు, విమానయాన తదితర రంగాల ప్రాజెక్టుల సమగ్ర ప్రణాళికలు, అంచనాలను రూపొందిస్తుంది. అలాగే ఆయా పథకాల అమలు, నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇందుకోసం సంబంధిత మంత్రిత్వ శాఖలు.. ఐదు, పదేళ్లలో అమలు చేయగలిగిన పథకాలను రంగాల వారీగా రూపొందిస్తాయి.

అనుమానాస్పద స్థితిలో బీఆర్ఎస్ నాయకుడి మృతి

» వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో ఘటన


ల్యాదెల్ల రాజు

గీసుగొండ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో ఓ బీఆర్ఎస్ నాయకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. గీసుగొండ మండలంలోని మొగిలిచర్ల గ్రామ సమీప అటవీ ప్రాంతంలో బీఆర్ఎస్ గొర్రెకుంట గ్రామశాఖ అధ్యక్షుడు ల్యాదెల్ల రాజు (లవ్‌రాజు)(45) మృతదేహం అనుమానాస్పద స్థితిలో పడి ఉంది. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రాజు గొంతుభాగంలో కమిలిన గాట్లు కనిపించడం, మృతిపై అనుమానాలు వ్యక్తమవడంతో పోలీసులు, క్లూస్ టీం, జాగిలాల సహాయంతో చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కొన్నేళ్ల క్రితం గుండెకు స్టెంట్ వేయించుకున్న రాజు గుండెపోటుతో మరణించారా లేదా మరే కారణమైనా ఉంటుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్‌టీం, పోస్టుమార్టం రిపోర్టులు, రాజు ఫోన్ కాల్ డాటా ఆధారంగా దర్యాప్తు జరిపి మృతికి గల కారణాలను వెల్లడిస్తామని సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. ఘటనా స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరిశీలించారు.

దేశంలోని వివిధ కోర్టుల్లో 8.82 లక్షల ఎగ్జిక్యూషన్ పిటిషన్లు పెండింగులో ఉండడం పట్ల సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిని అత్యంత ఆందోళనకర అంశంగా పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం ఎగ్జిక్యూషన్ పిటిషన్లు పేరుకుపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కోర్టులు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది.

కానిస్టేబుల్‌ను చంపి పరారైన రియాజ్ అరెస్టు

» సారంగపూర్ శివారులో ఆదివారం మధ్యాహ్నం చిక్కిన పాత నేరస్థుడు
» పోలీసుల నుంచి తప్పించుకునేందుకు తీవ్ర యత్నం
» ఈ క్రమంలో ఓ యువకుడిపై కత్తితో దాడి

నిజామాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య చేసి శుక్రవారం రాత్రి పరారైన పాతనేరస్థుడు రియాజ్‌ను పోలీసులు ఆదివారం మధ్యాహ్నం పట్టుకున్నారు. అయితే, తనని వెంబడిస్తున్న పోలీసుల నుంచి తప్పించుకునేందుకు రియాజ్ తీవ్రంగా ప్రయత్నించాడు. పోలీసుల నుంచి పారిపోతున్న తనని అడ్డుకోబోయిన ఓ యువకుడిపై కత్తితో దాడి కూడా చేశాడు. వివరాలిలా ఉన్నాయి. పలు కేసుల్లో నిందితుడైన రియాజ్‌ను బైక్ దొంగతనం కేసులో అరెస్టు చేసిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ద్విచక్రవాహనంపై అతడిని పోలీసుస్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేశాడు. కానీ, మార్గమధ్యలో ప్రమోద్‌ను పొడిచి చంపి రియాజ్ పరారయ్యాడు. అప్పట్నించి రియాజ్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. అయితే, సారంగపూర్ కెనాల్ శివారులోని పొలాల్లో రియాజ్ దాక్కొని ఉన్నాడనే సమాచారంతో శనివారం రాత్రి పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసుల రాకను గమనించిన రియాజ్.. వారికి చిక్కకుండా ఉండేందుకు రాత్రంతా ఓ పాడైన లారీ క్యాబిన్‌లో దాక్కున్నాడు. ఎంత వెతికినా రాత్రి జాడ తెలియకపోవడంతో ఆదివారం ఉదయం పోలీసులు గాలింపును ముమ్మరం చేశారు. పోలీసులు తనని సమీపిస్తున్న విషయాన్ని గమనించిన రియాజ్ లారీ క్యాబిన్‌లో నుంచి దూకి పరుగులు తీశాడు. రహదారి పైకి వచ్చి అటుగా వచ్చిన ఆసిఫ్ అనే ద్విచక్రవాహనదారుడిని లిఫ్ట్ అడిగి అతడితో కొద్ది దూరం వెళ్లారు. గమనించిన పోలీసులు కేకలు వేయడంతో బైక్ ఆపేసిన ఆసీఫ్.. రియాజ్‌ను పట్టుకునేందుకు యత్నించాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య పెనుగులాట జరగ్గా.. ఆసిఫ్‌పై కత్తితో దాడి చేసిన రియాజ్ తీవ్రంగా గాయపరిచాడు. పెనుగులాటలో రియాజ్ కూడా పడిపోగా అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. రియాజ్‌తోపాటు ఆసిఫ్‌ను ఆస్పత్రికి తరలించారు. కాగా, పోలీసులు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేశారనే ప్రచారం జరగ్గా.. ఆ వార్తలను నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఖండించారు.


పోలీసుల అదుపులో రియాజ్

ఆర్టీఏ చెక్‌పోస్టులు.. అవినీతికి అడ్డాలు

వాహన యజమానుల నుంచి ప్రైవేటు సిబ్బందితో వసూళ్లు

» రాష్ట్ర వ్యాప్తంగా 12 చెక్‌పోస్టుల వద్ద ఏసీబీ తనిఖీలు
» రూ.4.18 లక్షల నగదు, చెక్‌పోస్టుల రికార్డుల జప్తు
» అస్తవ్యస్తంగా రికార్డులు, హాజరు పట్టికల నిర్వహణ
» ఏసీబీ అదుపులో పలువురు ప్రైవేటు సిబ్బంది
» విధుల నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం
» రవాణాశాఖకు ఏసీబీ అధికారుల నివేదిక

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)


మాడ్గి ఆర్టీఏ చెక్‌పోస్టు కార్యాలయంలో సోదాలు నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

తెలంగాణలోని, సరిహద్దుల్లోని 12 అంతర్రాష్ట్ర రాష్ట్ర రవాణా సంస్థ (ఆర్టీఏ) చెక్‌పోస్టులు అవినీతి, అక్రమాలకు ఆలవాలంగా మారాయి. ఆయా చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న మోటారు వాహనాల తనిఖీ అధికారులు (ఎంవీఐ).. ప్రైవేటు సిబ్బందిని నియమించుకుని లారీ డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర వాహన యజమానుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని తమ తనిఖీల్లో తేలిందని రవాణాశాఖకు ఏసీబీ అధికారులు నివేదికను సమర్పించారు. విధుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 12 ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏక కాలంలో ఏసీబీ అధికారులు.. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకూ జరిపిన దాడుల్లో రూ.4,18,880 నగదుతోపాటు ఆయా చెక్‌పోస్టుల రికార్డులను జప్తు చేశారు. చెక్‌పోస్టుల వద్ద పని చేస్తున్న ప్రైవేటు సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరజ్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలో అత్యధికంగా (లెక్కకు మించి ఉన్న) రూ.1.26 లక్షల నగదును జప్తు చేశారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడ్గి శివారులోని అంతర్రాష్ట్ర ఆర్టీఏ చెక్‌పోస్టులో రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉంది. రికార్డులకు, నగదుకు పొంతన కుదరడం లేదు. విధులు నిర్వహిస్తున్న మోటారు వాహనాల సహాయ తనిఖీ అధికారి (ఏఎంవీఐ) కిరణ్‌కుమార్ సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. ఇక, కామారెడ్డి జిల్లా సలాబాత్‌పూర్, భిక్కనూరు మండలం పొందుర్తి చెక్‌పోస్టులో పని చేస్తున్న ముగ్గురు ఆర్టీఏ సిబ్బందితోపాటు వాహనాల యజమానుల నుంచి డబ్బు వసూలు చేస్తున్న ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూరు, 167వ నంబర్ జాతీయ రహదారిపై గల సరిహద్దు చెక్‌పోస్టుల్లో తనిఖీలు జరిగాయి. తమ తనిఖీల్లో దొరికిన నగదుపై మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) ప్రవీణ్ సరైన సమాధానం చెప్పలేదని మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. ఎంవీఐ ప్రవీణ్, నలుగురు ప్రభుత్వ సిబ్బందితోపాటు మరో నలుగురు ప్రైవేటు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు గుర్తించామన్నారు. తమ తనిఖీల సమాచారం తెలుసుకుని ముందస్తుగా దాదాపు రూ.15 లక్షల నగదును సంబంధిత ఆర్టీఏ అధికారి అక్కడి నుంచి తరలించినట్లు ఏసీబీ వర్గాల విశ్వసనీయ సమాచారం. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నాగారం కాలనీ చెక్‌పోస్టు సెక్యూరిటీ గార్డు అప్రమత్తమయ్యే లోపు సాదాసీదాగా వచ్చిన ఏసీబీ అధికారులు ఆఫీసులోకెళ్లి కంప్యూటర్, నగదు, రికార్డులు జప్తు చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం చెక్‌పోస్టు వద్ద ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలు ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు.


అనసూయ, చంద్రి జగన్, ప్రజ్ఞాశీల్(ఫైల్)

దీపావళి కోసం బయలుదేరి.. అనంత లోకాలకు!

» రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి
» కుమరంభీం జిల్లాలో ఘటన

ఆసిఫాబాద్ రూరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కుటుంబంతో కలిసి దీపావళి పండుగ జరుపుకునేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న అక్కా తమ్ముళ్లు, ఓ చిన్నారి.. రోడ్డు ప్రమాదంలో విగత జీవులైన ఘటన కుమరంభీం- ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం జరిగింది. వాంకిడి మండలం బెండార గ్రామ వాసి చంద్రి జగన్ (27).. కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామంలో ఉన్న తన అక్క డోంగ్రే అనసూయ (32), ఆమె పిల్లలు ప్రజ్ఞాశీల్ (6), హారికలను మోటారు సైకిల్‌పై తీసుకొస్తున్నాడు. చంద్రి జగన్ మోటారు సైకిల్‌ను ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామ శివారులోని 363వ నంబర్ జాతీయ రహదారిపై గల ఫ్లైఓవర్ వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో జగన్, అనసూయ, ప్రజ్ఞాశీల్ అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన హారికను తొలుత ఆసిఫాబాద్ ఆస్పత్రిలో చేర్చగా, ప్రథమ చికిత్స తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు. ఈ సంగతి తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ బాధితులకు న్యాయం చేస్తానని నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.

ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలిస్తూ..

మావోయిస్టులతో సంబంధాలా?

» వాటిని తెంచుకోకపోతే పేర్లు వెల్లడించక తప్పదు
» తెలంగాణలో కొందరు ప్రజాప్రతినిధులకు బండి హెచ్చరిక



హైదరాబాద్/న్యూఢిల్లీ, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఒకవైపు ప్రజాస్వామ్యం గురించి వేదికలపై ఉపన్యాసాలిస్తూ మరోవైపు మావోయిస్టులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్న తెలంగాణ ప్రజాప్రతినిధులు తక్షణం ఆ సంబంధాలను తెంచుకోవాలని, లేని పక్షంలో సదరు ప్రజాప్రతినిధుల వివరాలు వెల్లడించక తప్పదని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో, హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేవలం మావోయిస్టుల నిర్మూలనకే పరిమితం కావడం లేదని, అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికితీస్తున్నాయని చెప్పారు. కొంతమంది నక్సల్స్ తెలంగాణ ప్రజాప్రతినిధులకు విధేయులుగా వ్యవహరిస్తున్నారంటూ మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజాప్రతినిధులకు సంజయ్ హెచ్చరిక జారీ చేశారు. ఇదిలా ఉండగా, బండి సంజయ్ ఢిల్లీలో తన శాఖ కార్యాలయాన్ని 'కర్తవ్య భవన్' లోకి మార్చారు. దీపావళి సందర్భంగా సంజయ్ ఆదివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య తన చాంబర్‌లోకి అడుగుపెట్టారు.

నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో ఇక వెలుగులు

» నక్సలైట్లు జనజీవనంలోకి రావడాన్ని స్వాగతిస్తున్నా: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాలుగా చీకట్లో మగ్గిన నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ దీపావళి నుంచి వెలుగులు నిండబోతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నానని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి భారత్‌ను నక్సల్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆపరేషన్ కగార్ చేపట్టామని తెలిపారు. ఇటీవల కేవలం మూడు రోజుల్లోనే 300మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారని, అందులో తెలుగువారు ఎక్కువ ఉన్నారని పేర్కొన్నారు. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, ఇప్పుడు ఆ పల్లెలు అభివృద్ధి వైపు వెళుతున్నాయని చెప్పారు. పదేళ్ల క్రితం దేశవ్యాప్తంగా 125 నక్సల్స్ ప్రభావిత జిల్లాలు ఉంటే ఇప్పుడు అవి 11కు తగ్గాయని, త్వరలోనే అవి కూడా నక్సల్స్ రహిత జిల్లాలుగా మారతాయని కిషన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. నక్సల్స్ రహితంగా మారిన జిల్లాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

మావోయిస్టులతో ప్రజాప్రతినిధుల సంబంధాలపై విచారణ జరపాలి

రాంచందర్‌రావు డిమాండ్



హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొంతమంది రాజకీయ నాయకులు మావోయిస్టులతో సంబంధాలను కొనసాగించడంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరపాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఎంతో మంది పోలీసు అధికారులు, వారి కుటుంబాలను బలిగొన్న నక్సలిజాన్ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో వెల్లడి కావాల్సిన అవశ్యకత ఉందని స్పష్టం చేశారు. ఆదివారం, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నేతృత్వంలో నక్సలిజం సమూలంగా నిర్మూలన అవుతోందని రాంచందర్‌రావు అన్నారు. పటేల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా భారత ప్రభుత్వం అక్టోబర్ 6న ప్రారంభించిన 'ఏక్ భారత్ -ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. పటేల్ కృషి వల్లే తెలంగాణ భారతదేశంలో భాగమైందని, రాజకీయ లాభం కోసం కొన్ని పార్టీలు చరిత్రను వక్రీకరించాయని పేర్కొన్నారు.

ఫారం. VI
(సెక్షన్ - నియమం - 19 యొక్క ఉప నియమం (1) మరియు సెక్షన్ - 11 (1) యొక్క చట్టం - 30/2013)
తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నం. 138/2025 — తేది : 13.10.2025
నం. ఎఫ్/12661/2025 — తేది : 10.10.2025
నం. బి/1246/2025 — తేది : 13.10.2025

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా నారాయణపేట కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్ నిర్మాణంలో భాగంగా ఊట్కూర్ చెరువు పునరుద్ధరణ కొరకు నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలం, ఊట్కూర్ గ్రామం పరిధిలో మొత్తం ఎ. 132.20 గుంటలు భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించుచున్నారు.

తెలంగాణ ప్రభుత్వం నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ, పునరావాసం మరియు పునస్థాపనలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని అధ్యాయం 2 మరియు 3 యొక్క వర్తింపు నుండి మినహాయించడానికి తేది 12.02.2025 నాడు G.O.Ms. No. 3 Irrigation & CAD(LA) Department జారీ చేసింది. అందువలన ఆ చట్టంలోని 4(1) సెక్షన్ ప్రకారం సామాజిక ప్రభావ అంచనా నిర్వహించబడలేదు. బాధిత కుటుంబాల పునరావాసం మరియు పునస్థాపన కోసం నారాయణపేట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నిర్వాహకుడిగా నియమితులయ్యారు.

అందువలన పైన తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు నారాయణపేట జిల్లా, ఊట్కూర్ మండలం, ఊట్కూర్ గ్రామం యొక్క మొత్తం ఎ. 132.20 గుంటలు విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెల్పిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించబడినదని తెలుపబడినది.

క్రమ సం.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	ఆసక్తి గల వ్యక్తి పేరు	సరిహద్దులు				చెట్లు		కట్టడాల	
						తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	11	పట్టా	తరి	0.30	ప్రభావతమ్మ భర్త అవుటి బస్వరాజ్	63	12	15	64	-	-	-	-
2	12	పట్టా	తరి	0.16	ప్రభావతమ్మ భర్త అవుటి బస్వరాజ్	11	14	15	10	-	-	-	-
3	14/1	పట్టా	తరి	1.01	పట్టాదారు: సుబ్బమ్మ భర్త పెద్ద మల్లప్ప కాస్తుదారుడు: రజక సంఘం సభ్యులు, ఊట్కూర్	15	గ్రామ కంఠం	15	13	-	-	-	-
4	14	పట్టా	తరి	1.01	పట్టాదారు: ఆనంద్ జక్కమొళ్ళ కాస్తుదారుడు: రజక సంఘం సభ్యులు, ఊట్కూర్	15	గ్రామ కంఠం	15	13	-	-	-	-
5	15/1	ఇనాం	మెట్ట	3.19	కె.యం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	15	15	15	14	-	-	-	-
6	15	ఇనాం	మెట్ట	3.19	కె.యం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	15	15	15	14	-	-	-	-
7	15/2	ఇనాం	మెట్ట	2.13	కె.యం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	15	15	15	14	-	-	-	-
8	17/ఆ/అ	పట్టా	మెట్ట	2.02	సావిత్రమ్మ భర్త ఊశన్న	18	15	19	15	-	-	-	-
9	17/1ఆ/1	పట్టా	మెట్ట	4.05	మహాదేవమ్మ భర్త బస్వప్ప	18	15	19	15	-	-	-	-
10	17/ఇ/అ	పట్టా	మెట్ట	2.02	రుక్షమమ్మ భర్త హన్మంతు	18	15	19	15	-	-	-	-
11	18/ఆ/అ	పట్టా	మెట్ట	1.31	సావిత్రమ్మ భర్త ఊశన్న	31	20	19	17	-	-	-	-
12	18/ఆ/అ	పట్టా	మెట్ట	1.31	రుక్షమమ్మ భర్త హన్మంతు	31	20	19	17	-	-	-	-
13	18/1ఆ	పట్టా	మెట్ట	3.23	భగవంతు తండ్రి బస్వప్ప	31	20	19	17	-	-	-	-
14	19/1	పట్టా	మెట్ట	2.00	కోరం రవికుమార్‌రెడ్డి తండ్రి శివారెడ్డి కోరం	31	20	29	17	-	-	-	-
15	19/ఆ/1	పట్టా	మెట్ట	7.15	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	31	20	29	17	-	-	-	-
16	19/3	పట్టా	మెట్ట	2.00	కోరం మహేష్‌రెడ్డి తండ్రి కోరం శివారెడ్డి	31	20	29	17	-	-	-	-
17	19/2	పట్టా	మెట్ట	2.00	కోరం చంద్రమ్మ భర్త శివారెడ్డి కోరం	31	20	29	17	-	-	-	-
18	20/ఆ/1	పట్టా	మెట్ట	9.05	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	19	15	28	16	-	-	-	-
19	21/ఆ/ఆ/1	పట్టా	మెట్ట	4.00	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	28	15	22	20	-	-	-	-
20	21ఇ/1	పట్టా	మెట్ట	1.28	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	28	15	22	20	-	-	-	-
21	21ఆ	పట్టా	మెట్ట	1.29	శ్రీనివాసరెడ్డి ఐంజం తండ్రి రామ్‌రెడ్డి	28	15	22	20	నీలగిరి	700	-	-
22	22ఇ/అ	పట్టా	మెట్ట	0.22	పి.రాములు తండ్రి ప్రతాప్‌రెడ్డి	27	15	23	21	-	-	-	-
23	22ఇ	పట్టా	మెట్ట	2.18	వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి చెన్నరెడ్డి	27	15	23	21	-	-	-	-
24	22ఉ1	పట్టా	మెట్ట	0.17	పి. వెంకట్ రెడ్డి తండ్రి మల్‌రెడ్డి	27	15	23	21	-	-	-	-
25	22ఉ2	పట్టా	మెట్ట	0.17	పి. మురళీధర్ రెడ్డి తండ్రి మల్‌రెడ్డి	27	15	23	21	-	-	-	-
26	22ఉ3	పట్టా	మెట్ట	0.16	పి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్‌రెడ్డి	27	15	23	21	-	-	-	-
27	22ఇ/అ/2	పట్టా	మెట్ట	0.10	వర్దియ మంజుల భర్త వర్దియ రఘువేందర్	27	15	23	21	-	-	-	-
28	22ఆ/అ	పట్టా	మెట్ట	1.10	నర్సింగ్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి	27	15	23	21	-	-	-	-
29	22ఇ/ఇ	పట్టా	మెట్ట	0.24	కోరం నారాయణరెడ్డి తండ్రి రామప్ప	27	15	23	21	-	-	-	-
30	22ఇ/ఈ	పట్టా	మెట్ట	0.16	పేట పద్మమ్మ భర్త అనంత రెడ్డి	27	15	23	21	-	-	-	-
31	22ఆ	పట్టా	మెట్ట	2.23	కోరం మల్లారెడ్డి తండ్రి మొనప్ప	27	15	23	21	-	-	-	-
32	22/ఇ1	ప్రభుత్వం	మెట్ట	0.17	ప్రభుత్వ భూమి	27	15	23	21	-	-	-	-
33	23/3	పట్టా	మెట్ట	1.06	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	26	15	24	22	-	-	-	-
34	23/ఆ/1	పట్టా	మెట్ట	1.06	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	26	15	24	22	-	-	-	-
35	23ఆ2/1	పట్టా	మెట్ట	2.25	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	26	15	24	22	-	-	-	-
36	23/2	పట్టా	మెట్ట	1.07	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	26	15	24	22	-	-	-	-
37	24/1/1	పట్టా	మెట్ట	0.04	టప్ప రోశమ్మ భర్త లక్ష్మయ్య	25	15	98	23	-	-	-	-
38	24అ/1	పట్టా	మెట్ట	1.00	రాజశ్రీ మినరల్స్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	25	15	98	23	-	-	-	-
39	24/ఆ/1	పట్టా	మెట్ట	4.20	రాజశ్రీ మినరల్స్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	25	15	98	23	-	-	-	-
40	24/ఆ/1	పట్టా	మెట్ట	1.20	రాజశ్రీ మినరల్స్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	25	15	98	23	-	-	-	-
41	24/2/2	పట్టా	మెట్ట	0.12	టప్ప శారద భర్త శ్రీనివాసులు	25	15	98	23	-	-	-	-
42	24/1/2	పట్టా	మెట్ట	0.12	టి. లక్ష్మణ్ తండ్రి శివరాజు	25	15	98	23	-	-	-	-
43	25అ/అ/2	పట్టా	మెట్ట	1.00	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	139	24	99	26	-	-	-	-
44	25/ఆ/1	పట్టా	మెట్ట	2.11	రాజశ్రీ మినరల్స్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	139	24	99	26	-	-	-	-
45	25ఇ/1	పట్టా	మెట్ట	1.29	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	139	24	99	26	-	-	-	-
46	26/3	పట్టా	మెట్ట	1.36	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	144	23	25	27	-	-	-	-
47	26/ఆ/1	పట్టా	మెట్ట	0.31	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	144	23	25	27	-	-	-	-
48	26/2	పట్టా	మెట్ట	1.30	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	144	23	25	27	-	-	-	-
49	27ఇ/1	పట్టా	మెట్ట	1.07	వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి చెన్నరెడ్డి	145	22	26	28	-	-	-	-
50	27ఇ/2	పట్టా	మెట్ట	0.08	వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి చెన్నరెడ్డి	145	22	26	28	-	-	-	-
51	27ఉ1	పట్టా	మెట్ట	0.09	పి. వెంకటరెడ్డి తండ్రి మల్‌రెడ్డి	145	22	26	28	-	-	-	-
52	27ఉ2	పట్టా	మెట్ట	0.09	పి. మురళీధర్ రెడ్డి తండ్రి మల్‌రెడ్డి	145	22	26	28	-	-	-	-
53	27ఉ3	పట్టా	మెట్ట	0.09	పి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి	145	22	26	28	-	-	-	-
54	27ఆ/2	పట్టా	మెట్ట	0.27	పి. కవిత భర్త మల్లారెడ్డి	145	22	26	28	-	-	-	-
55	27ఆ/1	పట్టా	మెట్ట	0.28	పి. మహేందర్ రెడ్డి తండ్రి మల్‌రెడ్డి	145	22	26	28	-	-	-	-
56	27ఇఉ1	పట్టా	మెట్ట	0.27	వర్దియ మంజుల భర్త వర్దియ రామవేందర్	145	22	26	28	-	-	-	-
57	27అ/అ	పట్టా	మెట్ట	0.28	నర్సింగ్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి	145	22	26	28	-	-	-	-
58	27ఇఅ	పట్టా	మెట్ట	0.14	కోరం నారాయణరెడ్డి తండ్రి రామప్ప	145	22	26	28	-	-	-	-
59	27ఇ/ఇ	పట్టా	మెట్ట	0.14	పేట పద్మమ్మ భర్త అనంత రెడ్డి	145	22	26	28	-	-	-	-
60	28/ఆ/1	పట్టా	మెట్ట	1.20	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	28	21	27	20	-	-	-	-
61	28/ఆ/1	పట్టా	మెట్ట	10.10	కోమటి సుదర్శన్ తండ్రి కోమటి వాసుదేవులు	28	21	27	20	నీలగిరి	5150	-	-
62	28/ఆ/2	పట్టా	మెట్ట	2.10	శ్రీనివాస్ రెడ్డి ఐంజం తండ్రి రామ్‌రెడ్డి	28	21	27	20	నీలగిరి	1200	-	-
63	28/ఆ/2	పట్టా	మెట్ట	1.30	గ్రీన్ ఉడ్ ప్రై.లి. అవ్వ హేమసుందర వరప్రసాద్	30	28	154	19	-	-	-	-
64	29/అ	పట్టా	మెట్ట	0.13	శ్రీనివాస్ రెడ్డి ఐంజం తండ్రి రామ్‌రెడ్డి	30	28	154	19	నీలగిరి	150	-	-
65	29/ఆ/అ	పట్టా	మెట్ట	3.00	శ్రీనివాస్ రెడ్డి ఐంజం తండ్రి రామ్‌రెడ్డి	30	28	154	19	నీలగిరి	1450	-	-
66	31/1	కాస్తు పట్టా	మెట్ట	1.00	శ్రీమతి రహిమాత్ బీ భర్త మదర్ సాబ్	204	18	157	32	-	-	-	-
67	31/6	కాస్తు పట్టా	మెట్ట	0.20	వహిదా బీ భర్త అఫ్జల్ ఖాన్	204	18	157	32	-	-	-	-
68	31/9	కాస్తు పట్టా	మెట్ట	0.13	హన్మంతు తండ్రి సంజప్ప ఉప్పరి	204	18	157	32	-	-	-	-
69	31/8	కాస్తు పట్టా	మెట్ట	0.23	ఉప్పరి ఆనంద్ తండ్రి చంద్రప్ప	204	18	157	32	-	-	-	-
70	31/3	కాస్తు పట్టా	మెట్ట	0.20	మొహమ్మద్ షబ్బీర్ హైమద్ తండ్రి మొహమ్మద్ షరీఫ్	204	18	157	32	-	-	-	-
71	31/4/1	కాస్తు పట్టా	మెట్ట	0.20	ప్రకాష్ తల్లి నర్సమ్మ	204	18	157	32	-	-	-	-
72	31/4/2	కాస్తు పట్టా	మెట్ట	0.20	సురం నర్సింహ్ములు తండ్రి మల్లప్ప	204	18	157	32	-	-	-	-
73	31/11	కాస్తు పట్టా	మెట్ట	1.00	చాంద్ బీ భర్త గులందాస్ నబీం	204	18	157	32	-	-	-	-
74	44/1	పట్టా	తరి	0.10	అబ్దుల్ ఆజీల్ ఇషాద్ తండ్రి అబ్దుల్ జలీల్ సాబ్	43	16	31	45	-	-	-	-
75	44/2	పట్టా	తరి	0.20	అమీర్ బీ భర్త తాజుద్దీన్	43	16	31	45	-	-	-	-
76	44	పట్టా	తరి	1.07	ప్రభుత్వ భూమి	43	16	31	45	-	-	-	-
77	48/ఇ	పట్టా	తరి	0.05	దొబ్బలి లక్ష్మమ్మ భర్త చిన్న లక్ష్మన్న	46	49	16	47	-	-	-	-
78	48/అ	పట్టా	తరి	0.05	నీలి ఆనంద్ తండ్రి రాములు (నాగరాజు)	46	49	16	47	-	-	-	-
79	48/1	పట్టా	తరి	0.15	డి నవీన్ తండ్రి డి అంజప్ప	46	49	16	47	-	-	-	-
80	48/2	పట్టా	తరి	0.05	శంకర్ గౌడ్ తండ్రి ఈడ్డి నర్సిములు	46	49	16	47	-	-	-	-
81	48/3	పట్టా	తరి	0.05	రాంచందర్ గౌడ్ తండ్రి ఈడ్డి నర్సిములు	46	49	16	47	-	-	-	-
82	48/4	పట్టా	తరి	0.05	జగదీష్ గౌడ్ తండ్రి ఈడ్డి నర్సిములు	46	49	16	47	-	-	-	-
83	48/ఆ1	పట్టా	తరి	0.15	కిష్టమ్మ చంద్రకంటి భర్త బాలప్ప	46	49	16	47	-	-	-	-
84	48ఉ1	పట్టా	తరి	0.05	ఈడి నరహరి తండ్రి గోవిందు	46	49	16	47	-	-	-	-
85	48/అ	పట్టా	తరి	1.20	కోరం నారాయణమ్మ భర్త పద్మారెడ్డి	46	49	16	47	-	-	-	-
86	49ఆ	పట్టా	తరి	0.02	డి. నవీన్ తండ్రి డి. అంజప్ప	48	50	48	66	-	-	-	-
87	49/ఆ1	పట్టా	తరి	0.01	గుండమ్మ భర్త పెద్ద లక్ష్మన్న	48	50	48	66	-	-	-	-
88	49/1	పట్టా	తరి	0.02	చాంద్ పాషా తండ్రి మొహమ్మద్ ఇబ్రహీం	48	50	48	66	-	-	-	-
89	56/ఇ	ఇనాం	తరి	0.04	సి.వెంకటేష్ తండ్రి లింగన్న (వక్ఫ్‌ల్యాండ్)	54	58	57	55	-	-	-	-
90	56/అ	ఇనాం	తరి	0.04	మహ్మద్ బషార్ తండ్రి గులాం దస్తగిర్ (వక్ఫ్‌ల్యాండ్)	54	58	57	55	-	-	-	-
91	56/ఆ3	ఇనాం	తరి	0.02	కె.ఎం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	54	58	57	55	-	-	-	-
92	56/ఆ1	ఇనాం	తరి	0.02	కె.ఎం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	54	58	57	55	-	-	-	-
93	56/ఆ2	ఇనాం	తరి	0.02	కె.ఎం.ఇలియాస్ తండ్రి అబ్దుల్ రహిమాన్ (వక్ఫ్‌ల్యాండ్)	54	58	57	55	-	-	-	-
94	57	పట్టా	తరి	1.24	చాంద్ పాషా తండ్రి మొహమ్మద్ ఇబ్రహీం	56	58	16	56	-	-	-	-
95	58/ఆఅ	పట్టా	తరి	0.04	మొహమ్మద్ ముజార్ అహ్మద్ తండ్రి మొహమ్మద్ ముర్తుజ్ అహ్మద్ ఫారుఖీ	55	59	16	66	-	-	-	-
96	58/అ	పట్టా	తరి	0.04	మొహమ్మద్ ముజార్ అహ్మద్ తండ్రి మొహమ్మద్ ముర్తుజ్ అహ్మద్ ఫారుఖీ	55	59	16	66	-	-	-	-
97	58/ఆ/అ	పట్టా	తరి	0.05	రజియా బేగం భర్త మొహమ్మద్ మహమూద్	55	59	16	66	-	-	-	-
98	58/ఆ	పట్టా	తరి	0.05	మొహమ్మద్ నజర్ అహ్మద్ తండ్రి అబ్దుల్ రహిమాన్	55	59	16	66	-	-	-	-
99	60	పట్టా	తరి	0.14	మంజూర్ అలీ తండ్రి మొహమ్మద్ ఇస్మాయిల్	58	61	16	59	-	-	-	-
100	61/1/అ	పట్టా	తరి	0.02	బరిబిరి రాజు తండ్రి చిన్న బాలిరెడ్డి	59	62	16	66	-	-	-	-
101	61/1	పట్టా	తరి	0.02	బీలం లక్ష్మీ రెడ్డి తండ్రి చిన్న బాలిరెడ్డి	59	62	16	66	-	-	-	-
102	61/1ఆ	పట్టా	తరి	0.02	బరిబిరి సురేష్ తండ్రి చిన్న బాలిరెడ్డి	59	62	16	66	-	-	-	-
103	61/2	పట్టా	తరి	0.02	బీలం శివారెడ్డి తండ్రి నాగిరెడ్డి	59	62	16	66	-	-	-	-
104	61/2ఆ	పట్టా	తరి	0.03	బీలం లక్ష్మిరెడ్డి తండ్రి నాగిరెడ్డి	59	62	16	66	-	-	-	-
105	61	పట్టా	తరి	0.03	బీలం లక్ష్మి భర్త వెంకట్ రెడ్డి బీలం	59	62	16	66	-	-	-	-
106	62/అ	పట్టా	తరి	0.15	కోరం శ్రీనివాస్ రెడ్డి తండ్రి నరసిరెడ్డి	61	63	16	66	-	-	-	-
107	62/ఇ	పట్టా	తరి	0.14	కోరం పద్మరెడ్డి తండ్రి మల్లప్ప	61	63	16	66	-	-	-	-
108	63	పట్టా	తరి	0.26	యం.కె.ఇలియాస్ తండ్రి యం.డి ఇసాక్ గారుల	62	61	16	66	-	-	-	-
	మొత్తం	ఎ.132.20 గు.											

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (కేంద్ర చట్టము నెం. 30/2013)లో న్యాయమైన నష్టము పరిహారం మరియు పారదర్శకత హక్కు యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొనబడిన వారందరికి ఈ ప్రకటన రూపొందించబడింది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, నారాయణపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట భూసేకరణ వారి కార్యాలయములో ఏదైనా పని దినములలో పరిశీలించుకోవచ్చును. తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ - ఈ - సరియైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో తెలిపిన మరియు నిర్ణీత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా వేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తు పల్లాలు తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు అతని సిబ్బందిని అధికారిగా అధికారమివ్వబడుతుంది.

చట్టం సెక్షన్ 11(4) క్రింద కలెక్టర్ యొక్క ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/ కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూముల పై ఏదేని బుణభారాలు సృష్టించుట కారణముగుట లేదా ఏదేని లావాదేవీ ఏ వ్యక్తి చేయరాదు.

పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్ కొరకు ఆసక్తి/ ప్రభావితమయ్యే వ్యక్తులందరి నుండి క్లెయింలు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే భూమిలో ఆసక్తి గల వ్యక్తుల చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేది నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కలెక్టర్/అధీకృత సమక్షంలో సమర్పించవచ్చు.

సం/- భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి నారాయణపేట
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నారాయణపేట
సం/- జిల్లా కలెక్టర్ నారాయణపేట

DIPR RO.NO:735/LA-PP/ADVT/PUBLICATION/2025-26

అనుబంధం-VIII
తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశములతో ప్రచురించబడినది)

తేది: 19/10/2025

భారత ఎన్నికల సంఘంచే గుర్తింపు పొందిన జాతీయ పార్టీగా ఉండి ఏనుగు గుర్తు రిజర్వ్ కాబడి ఉన్న బహుజన్ సమాజ్ పార్టీని రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి అదే ఏనుగు గుర్తుతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ ఇబ్రామ్ శేఖర్ గారు అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియచేసేందుకు ఈ నోటీసు ఇవ్వదమైనది. ఈ పార్టీలో (1) శ్రీ బి.చంద్రశేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు, (2) శ్రీ బి.ఈశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు, (3) శ్రీ మందాల శ్రీకాంత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు పార్టీ యొక్క ప్రధాన కేంద్ర కార్యాలయము 4 గురుద్వార రాకబ్ గంజ్ రోడ్, న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర కార్యాలయము ఇ.నం.6-2-24, పి&టి కాలనీ, AC గార్డ్స్, లక్డీకాపూల్, హైదరాబాద్. సదరు పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము మొదటి అంతస్తు, DTCP భవనము, AC గార్డ్స్, హైదరాబాద్ - 500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలేమీ రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల ప్రాతిపదికగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీని ఒక రాజకీయ పార్టీగా రిజిస్టర్ చేయుచూ ఏనుగు గుర్తును ఆ పార్టీకి కేటాయిస్తూ, రాష్ట్ర ఎన్నికల సంఘం రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతుంది.

ఇబ్రామ్ శేఖర్, రాష్ట్ర అధ్యక్షులు
బహుజన్ సమాజ్ పార్టీ, తెలంగాణ రాష్ట్రం
ఇ-మెయిల్: bsptg09@gmail.com

నవోదయ విద్యాలయ సమితి
విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వయం ప్రతిపత్తిగల సంస్థ
పాఠశాల విద్య & అక్షరాస్యతా శాఖ
భారత ప్రభుత్వం


తరగతులు IX & XI LEST 2026 కొరకు ఆన్‌లైన్ దరఖాస్తులను దాఖలు చేయడానికి
చివరి తేది పొడగింపు కోసం ప్రకటన

జవహర్ నవోదయ విద్యాలయాలలో తరగతులు IX & XI (2026-27 విద్యా సంవత్సరం)లో ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి ఎంపిక పరీక్ష ద్వారా ప్రవేశం కొరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రెస్‌లో ఉన్నది. ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేది **23 అక్టోబర్ 2025** వరకు పొడిగించబడినది. అభ్యర్థులు దిగువ తెలిపిన లింకును దర్శించడం ద్వారా ఉచితముగా దరఖాస్తు చేసుకోవచ్చును.

తరగతి IX LEST 2026 కొరకు: https://cbseitms.nic.in/2025/nvsix_9/
తరగతి XI LEST 2026 కొరకు: https://cbseitms.nic.in/2025/nvsxi_11/

కరెక్షన్ విండో తేది 24 నుండి 26 అక్టోబర్, 2025 వరకు తెరిచి ఉంటుంది. నమోదిత అభ్యర్థులు Area/ Gender/ Category/ Disability/ Medium of Exam ఫీల్డ్‌లో మాత్రమే మార్పులు చేసుకోవడానికి అనుమతించబడతారు.

సం/- నవోదయ విద్యాలయ సమితిచే జారీచేయబడినది



వివిధ

vividha@andhrajyothy.com
సాహిత్య వేదిక

బొమ్మలు: అక్బర్



రంగుల పిల్లలు

రంగులు అమాయకమైనవి,
నలుపు, తెలుపుల్లా కలలు రాలిపోయినవి కావు,
పసిపిల్లలు ఉల్లాసంగా మేల్కొన్నట్లు
ఉదయాన గగనంలో మేలుకొంటాయి

ఇంద్రధనువుల మీదుగా,
సీతాకోకల రెక్కల మీదుగా, పూలని చేరి,
నీ వైపు నవ్వుతూ దర్శనమిస్తాయి

రంగులు ఈ లోకం మీద నీ ఆశలు నిలిపేవి,
ఆశల మీద లోకాన్ని నిలిపేవి

ఎంత దుఃఖంలోనూ
ఎక్కడో ఆశ ఉంటుంది చూసావా
అస్తమయబింబం ఆకాశంలోకి విసిరే
చివరి నారింజకాంతిలా

అట్లా, నలుపు, తెలుపుల
దుఃఖానందాల కెరటాల మధ్య
రంగులు ఆశ కల్పిస్తాయి అమాయకంగా
ఇక్కడింకా ఏదో ఉందని

తెలియందేదో లోకంగా వికసించిన ఇక్కడికి
పసిపిల్లల్లా గునగునా నడుస్తూ
ఆరిందాల్లా వస్తాయి రంగులు,
అంతటినీ చక్కదిద్దే ఘనుల్లా

ఆడింది చాలు పడుకోండని
అమ్మా, నాన్నల వంటి
నలుపు, తెలుపులు పిలిచినపుడు,
బొమ్మల్లాంటి మనని విసిరేసి
ఏకైక మహాశాంతిలోకి జారిపోతాయి

రంగుల్ని నమ్ముకున్న మనం
ఏకైక శూన్యంలో
లోలకంలా వ్రేలాడుతూ ఉంటాం


***

ఇప్పుడు
కలల్లోకి ప్రాకుతూ వచ్చిన రంగులు
నీతో ఏం మాట్లాడుతున్నాయి

■ బివివి ప్రసాద్
✆ 90320 75415

సాహిత్య సంస్కృతిని బలపరిచేందుకు... ఛాయ లిటరేచర్ ఫెస్టివల్

వేర్వేరు పాయల గుండా పయనిస్తున్న తెలుగు సాహితీ సమాజాన్ని ఒక గొడుగు కిందకు చేర్చే ప్రయత్నంగా, తెలుగులో మొట్టమొదటి లిటరేచర్ ఫెస్టివల్‌ను 'ఛాయ' సంస్థ నిర్వహించ తలపెట్టింది. రచయితలు, పాఠకులు, అనువాదకులు, విమర్శకులు, ప్రచురణకర్తల మధ్య అర్థవంతమైన సంభాషణల కోసం జరుగుతున్న ఈ సాహిత్యోత్సవం అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో జరుగుతుంది. ఈ సందర్భంగా ఈ లిటరేచర్ ఫెస్టివల్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న **కె. శ్రీనివాస్** తో జరిపిన సంభాషణ ఇది.



ఛాయ సాహిత్యోత్సవం ముఖ్య ఉద్దేశం ఏమిటి? ఎలాంటి ఫలితాలను ఆశిస్తున్నారు?

తెలుగు సాహిత్యరంగం అనేక పాయలలో, తలాలలో విస్తరించి ఉంది కానీ, తరచుగా వాటి మధ్య సంభాషణ జరగడం లేదు. జనరేషన్ల మధ్య కూడా చాలా ఎడం ఏర్పడింది. దక్షిణాది భాషా సాహిత్య సమాజాలతో పరిచయం కానీ, ఆదాన ప్రదానాలు కానీ అతితక్కువ ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర భాషా సాహిత్యాలతో కూడా పరాయితనం కనిపిస్తోంది. ఈ దూరాలను తగ్గించే ప్రయత్నమే ఈ సాహిత్యోత్సవం ముఖ్యోద్దేశం.

రచయితల మధ్యనే కాదు, ప్రచురణకర్తల మధ్య సమన్వయం ఏర్పడాలి. పుస్తకాల ప్రచురణ, అమ్మకాలు, పంపిణీ వంటి ఉమ్మడి అంశాలకు ఒక సమష్టి కార్యాచరణ అవసరం. ప్రభుత్వం నుంచి సానుకూల విధాన నిర్ణయాలను, ప్రోత్సాహకాలను రాబట్టవలసి ఉంది. సాహిత్యాభిమానులైన వ్యక్తిగత, సంస్థాగత దాతలను భాగస్వాములను చేయవలసి ఉంది. ఈ మధ్య బెంగళూరులో జరిగిన బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవంలో దక్షిణ భారత ప్రచురణకర్తల ఫోరమ్ ఏర్పాటు మీద ప్రతిపాదనలు వచ్చాయి.

తమిళ, కన్నడ, మలయాళ సమాజాల్లో సాహిత్యం, పఠనం సాంస్కృతిక విశేషాలుగా, ప్రజా అభిరుచులుగా బలంగా నాటుకుని ఉన్నాయి. తెలుగు సమాజాల్లో ఆ విలువ లోపించింది. బలమైన కళా సాంస్కృతిక వాతావరణం లేకపోవడం, సమాజం బౌద్ధిక స్థాయిని, చైతన్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ లోటును కొంతైనా భర్తీ చేయగలిగే ప్రభావం వేయాలని ఈ ఫెస్టివల్ ఆశిస్తున్నది.

ఇతర లిటరరీ ఫెస్టివల్స్‌కూ దీనికీ తేడా ఏమిటి?

కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ జరుగుతోంది. కానీ, అందులో ప్రాంతీయ, స్థానిక సాహిత్యానికి అతితక్కువ ప్రాతినిధ్యమే దక్కుతోంది. ఆంగ్ల, శిష్ట పాఠకసమాజాన్ని దృష్టిలో పెట్టుకుని దాని రూపకల్పన జరుగుతోందనే అభిప్రాయం ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఆమధ్య ఒక సాహిత్యోత్సవం జరిగింది. ఒక మంచి, ప్రశంసనీయమైన ప్రయత్నం. అయితే, ప్రధానంగా అది సెమినార్ నమూనాలో జరిగింది. సాహిత్యశ్రేణుల మధ్య సంభాషణకు పరిమితమైన ఆస్కారమే ఉండింది.

ఉత్సవ వాతావరణంలో సాహిత్య సమావేశాల నిర్వహణ ఒకనాడు తెలుగు ప్రాంతాలలో జరిగేది. 1953లో అలంపూర్‌లో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్ ఏడో వార్షికోత్సవాలు, అన్ని తెలుగు ప్రాంతాల రచయితల ప్రాతినిధ్యంతో ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆ సభలకు అతిథిగా రావడం ఒక విశేషమైతే, హైదరాబాద్ నుంచి ఒక ప్రత్యేక రైలు ఆ సమావేశాల కోసం నడిపారు. సాహిత్య అకాడమీ, యువభారతి వంటి సంస్థల వార్షిక కార్యక్రమాలు ఎంతో సందడిగా జరిగేవి. ఆ ఉత్సవాలకు కొన్ని పరిమితులు, పట్టింపులు ఉండి ఉండవచ్చును కానీ, సాహిత్యాభిమానులందరూ వాటికి హాజరయ్యేవారు. ఆ కాలంలో పాలక రాజకీయాలలో ఉండేవారికి సైతం సాహిత్యాసక్తులు ఉండేవి. ప్రాబల్య వర్గాలలో ఇప్పుడు ఆ స్పర్శ కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితి ప్రభుత్వ సాంస్కృతిక, సాహిత్య విధానాల మీద ప్రతికూల ప్రభావాలు వేస్తోంది. సృజనాత్మకత, భావుకత, పుస్తకపఠనం వంటివి ప్రధానాంశాలే కావన్న ధోరణి ప్రబలిపోయింది. ఇతర దక్షిణ రాష్ట్రాలలో ఉన్న వాతావరణం మన దగ్గర లేదంటే, అందుకు ఈ చారిత్రక, సామాజికార్థిక కారణాలన్నీ ఉన్నాయి.

తెలుగు, దక్కనీ సాహిత్యాలు ప్రధానంగా, తక్కిన దక్షిణాది భాష సాహిత్యరంగాలను కూడా కలుపుకుంటూ ఛాయా లిటరేచర్ ఫెస్టివల్ (సిఎల్‌ఎఫ్) జరుగుతున్నది. సాహిత్యాన్ని సమీక్షించుకోవడం, పరిచయం చేసుకోవడం మాత్రమే కాక, సాహిత్య, అనుబంధ రంగాల బృందాల మధ్య కలివిడికి, సంప్రదింపులకు ఈ ఉత్సవం ఆస్కారం కల్పిస్తుంది. ప్రముఖ రచయితలతో నేరుగా ముఖాముఖీకి వేదిక కల్పిస్తోంది. వివిధ భాషాసాహిత్యాల ప్రచురణకర్తల మధ్య సంభాషణ పెరిగి, తెలుగు సాహిత్యం పొరుగుభాషలలోకి వెళ్లే ఆస్కారం కలుగుతుంది. బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవం నుంచి ప్రేరణ పొంది, చిన్నస్థాయి ఆరంభ ప్రయత్నంగా, ఇది ప్రారంభమవుతున్నది. స్పందనను బట్టి మున్ముందు మరింత పెద్దస్థాయిలో ఉత్సవాలను ఆశించవచ్చు.



> **తమిళ, కన్నడ, మలయాళ సమాజాల్లో సాహిత్యం, పఠనం సాంస్కృతిక విశేషాలుగా, ప్రజా అభిరుచులుగా బలంగా నాటుకుని ఉన్నాయి. తెలుగు సమాజాల్లో ఆ విలువ లోపించింది. బలమైన కళా సాంస్కృతిక వాతావరణం లేకపోవడం, సమాజం బౌద్ధిక స్థాయిని, చైతన్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఆ లోటును కొంతైనా భర్తీ చేయగలిగే ప్రభావం వేయాలని ఛాయ లిటరరీ ఫెస్టివల్ ఆశిస్తున్నది.**

చర్చాంశాలు, పాల్గొనేవారి ప్రాతినిధ్యం విషయంలో మీ ఎంపికలు ఏ ప్రాతిపదిక మీద సాగాయి?

సాహిత్యం విశాల క్షేత్రం. ఇటువంటి కార్యక్రమాలలో నమూనాలను మాత్రమే స్పృశించగలం. సాహిత్య వస్తువులో కానీ, సృజనరీతులలో కానీ కనిపిస్తున్న మార్పులను, ప్రభావవంతమైన ధోరణులను చర్చించడం ద్వారా మొత్తం సాహిత్యరంగం లాభపడుతుంది. కాల లక్షణాన్ని పుణికిపుచ్చుకున్న అక్షరాలే, సాహిత్యాన్నికానీ, సమాజాన్ని కానీ మునుముందుకు నడిపిస్తాయి.

ప్రగతిశీల, ఉదార భావరంగాలకు, వాటి వివిధ ఛాయలకు చెందిన సాహిత్యాన్నే ఈ ఫెస్టివల్ పరిగణనలోకి తీసుకుంటుంది. పలు సాహిత్య ప్రక్రియలకు, వాటిలోని ధోరణులకు ప్రాతినిధ్యం వహించేవి చర్చాంశాలుగా ఉంటాయి. సాధ్యమైనంతవరకు అన్ని ప్రాంతాల వారికీ, నేపథ్యాల వారికి స్థానం ఉండేట్టు చూశాము. అందరికీ, అన్నిటికీ చోటు కల్పించామని చెప్పలేము. అది సాధ్యం కూడా కాదు. స్థల కాల పరిమితులు ఉంటాయి. ఒకరోజు కార్యక్రమంలో సాధ్యమైనంత వైవిధ్యం ఉండేట్టు చూశాము. కార్యక్రమ వివరాలను పరిశీలిస్తే, సమ్మిశ్రితత్వంపై మా పట్టింపు గ్రహించవచ్చు.

తెలుగు సాహిత్యానికి మరో చేర్పు

తెలుగులోనూ ఒక సాహితీ ఉత్సవం నిర్వహించాలని గత రెండేళ్ళుగా ఛాయ ఆలోచిస్తోంది. తెలుగు సాహితీ సమాజంలోనూ అలాంటి చర్చ నడుస్తోంది. అయితే, సాహిత్య రంగంలోని అన్ని పాయల్ని ఒకచోట చేర్చడమనేది అంత సులువైన విషయమేమీ కాదు. ఒక స్వతంత్ర సంస్థ అలాంటి బాధ్యతను భుజానికెత్తుకుంటే నిర్వహణ వ్యయం, వనరులు సమకూర్చుకోవడం కొంత ప్రయాసతో కూడినదే. కానీ, అందరినీ భాగస్వాములు చేయడం ద్వారా తెలుగు నేలపై కూడా ఇలాంటి ఉత్సవాన్ని నిర్వహించగలమని నమ్ముతున్నాం. అందుకే, ఇది ఛాయ చొరవతో జరుగుతున్న తెలుగు సాహిత్యోత్సవంగానే మేము భావిస్తున్నాం. ఇందులో అందరి భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తున్నాం. పాల్గొనదలిచే వాళ్లు chaayaliteraturefestival.com వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చు.

అరుణాంక్ లత,
డైరెక్టర్, ఛాయ రిసోర్స్ సెంటర్



ఇది మొదటి ఫెస్టివల్ మాత్రమే. సువిశాలమైన తెలుగు సాహిత్య రంగంలో ఇందులో వ్యక్తమయ్యేది శకల ప్రాయమే కావచ్చు. కానీ, అది తెలుగు సాహిత్యంలోని ప్రాతినిధ్య శకలమే!

ఇలాంటి ఈవెంట్ నిర్వహణలో మీకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరమయ్యాయి?

ఎంతో వ్యయప్రయాసలతో కూడిన పని ఇది. అన్నిటి కంటె ముఖ్యం, పెద్ద ఆవరణ కలిగిన సమావేశ స్థలం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వారు తమ ప్రాంగణాన్ని ఇవ్వడానికి ఉదారంగా అంగీకరించారు. ప్రతి ఎడిషన్‌కి ఒక టైటిల్ స్పాన్సర్ కూడా ఉండాలి. విద్యాసంస్థ రూట్స్ కొలిజియం అధిపతి బీపీ పడాల, ఇక సాహిత్యాభిమానులైన దాతలు కొంత ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పరిమితంగా మాత్రమే అతిథులు వస్తున్నారు. మొదటి ప్రయత్నమే అయినా, ఎందరో ప్రసిద్ధ రచయితలు మా ఆహ్వానాన్ని మన్నించారు. 'ఛాయ' అభిమానులు కార్యక్రమ రూపకల్పనలో సాయం చేశారు.

ఈ సహకారాలన్నీ ఒక ఎత్తు. సాహిత్యాభిమానులు, రచయితలు పెద్ద సంఖ్యలో హాజరయి, ఈ వేడుకలో పాల్గొనడం ద్వారా చేసే సహకారం ఒక ఎత్తు. రానున్న కాలంలో మరిన్ని ఉత్సవాలు నిర్వహించడానికి 'ఛాయ' సంస్థకే కాదు, ఇతర ప్రచురణ సంస్థలకు, సాహిత్య, రచయితల సంఘాలకు ఇది ప్రేరణ ఇస్తుంది. తెలుగు సమాజంలోని సమస్త సృజనాత్మకతలకు, దృక్పథాలకు, మొత్తంగా సాహిత్యసంస్కారానికి ఇది పరోక్ష దోహదం చేస్తుంది. సాహిత్యేతర కళారంగాలతో అనుబంధాన్ని పటిష్ఠం చేస్తుంది.

ఇంటర్వ్యూ ■ క్రాంతి టేకుల

తెలుసుకోవాలని

సంద్రపు అలలను హాయిగ ఊయలలూపేదెవరో తెలుసుకోవాలి
చుక్కలతో ఈ విశ్వం రాసే కావ్యమేమిటో తెలుసుకోవాలి

పంజరంలోని విహంగమోలే ఆకాశాన్నే చూస్తూ ఉంటా
ఎగిరే పిట్టకు స్వేచ్ఛాగీతం నేర్పినదెవరో తెలుసుకోవాలి

చీకటి ఏలే రాజ్యాలన్నీ నిజాల నీడలు దాచేస్తున్నవి
రేయిని హరించి వెలుగును పంచే దారి ఏమిటో తెలుసుకోవాలి

ఇంటి పక్కనే ఉన్నా గానీ చెలితో మాటలు కలపనెందుకో
పున్నమి జాబిలి కలువల స్నేహం కుదిరెనెలాగో తెలుసుకోవాలి

నా తలపులలో అలజడులన్నీ శివమెత్తేలా
నర్తిస్తున్నవి
శాంతించేందుకు చక్కని కవితలు రాయుటెలాగో తెలుసుకోవాలి

■ శివకృష్ణ కొక్కుల
✆ 99896 27222



ఎంత లలితమో అంత అనల్పం

కొబ్బరి తోటల్ని, తమలపాకు తీగల్ని, కాలిబాటకి ఇరువైపులా రెల్లుపొదల్లో తేనెపిట్టల రుతాల్ని దాటి, నీరెండకి పారదర్శకమైన నదిని ఓ తెరచాప పడవలో దాటుకుని ప్రియ కవి మిత్రుడు గోపిరెడ్డి రామకృష్ణారావు (1969–2024) కవితల్ని సమీపించేవాడిని నేను. ఒకప్పుడు అది నాకెంతో హృద్యమైన ప్రయాణం. ఆ సాయంత్రాలెంత రమ్యమో అంత అగమ్యగోచరం. ఆయన కవితలెంత లలితమో అంత అనల్పం.

***

రామకృష్ణ స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా తణుకు. తండ్రి మిఠాయి వ్యాపారం చేసేవారు. దుకాణంలో చేదోడుగా ఉన్నపుడు పొట్లాలుకట్టే కాగితాల్లో కవిత్వం మీద రామకృష్ణ దృష్టి పడింది. అదిమొదలు కవిత్వాన్ని ఆవాహన చేయడం ఆరంభించారు. తొలినాళ్ళలో హైకూ కవులతో ఎక్కువగా ప్రభావితమయ్యారు. కొప్పర్తి వెంకటరమణమూర్తి, బి.వి.వి.ప్రసాద్ గార్ల సాంగత్యంలో ఆయన ఆవరణంలోని కాంతి మరింత పరివ్యాప్తం అయింది.

> **గోపిరెడ్డి రామకృష్ణారావు భావనాప్రపంచం ఎల్లలులేనిది. పచ్చికమైదానం మీంచి కాలిబాటని ప్రశ్నించే తత్వం తనది. అత్యంత సమీపంగా ప్రకృతిని దర్శించటంవల్ల, దైనందిన ఘటనలకి సుదూరంగా జీవితంపట్ల మెలకువతో ఉండటంవల్ల, మీదుమిక్కిలి కవి చేతనాసౌకుమార్యం వల్ల, కవిత్వరచనని తపస్సమానంగా ఆచరించటం వల్ల ఇటువంటి మేలిమి సృజన సాధ్యమయింది.**

1990 నుంచి 2020 మధ్య నిదానంగా రచన సాగించారు. గోధూళివేళ అదాటున అల్లల్లాడే తూనీగ రెక్కలంత సున్నితత్వంతో హైకూలని సృజించారు. ఇస్మాయిల్ ప్రశంసకు పాత్రులయ్యారు. 2005లో 'వెన్నెలగా వుంది' పేరిట హైకూ సంపుటిని వెలువరించారు. అవిరామ మానవ జాగరణని, చిరంతన విషాదోల్లాసాన్ని వచన కవితలోకి పట్టితెచ్చారు. కవితల్ని ఒక సంపుటిగా చూసుకోవాలని పలుమార్లు ప్రయత్నించారు. అయితే గత ఏడాది అర్థాంతరంగా మరణించారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ వదిలివెళ్ళిన అముద్రిత స్వీయకవితలకి మునుపటి 'వెన్నెలగా వుంది' హైకూలని జతచేయగా 'అదృశ్యానికి ముందు' సంపుటి రూపుదిద్దుకుంది.

***

తెలుగు సాహిత్యంలో విప్లవ, దళిత, స్త్రీవాదధోరణులు వెల్లువలైన కాలంలోనే రామకృష్ణ కవిత్వరచన ప్రారంభమయింది. అయితే ఆయా ఉద్యమకవితలకి తనొక పాఠకుడు మాత్రమే. అప్పటికీ సమాంతరంగా కొనసాగుతున్న 'అస్తిత్వవాదం' దృక్పథాన్ని ఆయన అనుసరించారు. అధివాస్తవికత వేపు కూడ మొగ్గుచూపారు. లభ్యమైన 31 కవితల్లో అధిక భాగం స్వీయానుభూతితో రాసినవి కాగా కొన్ని సహానుభూతితో పలికినవి. అతితక్కువ కవితలు వస్తుగత వ్యక్తీకరణగా అల్లినవి.

రామకృష్ణ భావనాప్రపంచం ఎల్లలులేనిది. పచ్చికమైదానం మీంచి కాలిబాటని ప్రశ్నించే తత్వం తనది. కవిత నిర్వహణలో ఏకాగ్రత; శైలీపరంగా పరిభాష, ప్రతీకల్లో ప్రత్యేకత; అభివ్యక్తిలో సాంద్రత, క్లుప్తతలకు చదువరులు ముగ్ధులవుతారు. బహుశా పూర్వ, సమకాలిక సాహిత్యకారుల్ని అధ్యయనం చేయడంతోనూ, హైకూధ్యానంలోనూ ఈ లక్షణాలు అలవరచుకున్నారు. జపనీయ హైకూ కవులతో పాటు టాగోర్, చలం, ఆలూరి బైరాగి, వడ్డెర చండీదాస్, ఇస్మాయిల్, కె.శివారెడ్డి, వాడ్రేవు చిన వీరభద్రుడు, గాలి నాసరరెడ్డిగార్ల రచనల్ని అభిమానంతో ఆయన చదవగా నేనెరుగుదును.

***

ఈ సంపుటిలోని 'నేను–కాలమూ–నీడలూ' కవితలో క్లుప్తత, గాఢతలను ఎంతో సముచితంగా పాటించారు: "మూల వొదిగిపోయిన నాకు/ కాంతిలోకంలో దుమ్ములు రేపుతున్న/ మకరందపు వానలో తడిపి జ్వరం చేస్తావు/ నీలం పూచే రాత్రి పరిమళాన్ని/ స్వర్ణం విచ్చే పగటి నులివెచ్చనిని/ తాపి నీవే నయం చేస్తావు మళ్ళీ/ నీ గాలిమీద ఆరేసుకుంటాను/ తడిసి తడిసి ఏడుస్తూ పిండుకొని." భావగాంభీర్యం నిండిన కవితల్లో 'మిణుగురు కేకలు' ఒకటి: "ప్రాణం గావుకేక గావుకేక ప్రాణంలా/ గుండెలోనే మిగిలిపోతుంది/ ఒక స్వప్నం తైలవర్ణ చిత్రంగా కరిగిపోతుంది/ దానిలో మిగిలిన చివురును తింటూ కీచురాయి నేను/ ఒకే ఒక నేను."



'నేనే? నేనే!', 'ఆడుకోవాలనే వుంది' కవితల్లోని ఈ పాదాల్లో కవి దృక్పథం, ఔన్నత్యం స్పష్టంగా వ్యక్తమయింది: "ఎండిన నూతిపక్క చేదలా నేను/ నిజ శూన్యాలకు నిజ దుఃఖాలకు నిజ అన్వేషణలకూ/ వొంటరితనమే సాక్షీభూతంలా నిలుస్తూ/ నేను ఎవరినీ నిందించను/ ఎప్పటికీ ఈ భూగోళాన్ని/ తలక్రిందులుగానే చూడగలనేమో/ నా జన్మ అది/ నేను ప్రశ్నలను ఎవరిని వేయను/ జవాబు చెప్పే పూచీని ఎవరినీ పడమనను/ గబ్బిలం తలక్రిందులుగా వేలాడి చూస్తూనే వుంటుంది."


"నేను శత్రువుని ఎక్కడెక్కడో వెతకబోవడం లేదు/ ముఖ్యంగా మీలో/ ఇపుడు నాలోని శత్రువుని వెతికే ఆటను ఆడుతున్నాను/ దయచేసి నన్ను ఆడుకోనివ్వండి."

సాధారణంగా నాజూకుదనంతో రాసే రామకృష్ణ సందర్భాన్ని బట్టి తన సంవేదనని తీక్షణంగానూ, వాగ్వేగంతోనూ వెల్లడించారు. సంక్షిప్త కవితల్లాగే నిడివిగల కవితల్లో కూడ 'కవిత్వం' వైపు గురితప్పలేదు. 'ఎలిజీ' కవితలో గమనం చాలా బాగుంటుంది: "ఎర్రకంకర రంగు నిక్కరుతో/ బొత్తాలులేని పెదపెద పూలచొక్కాతో/ తొమ్మిదేళ్ళ పిల్లాడు/ వెన్నెల రాత్రి పల్లెపొలిమేరల్లో/ వొంటరిగా దేని కోసమో ఏడుస్తూ పరితపిస్తూ వుంటాడు నాలో."

బాల్య, యవ్వనకాలాల స్మృతులు కవి గుండెమీది పొరలుగా చుట్టుకునే ఉన్నాయి. అది కేవలం జ్ఞాపక పరంపర కాదు. అందుకనే ఈ కవిత్వంలో ఓ పూలచొక్కా కుర్రాడు కలతిరుగుతుంటాడు. అతడే చెలికాళ్ళతో దాగుడుమూతలు ఆడతాడు. వర్తమానంలో యువకుడై ఒక మిణుగురు దేహంతో, అరవలేక కీచురాయి ఆత్మతో రాత్రిరాత్రంతా ప్రపంచపు ముఖమ్మీద తిరుగుతూనే ఉంటాడు.

***

రామకృష్ణ 'హైకూలు' ప్రక్రియపరమైన నియమ నిబంధనలకు కట్టుబడినవా లేదా అనే అంశాన్ని నేను మూల్యాంకనం చేయను. 1990వ దశకంలో మనకు కొనసాగిన 'హైకూ ఋతువు'లో వీటిని రాశారు. పసి సీతాకోకచిలుక రెక్కలమీద మెలమెల్లగా రంగులు అలంకృతమైనట్టు, అలముకున్న యావత్ పొగమంచు సూక్ష్మాకృతిలో తుహినకణం వలె రూపాంతరం చెందినట్టు, ఆకాశం నుంచి నడిజామున ఓ ఉల్క రెప్పపాటులో నేల రాలిపోయినట్టు, అంతరంగంలోని దురంత దుఃఖమంతా అశ్రుబిందువుగా కళ్ళలోంచి బయల్పడినట్టు 131 హైకూలను రాసిపెట్టారు.



ప్రతి కవిసమయంలోనూ సౌందర్యదృష్టికి ప్రాధాన్యం ఇచ్చినట్టుగానే ప్రాపంచిక వాస్తవికత ఎడల ఎరుకతోనే ఉన్నారు. పూలు, పిచ్చుకలు, తూనీగలు, సీతాకోకచిలుకలు, చంద్రుడు సహా అనాథ బాలుడు కూడ హైకూల్లో ప్రత్యక్షమవుతుంటాడు.

'అస్తిత్వమూ స్వప్నమూ' కవితలో రాశారు: "దేహమంతా పిట్టలు ఎగిరిపోయిన ఖాళీ/ శరీరమంతా మొగ్గలు తుంపేసిన బాధ/ పూలూ పత్రాలూ రాలిపోయిన నైరాశ్యం." అయినప్పటికీ ఒంటరితనపు వ్యథలోంచి మహత్తరమైన జీవనకాంక్షతో చేతులు చాచారు. 'నడుస్తూనే...' కవితలో అంటారు: "నరాల్లో ప్రవహించేది, గుండెల్లో లయించేది/ ఉచ్ఛ్వాసంలో తీసుకునేది, నిశ్వాసంలో జారిపోవాల్సింది/ మనసులో విస్ఫోటించేది ఆగిపోతాయి/ నడుస్తూనే వుంటాను పిట్టల రెట్టల వర్షం కింద/ నడుస్తూనే వుంటాను అడుసు మట్టి దుఃఖం మీద." ప్రతికూల పరిస్థితుల్లోనూ వెనకంజవేయక జీవనయానం సాగిస్తానని గొంతెత్తారు.

***

అత్యంత సమీపంగా ప్రకృతిని దర్శించటంవల్ల, దైనందిన ఘటనలకి సుదూరంగా జీవితంపట్ల మెలకువతో ఉండటం వల్ల, మీదుమిక్కిలి కవి చేతనాసౌకుమార్యం వల్ల, కవిత్వరచనని తపస్సమానంగా ఆచరించటం వల్ల ఇటువంటి మేలిమి సృజన సాధ్యమయింది. ఎంతో జాప్యం తర్వాత ఈ కవిత్వం ఈనాటికి వెలువడింది. అంతమాత్రాన తన ప్రాసంగికతని కోల్పోలేదు. సరికదా నేటికీ నవనవంగానే ఉంది.

***

కొబ్బరితోటలు కొబ్బరితోటల్లానే ఉన్నాయి. తేనెపిట్టల కూజితాలకి రెల్లుపొదలు కూడ రెపరెపలాడుతున్నాయి. ఆటుపోట్లతో జీవనది నిరంతరాయంగా ప్రవహిస్తోంది. రేవు దాటించేందుకు పడవ సిద్ధంగానే ఉంది. అయితే అక్కడ కవి అదృశ్యమయ్యారు. ఆయన కవితే మన చెంతకు చేరవచ్చింది. దీనితో రామకృష్ణ తదుపరి జీవితం ఆరంభమయింది.

■ నామాడి శ్రీధర్
✆ 93968 07070

(కాలరేఖ ప్రచురణగా గోపిరెడ్డి రామకృష్ణారావు కవిత్వ సంపుటి 'అదృశ్యానికి ముందు' ఆవిష్కరణ సభ అక్టోబరు 26 ఉ.10:30కి తణుకు సురాజ్య భవన్/ సిపిఐ ఆఫీసులో జరగనుంది. కొప్పర్తి, బి.వి.వి. ప్రసాద్, భగవంతం, నామాడి శ్రీధర్, గోపిరెడ్డి శ్రీసూర్యచరణ్ పాల్గొంటారు.)

రెండు పుస్తకాల ఆవిష్కరణ

హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ప్రచురణలుగా పరవస్తు లోకేశ్వర్ 'షహర్ నామా', జయమోహన్ తమిళ కథలకు అవినేని భాస్కర్ అనువాదం 'మాడన్ మోక్షం' పుస్తకాల ఆవిష్కరణ అక్టోబర్ 25న ఉదయం 11 గం.లకు, 12 గం.లకు ఛాయా లిటరేచర్ ఫెస్టివల్‌లో భాగంగా అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో జరుగుతాయి.

గీతా రామస్వామి

సాహితీ పురస్కారాలు

శిఖామణి సాహితీ పురస్కారాల ప్రదానం, కవి సంధ్య సంస్థ దశాబ్ది ఉత్సవం అక్టోబరు 26 ఉ.10గంటలకు యానాం, డా.బి.ఆర్. అంబేద్కర్ కళ్యాణ మండపంలో జరుగుతుంది. జీవన సాఫల్య పురస్కారాన్ని కొలకలూరి ఇనాక్, యువ పురస్కారాన్ని అవధానుల మణిబాబు అందుకుంటారు. శిఖామణి అధ్యక్షతన జరిగే సభలో మల్లాడి కృష్ణారావు, మండలి బుద్ధ ప్రసాద్, అప్పాజోస్యుల సత్యనారాయణ, కోయి కోటేశ్వరరావు తదితరులు పాల్గొంటారు. కవి సంధ్య – 56 ఆరుద్ర, బైరాగి శత జయంతి సంచికల ఆవిష్కరణ ఉంటుంది.

దాట్ల దేవదానం రాజు

పుస్తక పఠన కార్యక్రమం

పిల్లలు, పెద్దల్లో పుస్తక పఠన సంస్కృతిని పెంచడానికి అక్టోబర్ 26 ఉ.10గంటల నుండి మ.12 గంటల వరకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లోను, విజయవాడలోను, మరికొన్ని ప్రాంతాల్లోని ప్రముఖ పార్కులలోను పుస్తక పఠనం జరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, రచయితలు, పుస్తక ప్రియులు ఈ మరో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొనవచ్చు. వివరాలకు: 98491 56588, 99495 35695, 88019 10908.

విజయ భండారు

ముద్దన హనుమంతరావుపై పుస్తకం

బొల్లేపల్లి సత్యనారాయణ, వెన్నిశెట్టి సింగారావు సంపాదకులుగా వెలువరించిన 'ప్రజల వైద్యుడు డాక్టర్ మదన హనుమంతరావు' గ్రంథావిష్కరణ సభ అక్టోబర్ 26 ఉ.10గంటలకు బృందావన్ గార్డెన్స్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, గుంటూరులో జరుగుతుంది. సభలో యలమంచిలి శివాజీ, చిటిపోతు మస్తానయ్య, కరణం బలరామకృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారు.

భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్

గడియారం వేంకట శేషశాస్త్రి సాహిత్య పురస్కారాలు

గడియారం వేంకట శేషశాస్త్రి 44వ సాహిత్య పురస్కార ప్రదాన సభ రచన సాహిత్య వేదిక – గడియారం కుటుంబీకుల ఆధ్వర్యంలో అక్టోబరు 26 సా.5.30గం.లకు ప్రొద్దుటూరు వై.యం.ఆర్. కాలనీలోని అరబిందో ఇంటిగ్రల్ హైస్కూల్‌లో జరుగుతుంది. అవార్డుకు పరిమి శ్రీరామనాథ్ 'జీవాతువు' కావ్యం ఎంపికైంది. ఆయనకు రూ.10వేల నగదు బహుమతితో సత్కారం ఉంటుంది. కార్యక్రమంలో కొమ్మిశెట్టి మోహన్, ఎ.సి. దస్తగిరి, సి.హెచ్. రవి చంద్రారెడ్డి తదితరులు పాల్గొంటారు. వివరాలకు: 9966624276.

భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి

ఉపాధి పనులొస్తున్నాయ్..



- 2026-27 ఆర్థిక సంవత్సరం పనుల గుర్తింపు
- త్వరలో గ్రామ సభల నిర్వహణ.. వచ్చే నెలలోగా పూర్తి
- ఉపాధి పనుల గుర్తింపులో స్థానిక అవసరాలకు పెద్దపీట
- ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ అనుసంధానం
- ఒక్కో లబ్ధిదారుడికి రూ.30,700 ఆదాయం

హనుమకొండ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కసరత్తు చేస్తోంది. గ్రామాల్లో వలసలు నివారించడంతో పాటు వారికి పని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం తీసుకువచ్చింది. దీని ద్వారా గ్రామాల్లోని కూలీలు వలస వెళ్లకుండా నియంత్రిస్తూ ఊళ్లోనే ఉపాధి కల్పించడానికి పనులు చేపడతారు. 2006లో ఈ పథకాన్ని ప్రారంభించగా ఇందులో ఎక్కువ మంది ప్రస్తుతం స్వగ్రామంలోనే ఉపాధి పొందుతున్నారు. ఉపాధి పనుల్లో ముఖ్యంగా మహిళలు, యువతీ యువకులు ఎక్కువగా పాల్గొంటున్నారు.

గ్రామ సభలు

ఉపాధిహామీ పథకానికి సంబంధించి 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల గుర్తింపు కోసం గ్రామసభలను నిర్వహించనున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చితో ముగియనున్న నేపథ్యంలో 2026-27లో చేపట్టే పనులను ఇప్పటి నుంచే గుర్తించనున్నారు. జిల్లాలోని 210 గ్రామ పంచాయతీల్లో వచ్చే నెలాఖరులోగా గ్రామసభలు పూర్తి చేసి అక్టోబర్‌లో మండలాల వారీగా ప్రణాళికలు తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తారు. వాటిని క్రోడీకరించి రాష్ట్రస్థాయిలో ఆమోదానికి ప్రతిపాదిస్తారు. వాస్తవానికి అక్టోబర్ 2 నుంచి వీటిని నిర్వహించాల్సి ఉంది. కానీ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలుతో వాయిదా పడింది. ప్రస్తుతం ఎన్నికల నియమావళి లేనందువల్ల పనులు గుర్తించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సూచనల మేరకు ఉపాధి హామీ పథకం అమలు కోసం ఏపీవోలు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వచ్చే వారం నుంచి గ్రామ సభలను నిర్వహించి నవంబర్‌లో పూర్తి చేయనున్నారు. ఏపీవోలు, సాంకేతిక, క్షేత్ర సహాయకులు గ్రామాల్లో పనులు గుర్తించే పనిలో నిమగ్నం కానున్నారు.

స్థానిక అవసరాలకు పెద్దపీట

ఉపాధి హామీ పథకంలో ఈసారి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు అవకాశం కల్పించారు. కూలీలను ఇందుకోసం వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారీ వర్షాలకు పంట చేన్లలో గండ్లు పడ్డాయి. వాటి మరమ్మతులతో పాటు జల సంరక్షణకు ఇంకుడుగుంతలు, కాల్వల పనులు, కందకాల తవ్వకాల వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడం, నర్సరీలు, పండ్ల తోటల పెంపకం, పంట కల్లాల నిర్మాణం, పశువులు, జీవాల షెడ్లు వంటి పనులను ఎంపిక చేయనున్నారు. పథకంలో 58 రకాల పనుల్లో ఆయా గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యం కల్పిస్తారు.

వంద రోజుల పని

పథకంలో భాగస్వాములైన కూలీలందరికీ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందులో భాగంగా ముందుగా గ్రామాలకు అవసరమైన పనులు గుర్తించడంతో పాటు ప్రజల అంగీకారం తప్పనిసరి కావడంతో గ్రామసభలు నిర్వహిస్తారు. ఇందులో పనులకయ్యే ఖర్చు వివరాలు తయారు చేసి తీర్మానాలను ఉపాధి హామీ వెబ్‌సైట్‌లో పొందుపరిచి ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

10.40 లక్షల జాబ్ కార్డులు

ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 మండలాలు, 1708 గ్రామ పంచాయతీలు ఉండగా వీటి పరిధిలో మొత్తం జాబ్‌కార్డులు 10,40,886 ఉన్నాయి. కూలీలు 20,62,314 మంది ఉన్నారు. క్రియాశీల జాబ్ కార్డులు 6,59,850 ఉండగా, క్రియాశీల కూలీలు 12,39,066 ఉన్నారు. కొత్త జాబ్ కార్డులు జారీ చేయనున్న నేపథ్యంలో వచ్చే కూలీల సంఖ్య కూడా పెరగనున్నట్లు తెలుస్తోంది.

ఈజీఎస్‌తో ఇందిరమ్మ ఇల్లు లింకు

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఉపాధి హామీని ప్రభుత్వం అనుసంధానం చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. పేదలకు గృహ నిర్మాణానికి తోడుగా నిలబడంతో పాటు గ్రామీణ నిరుద్యోగులకు కనీసం 100 రోజుల పని దినాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 39,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఈ లబ్ధిదారుల్లో 36,000 మందికి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నాయి. మిగిలిన 3 వేల మంది జాబ్‌కార్డులు లేనివారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే ఆమోదించేలా చర్యలు తీసుకుంటున్నారు. కొత్తగా పెళ్లయిన మహిళకు ఇల్లు మంజూరైతే అప్పటికప్పుడు ఎంపీడీవో ద్వారా జాబ్ కార్డు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఉపాధి హామీ పథకం కింద రూ.27వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) కింద రూ.12 వేలు అందనున్నాయి. అయితే ప్రతీ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉపాధి కింద పని దినాలను కేటాయించనున్నారు. ప్రస్తుతం ఉపాధి కూలీలకు రోజుకు రూ.307 వేతనం లభిస్తుంది. ఈ లెక్కన 100 రోజుల పాటు పని చేయడం ద్వారా ఒక్కో కూలీకి రూ.30,700 వరకు ప్రత్యక్ష ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. వీటితో పాటు ఎస్‌జీఎంలో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇతర పారిశుధ్య పనులకు రూ.12 వేలు ఇవ్వనున్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంటికి 'పీఎం ఆవాస్ యోజన' కింద రూ.72 వేలు ఇస్తుండగా ఇప్పుడు ఉపాధి హామీ, స్వచ్ఛ భారత్ నిధులు అందించనుండడంతో లబ్ధిదారులకు అదనపు ప్రయోజనం చేకూరనుంది. ఉపాధి హామీ పథకాన్ని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని అనుసంధానించిన నేపథ్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన పనుల ప్రణాళికలను ప్రధానంగా దీనిని దృష్టిలో పెట్టుకొని రూపొందిస్తారు. దీనితో ఉపాధి ప్రణాళికలు కొత్త రూపును సంతరించుకోనున్నాయి.

రేపు ఎంబీఏ, ఎంసీఏ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

కేయూ క్యాంపస్ అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కాకతీయ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లర్నింగ్ (కేయూఎస్ఎల్)లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్, కేయూఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్థులు స్పాట్ అడ్మిషన్ల కోసం అక్టోబరు 21వ తేదీన ఎస్డీఎల్‌సీఈలో సంప్రదించాలని కోరారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో సీటు రాని అభ్యర్థులు అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు. ఖాళీ సీట్ల వివరాలు కేయూ ఎస్ఎల్ నోటీసు బోర్డుపై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇతర వివరాలకు tgicet.nic.inలో చూడాలని సూచించారు. అడ్మిషన్లు టీజీఐసెట్-2025 మార్గదర్శకాలకు అనుగుణంగా కల్పిస్తామని పేర్కొన్నారు.

సీజేఐపై దాడి చేస్తే చర్యలేవి?



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

- ఇంకా కేసు ఎందుకు నమోదు చేయలేదు..?
- గవాయ్‌పై దాడికి నిరసనగా హైదరాబాద్‌లో ఆత్మగౌరవ ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

హసన్‌పర్తి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చీఫ్ జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి జరిగిన వ్యక్తిపై కేసు ఎందుకు నమోదు చేయలేదని ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కేఎల్ఎన్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ హాజరై మాట్లాడారు. దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్.గవాయ్‌పై దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదన్నారు. ఎన్నో కేసులు సుమోటాగా స్వీకరిస్తున్న పోలీసు, న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి కనిపించడం లేదా అని దుయ్యబట్టారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికి రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందన్నారు. ఈ దాడి జరిగి 12 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జి ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండేవారా? అని ప్రశ్నించారు. తక్షణమే దాడి ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలన్నారు. అలాగే ఈ ఘటనపై సుప్రీం కోర్టు జడ్జితో విచారణ జరిపించి దీని వెనక ఉన్న శక్తులను గుర్తించాలన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబరు 1న లక్షలాది మందితో చలో హైద రాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామిమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్‌మాదిగ, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతిమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజుమాదిగ, మాదిగ మహిళా జాతీయ నాయకురాలు లత మాదిగ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నేత డాక్టర్ పుల్ల శ్రీనివా స్‌మాదిగ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వెంకటరత్నంమాదిగ, ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు పుట్ట రవిమాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి కోర్ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు పాల్గొన్నారు.









ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



ట్రైసిటీస్ అపార్ట్‌మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశవరెడ్డి


కేశవరెడ్డి


ప్రభాకర్


విజయ్‌కుమార్

హనుమకొండ టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ట్రైసిటీస్ అపార్ట్‌మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశవరెడ్డి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమకొండ నక్కలగుట్టలోని ఒక అపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన అసోసియేషన్ ఎన్నికలో ఆయనతోపాటు అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నడుముల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరంగం ప్రభాకర్‌లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంకా అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మరో ఏడుగురిని, జాయింట్ సెక్రటరీలుగా తొమ్మిది మంది, కార్యవర్గ సభ్యులుగా 14 మందిని ఎన్నుకున్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అపార్ట్‌మెంట్స్ కుటుంబ సభ్యులకు కేశవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నోటికాడి బుక్క నేలపాలాయే..

- నర్సంపేట డివిజన్‌లో వర్షం
- వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మొక్కజొన్నలు
- కన్నీరు మున్నీరైన అన్నదాతలు


నర్సంపేట మార్కెట్‌లో వర్షానికి కొట్టుకుపోతున్న మొక్కజొన్నలను దగ్గరకు చేస్తున్న మహిళా రైతులు

నర్సంపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షం అన్నదాతలను నట్టేట ముంచింది. పంట నూర్పి, కోత కోసి మార్కెట్‌కు తీసుకొచ్చి అమ్ముకునే దశలో నోటికాడి బుక్క నేల పాలైనట్లుగా వర్షపు నీటిలో మొక్కజొన్న పంట కొట్టుకుపోతుంటే ఆ రైతుల వేదన అంతా ఇంతా కాదు. నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో కురిసిన అకాల భారీ వర్షానికి రైతులు ఆరబోసుకున్న మొక్కజొన్నలు తడిసిముద్దయ్యాయి. కొంత మంది రైతుల మొక్కజొన్నలు వర్షపు నీటిలో కొట్టుకుపోయాయి. ఉదయం ఎండ ఉండడంతో రైతులు మార్కెట్ ఆవరణలో మక్కలను ఆరబోసుకున్నారు. అకస్మాత్తుగా గాలిదుమారంతో కూడిన వర్షం కురవడంతో అన్నదాతలు అయోమయానికి గురయ్యారు. దీంతో మార్కెట్‌లో ఆరబోసుకున్న మక్కలు తడిసిపోయాయి. చాలా మంది రైతుల మక్కలు నీటిలో కొట్టుకు పోవడంతో తలలు పట్టుకున్నారు. టార్పాలిన్ కవర్లు కప్పే ప్రయత్నం చేసినా వరద నీటిలో పంట కొట్టుకుపోయింది. కొట్టుకుపోతున్న మక్కలను రాశులుగా చేసేందుకు, మక్కల వద్ద నిలిచిన నీటిని తొలగించేందుకు రైతులు నానా పాట్లు పడ్డారు. కొద్ది రోజుల కిందట మార్కెట్‌కు తీసుకువచ్చిన మొక్కజొన్నలను ఉదయం ఆరబోసుకొని రాత్రివేళ రాశులుగా చేసుకొని వాటిపై కవర్లు కప్పుకోవడానికి నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం, వ్యాపారులపై ఆధారపడడంతో ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు వాపోతున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి మక్క రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.


మార్కెట్‌లో తడిసిన మక్కలను ఎత్తుతున్న మహిళా రైతు



WANTED
★ Multinational Company part time/Full time work Trainnig /Support Given. Contact 8500342432
AJW-243528

HOUSES FOR SALE
★ Duplex House for Sale 140 Sq.Yards, Opp : Shyamala Gardens, TNGO's Colony, Road No: 6C & 6E. Cell.No 9949103115
AJW-243522

కళ్యాణ వేదిక
★ ఆర్యవైశ్య & అందరికీ 1ST & 2ND సంబంధాలు చూడబడును. రిజిస్ట్రేషన్ ఫీజు 2118/ మా వద్ద చాలా ప్రొఫైల్స్ కలవు. సంప్ర: RK మ్యారేజ్ కన్సల్టెన్సీ - 8332000801
AJH-003503

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
9985411677
వరంగల్
9949638376
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9949638376
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.


సహృదయ
అనాథ వృద్ధ ఆశ్రమము
ప్రశాంత్‌నగర్ కాలని, (NIT), హన్మకొండ
ఇచ్చట డెడ్‌బాడీ ఫ్రీజర్ బాక్స్ RENT కు ఇవ్వబడును.


అత్యవసర సమయంలో ఉపయోగించండి. -అనాథ వృద్ధుల ఆకలి తీర్చండి
మీ ఇంటి వద్దనే 24x7 పేషెంట్లకు ఇంటిపని, చిన్నపిల్లలకు సేవచేయుటకు పనిమనుషులను పంపించబడును.
చోటు 9701046223
ఆఫీస్ : యాకూబి 9618340429
www.sahrudayaoldagehome.org

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

దీపావళి బతుకమ్మకు వేళాయే..

- రేపటి నుంచి సీతంపేటలో వేడుకలు
- మూడు రోజుల నేతకాని కులస్థుల ప్రత్యేక పండుగ


సీతంపేటలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు (ఫైల్)

హసన్‌పర్తి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో దీపావళి బతుకమ్మ వేడుకలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నేతకాని కులస్థులు కేవలం దీపావళి అమావాస్య రోజు నుంచి మూడు రోజులపాటు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఇక్కడి ప్రజల సంప్రదాయం. మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన నేతకాని కులస్థులు మాత్రం దీపావళి పర్వదినం నుంచి మూడు రోజుల పాటు దీపావళి బతుకమ్మ పండుగను నిర్వహించుకుంటుండడం నేతకాని కులస్థుల పూర్వీకుల ఆచారంగా మారింది. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో మొదటి రోజు దీపావళి పర్వదినం రోజున కుటుంబ సమేతంగా కేదారీశ్వరస్వామి వ్రతాన్ని ఆచరించగా రెండో రోజు పురుషులు ఎద్దుల ప్రతిమలకు రకరకాల పిండి వంటలతో తయారు చేసిన నగలను అలంకరించి ఊరేగింపు అనంతరం చెరువులో నిమజ్జన చేస్తారు. మూడోరోజు మహిళలు తీరొక్కపూలను సేకరించి పేర్చిన బతుమకమ్మలతో ఊరేగింపుగా కోలాటాలతో ఊరు శివారులోని చెరువు గట్టుకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో సంబురంగా గడిపి గౌరమ్మను గంగకు చేర్చడంతో మూడు రోజుల నేతకాని కులస్థుల దీపావళి బతుకమ్మ వేడుకలు ముగుస్తాయి.

వివిధ రాష్ట్రాల నుంచి సీతంపేటకు..

సీతంపేటలో నిర్వహించే దీపావళి బతుకమ్మ వేడుకలకు వివిధ రాష్ట్రాలలో స్థిరపడిన గ్రామానికి చెందిన నేతకాని కులస్థులు వారి బంధువులు దీపావళి పర్వదినానికి ముందు రోజే సీతంపేటకు చేరుకుంటారు. సీతంపేటలో నిర్వహించే దీపావళి బతుకమ్మ వేడుకలలో పాల్గొనేందుకు నేతకాని యువత ఎంతో ఆసక్తిని చూపుతారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో యువతులు, యువకులు ఉత్సాహం చూపుతారు. దీపావళి పర్వదినం రోజున కేదారీశ్వరస్వామి వ్రతంతో ప్రారంభం కాగా, రెండో రోజు పురుషుల ప్రత్యేక కార్యక్రమమైన ఎద్దుల ప్రతిమల ఊరేగింపులో యువకుల కోలాటం ఎంతో ఆసక్తి కలిగిస్తుంది. అంతేకాకుండా ఎద్దుల ప్రతిమలను చెరువు గట్టు వద్దకు తీసుకెళ్లి వరుసైన వారితో సరసం ఆడడం ఆసక్తికరంగా ఉంటుంది. అనంతరం రకరకాల పిండివంటలతో చేసిన నగలను ఆరగించి ఎద్దుల ప్రతిమలను చెరువులో నిమజ్జనం చేసి యువకులు రంగులు చల్లుకొని సంబురంగా గడుపుతారు. మూడో రోజు మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా చెరువు గట్టు చేరుకుంటారు. ఈ ఊరేగింపులో పురుషుల కోలాటం, పాటలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. అనంతరం చెరువు గట్టు వద్ద నేతకాని కులానికి చెందిన మహిళలంతా ఒక్కచోట చేరి బతుకమ్మ చుట్టు తిరుగుతూ బతుకమ్మ ఆటపాటలతో సంబురంగా గడుపుతారు. మూడవ రోజు బతుకమ్మ వేడుకల సందర్భంగా సీతంపేట గ్రామమంతా పూల సింగిడిని తలపిస్తుంది. చివరి మూడవ రోజున బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేయడంతో నేతకాని కులస్థుల దీపావళి బతుకమ్మ వేడుకలు ముగుస్తాయి.

ప్రత్యేక నిధులు కేటాయించాలి
జనగాం శరత్‌కుమార్, సీతంపేట మాజీ సర్పంచ్

సీతంపేటలో నేతకాని కులస్తులు మూడు రోజుల పాటు నిర్వహించుకునే దీపావళి బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్యే సీడీఎఫ్ ఫండ్ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎస్సీ కమ్యూనిటీకి చెందిన నేతకాని కులస్తుల ఆత్మగౌరవాన్ని కాపాడడమే కాకుండా వారు నిర్వహించుకునే దీపావళి బతుకమ్మ వేడుకల నిర్వాహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

నేతకాని కులస్థుల ప్రత్యేకత
బండారి రజితచేరాలు, మాజీ ఎంపీటీసీ

రాష్ట్రంలో ప్రజలు తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు ఎంత ప్రాముఖ్యతను సంతరించుకుంటాయో సీతంపేటలో దీపావళి బతుకమ్మ వేడుకలకు అంత ప్రత్యేకత సంతరిచుకంది. కేవలం ఒక్క సీతంపేటలో జరుపుకునే ఈ దీపావళి బతుకమ్మ వేడుకలను ప్రపంచానికి చాటిచెప్పాలనే మా ఆరాటం. ప్రభుత్వం కూడా అందుకు పూర్తి సహాయసహకారాలు అందించాలి.

హోరాహోరీగా విశ్రాంత పోలీసుల సంఘం ఎన్నికలు

- స్వల్ప తేడాతో అధ్యక్షుడిగా సంజీవరెడ్డి విజయం

వరంగల్ క్రైం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత పోలీసుల సంఘం ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. పోలీసు పహారా మధ్య ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికల నిర్వహించారు. ఇరువర్గాలు తమ ప్యానెల్‌కు చెందిన వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రధానంగా రెండు ప్యానల్స్ మధ్య పోటీ జరగగా 320 మంది సభ్యులకు 282 మెంబర్స్ ఓటు హక్కు వినియోగించగా స్వల్ప ఓట్ల తేడాతో అధ్యక్షుడిగా రాధారపు సంజీవరెడ్డి, జనరల్ సెక్రెటరీగా శ్యాంసుందర్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రిటైర్డ్ డీఎస్పీ బుచ్చయ్య తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ అధికారులు నన్నపునేని సంజీవరావు, పలువురు రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు.

కోర్టు ఉద్యోగి సత్తార్ మృతి

జడ్జిలు, న్యాయశాఖ ఉద్యోగ సంఘాల నివాళి


సత్తార్ (ఫైల్)

వరంగల్ లీగల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా కోర్టులో పీల్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎంఏ సత్తార్ (59) ఆదివారం మృతిచెందారు. ఆయన అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆయన హనుమకొండ పాత బస్ డిపో దగ్గర నివాసం ఉంటున్న ఆయనకు భార్య, కూతురు ఉన్నారు. ఎంతో అనుకువగా, అందరితో కలివిడిగా ఉండే సత్తార్ మృతిచెందడం పట్ల సహచర ఉద్యోగులు, జడ్జిలు, పలువురు న్యాయవాదులు విచారంవ్యక్తంచేశారు. క్రమశిక్షణ, ఇతరులపట్ల మర్యాద ఆయనకు ఉన్న ప్రత్యేక ఆకర్షణగా ఉండేదని వారు గుర్తుచేసుకున్నారు. హనుమకొండ జిల్లా కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ జడ్జి నారాయణబాబు, హనుమకొండ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి విజయ్, ఇతర నాయకులు రాజేందర్, ఇబ్రహీం, ఇతర న్యాయ శాఖ ఉద్యోగులు హాజరై తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

బీసీ ఉద్యమాన్ని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తాం

- బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ వేణుగోపాల్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

బాలసముద్రం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పడిన రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న సకల జనులకు బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండలోని ఒక ప్రైవేటు విద్యా సంస్థలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బంద్‌లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలకు, బీసీ కుల సంఘాలకు, ప్రజా సంఘాలకు, వ్యాపార, వాణిజ్య వేత్తలకు, సినిమా థియేటర్స్ యజమానులకు, విద్యాసంస్థల యజమానులకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. బీసీ జేఏసీ బంద్‌లో బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని ఉద్యమాన్ని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేస్తామని అన్నారు. ఓటు మనదే, సీటు మనదే, రాజ్యాధికారం మనదే అనే నినాదంతో బీసీలందరినీ సంఘటితం చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించేందుకు జేఏసీ కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపెల్లి రఘుపతి, వైస్ చైర్మన్లు దాడి మల్లయ్య యాదవ్, బొనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభారాణి, కో ఆర్డినేటర్ గాజు యుగంధర్ యాదవ్, తంగళ్లపెల్లి రమేష్, ప్రచార కార్యదర్శి అరేగంటి నాగరాజు గౌడ్, చాగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


బస్సు ఎక్కేందుకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

కిక్కిరిసిన ఆర్టీసీ బస్టాండ్

హనుమకొండ టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి) : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్ ఆదివారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. వరుసగా మూడు రోజుల సెలవులతో ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు సొంత గ్రామాలకు తరలివెళ్తున్నారు. ఉదయం నుంచి ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడంతో ఒక్కో బస్సులో వంద మందికి పైగా ప్రయాణించి ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు వాపోయారు. హనుమకొండ నుంచి ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, ఏటూరు నాగారం వెళ్లే రూట్లలో విద్యార్థులు, మహిళలు చిన్నపిల్లలతో బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూశారు.

వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

- అధ్యక్ష, కార్యదర్శులుగా పుల్యాల కిషన్, ఊర యుగేంధర్‌రెడ్డి


నూతనంగా నియమితులైన వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు

వరంగల్ స్పోర్ట్స్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పుల్యాల కిషన్, ఊర యుగేందర్ రెడ్డి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఆదివారం హనుమకొండ భీమారంలో ఏర్పాటు చేసిన వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల పరిశీలకుడు, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి, సత్యపాల్‌రెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కార్యవర్గానికి పోటీ లేకపోవడంతో వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చీఫ్ ప్యాట్రన్‌గా గట్టు మహేష్‌బాబు, చైర్మన్‌గా మూగల కుమార్‌యాదవ్, అధ్యక్షుడిగా సీఏ పుల్యాల కిషన్, ఉపాధ్యక్షులుగా పి.అశోక్, ఎన్.రాఘవేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఊర యుగేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బి.కృష్ణమూర్తి, పి.మహేందర్, ఇ.లక్ష్మణ్, ఎం.నరేష్, కోశాధికారిగా వి.నిషాంత్, ఈసీ మెంబర్లుగా శ్రీశైలం, ఎన్. రాజు, ఎల్. సునీత్‌కుమార్, నరేష్, జే. సురేష్, శ్రీనాథ్, కోకిలలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, ఈ కమిటీ నాలుగేళ్లపాటు కొనసాగుతుందని సారంగపాణి, సత్యపాల్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు సన్మానించి, అభినందించారు. ఈ సమావేశంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, సాంబమూర్తి, ఎస్‌ఏపీఈటీలు గంగిశెట్టి మనోజ్‌కుమార్, నీలం సురేష్, వాసుదేవరావు, రజినీకాంత్, డీఎస్ఏ కోచ్ శ్రీమన్నారాయణ, సీనియర్ అథ్లెట్లు శ్యాంసుందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్‌పై దుష్ప్రచారాన్ని ఆపాలి

- కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలి
- ఓసీ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు
- రంగశాయిపేటలో ఓసీ జేఏసీ రాష్ట్ర సదస్సు


సదస్సులో అభివాదం చేస్తున్న ఓసీ సంఘాల నాయకులు

శంభునిపేట, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల్లోని పేదల కోసం పోరాడి సాధించుకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు సూచించారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఉమ్మడివరంగల్ ఓసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఓసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్ గోగు జైపాల్‌రెడ్డి అధ్యక్షతన రంగశాయిపేట బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ సమావేశానికి బ్రాహ్మణ, వెలమ, రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఆర్యవైశ్య, మార్వాడి సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. పోలాడి రామారావు, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, గోగు జైపాల్‌రెడ్డి, నడివెల్లి వెంకటేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి జరిగిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం అగ్ర వర్ణాల పేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను కల్పించిందన్నారు. అయితే ఇందులో లోపాలు ఉన్నాయని, వెంటనే ఈడబ్ల్యూఎస్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. గోగు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఓసీల్లో ఉన్న రెడ్లు కర్ణాటకలో బీసీల్లో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ తరం పోరాటం చేయకపోతే రెండు తరాల తరువాత వారు భారతదేశంలో తమకు అవకాశాలు లేకుండా చేశారని మనల్ని విమర్శిస్తారని అన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడివెల్లి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఓసీలు ఏ కులానికి, మతానికి వ్యతిరేకం కాదన్నారు. విద్య, ఉపాధి, రాజకీయాలలో ఈబీఎస్ రిజర్వేషన్‌లను సరిగ్గా వినియోగించుకోవటం లేదన్నారు. ఓసీ పేదలంతా ప్రతీ సంవత్సరం విధిగా ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. జనాభా దామాషా ప్రకారం 20 శాతం రిజర్వేషన్ల కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. లక్ష మందితో వరంగల్‌లోనే ఓసీ సింహగర్జన సభను నిర్వహించి ఓసీల బలాన్ని ప్రభుత్వానికి చూపెడుదామని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, రెడ్డి సంఘాల రాష్ట్ర కన్వీనర్ బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నర్సింహారెడ్డి, వైశ్య సంఘాల నేతలు దుబ్బ శ్రీనివాస్, తోట సురేష్, వంగ అశోక్, మాధవ్ శంకర్, వెలమ సంఘం నాయకులు ఎన్.వెంకటేశ్వర్‌రావు, పాపారావు, కమ్మ, మార్వాడీ సంఘాల నాయకులు రాయపాటి వెంకటేశ్వర్ రావు, మండడి వేణుగోపాల్, రాష్ట్ర ఓసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు కంకనాల సరోజన, జాతీయ సలహాదారు రావుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేత అనుమానాస్పద మృతి

- మొగిలిచర్ల సమీపంలో మృతదేహం
- జాగిలాలతో పోలీసుల దర్యాప్తు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



రాజు మృతదేహం, రాజు (ఫైల్)

గీసుగొండ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో బీఆర్ఎస్ నాయకుడు మృతి చెందాడు. ఈ ఘటన 15వ డివిజన్ మొగిలిచర్ల సమీపంలోగల కంచెలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... 16వ డివిజన్ గొర్రెకుంట గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ల్యాదెల్ల రాజు(లవ్‌రాజు)(45) శనివారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో పని ఉందని బయటకు ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతడి భార్య ప్రియాంక, కుటుంబీకులు రాజుకు ఫోన్ చేసినా ఎత్తలేదు. దీంతో పలు చోట్ల అతడి ఆచూకీ ప్రయత్నించారు. అయితే ఆదివారం ఉదయం మొగిలిచర్ల సమీపంలోని కెనాల్ పక్కన గల కంచెలో రాజు మృతదేహం పడి ఉంది. దీంతో కుటుంబీకులు ఘటనా స్థలానికి చేరుకొని బోరున విలపించారు. కాగా, ఘటనాస్థలాన్ని చేరుకున్న సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ కుమార్, అనిల్‌కుమార్ పోలీసు జాగిలాలను, క్లూస్ టీంను హుటాహుటిన రప్పించి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. మృతుడి ఫోన్‌కు వచ్చిన కాల్ డాటా, లోకేషన్‌లు, క్లూస్‌టీం, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా సమగ్ర విచారణ జరిపి మృతికి కారణాలను వెల్లడిస్తామని సీఐ తెలిపారు. మృతుడి భార్య ప్రియాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

మృతిపై అనుమానాలు

బీఆర్ఎస్ నాయకుడు రాజు మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజు అటువైపు ఎందుకు వెళ్లారు..? అక్కడ ఏమి జరిగింది..? వాహనం కూడా వెళ్లలేని ప్రదేశంలోకి ఒక్కడే వెళ్లారా..? అతడితో ఇంకెవరైనా వెళ్లారా..? అనే అనుమానాలు వ్యక్తవుతున్నాయి. మృతుడి శరీరంపై ఎటువంటి గాయాలు లేకపోయినప్పటికీ గొంతుభాగంలో కొంత కమిలి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కొన్నేళ్ల కిందట గుండెకు స్టంట్ పడిన రాజుకు హార్ట్‌స్ట్రోక్ వచ్చి ఉంటుందా? అని అనుమానిస్తున్నారు. వాహనంపై నుంచి వెళుతుంటే హార్ట్‌స్ట్రోక్‌తో పడిపోతే వాహనం సెంటర్ స్టాండ్ ఎలా వేసి ఉంటుందని పలు అనుమానాలు వ్యక్తవుతున్నాయి. దీనిపై పోలీసులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.


ఘటనా స్థలం వద్ద మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి, నాయకులు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన చల్లా

ఘటనా స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోపాటు మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, డీసీసీబీ డైరెక్టర్ రమేష్, నాయకులు సుంకరి శివకుమార్, గోలి రాజయ్యలు చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబాన్ని వారు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజు మృతిపై సీఐ విశ్వేశ్వర్‌తో ధర్మారెడ్డి మాట్లాడి ఆరా తీశారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY హనుమకొండ HANUMAKONDA
సోమవారం 20 అక్టోబరు 2025


హనుమకొండలో బాణాసంచా కొనుగోలు చేస్తున్న దృశ్యం



తళుకులీననున్న దివ్వెల సవ్వడి

- ఇంటింటా దీపావళి పండుగ సందడి
- లక్ష్మిపూజకు మహిళలు సన్నద్ధం
- పెద్దఎత్తున పూజా సామగ్రి కొనుగోలు
- కిటకిటలాడిన బాణసంచా మార్కెట్లు
- ఉదయం హారతులు, సాయంత్రం ధనలక్ష్మి పూజలు

నేడు దీపాల పండుగ

8


ఉర్సు మైదానంలో బాణాసంచా వెలుగుల్లో దహనమవుతున్న నరకాసురుడు

చెడుపై విజయమే నరకాసుర వధ

- మేయర్ గుండు సుధారాణి
- వైభవంగా వేడుక
- జనసంద్రమైన ఉర్సు గుట్ట కుడా ప్రాంగణం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా విన్యాసాలు



కరీమాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకయే నరకాసుర సంహారమని అని మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథులుగా మేయర్ గుండు సుధారాణి, భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకుడు శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారత దేశంలో ప్రతీ పండుగకు ఓ పురాణం ఉంటుందని, పండుగలకు తెలంగాణ ప్రాంతం ప్రత్యేకతను సంతరించుకుందని అన్నారు. పోరాట పటిమ గల దేవీ సత్యభామ స్త్రీలకు ఆదర్శమన్నారు. భద్రకాళి శేషు మాట్లాడుతూ.. మనలోని అవలక్షణాలను త్యజిస్తేనే లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సనాతన ధర్మం పరిడవిల్లుతుందని, సనాతన ధర్మాన్ని కాపాడటంలో ఎన్ని అవరోధాలు అడ్డు వచ్చిన తుదకు ధర్మానిదే విజయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మమార్గాన్ని అనుసరించాలని అన్నారు. అప్పుడే లోకకల్యాణం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా రిమోట్‌తో నరకాసుర వధను ప్రారంభించారు. అంతకు ముందు వేడుకల్లో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ కృష్ణ సత్యభామ వేషాధారణలో కళాకారులను ఊరేగింపుగా వేదికకు తీసుకొచ్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలి వచ్చిన ప్రజలతో ఉర్సు గుట్ట కుడా మైదానం కిక్కిరిసిపోయింది. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నరకాసుర వధ ఘట్టం, ప్రత్యేక బాణాసంచా వెలుగులు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేడుకల నిర్వహణకు సహకరించిన దాతలను ముఖ్య అతిథులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు పోషా పద్మస్వామి, భోగి సువర్ణ సురేష్, పల్లం పద్మ, నరకాసుర వధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



































ఆశ్రమాల్లో దీపావళి వేడుకలు


బాణసంచా కాల్చుతున్న పిల్లలు

బాలసముద్రం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.అనితారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని స్వధార్ మహిళా ఆశ్రమం, అనాథ పిల్లల ఆశ్రమం, స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దీపావళి పండుగ సంబరాలు నిర్వహించారు. పిల్లలతో టపాసులు కాల్పించి అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇంకా కరుకాల అర్పికారెడ్డి శైలజ, ప్రసన్నకుమార్, సుచరిత తదితరులు పాల్గొన్నారు.


వేయిస్తంభాల గుడిలో స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న పూజారులు

వేయి స్తంభాల గుడిలో మాస కల్యాణోత్సవం

హనుమకొండ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): చారిత్రక వేయిస్తంభాల గుడిలో ఆశ్వయుజ బహుళ చతుర్థశి మాసశివరాత్రిని పురస్కరించుకొని రుద్రేశ్వరీ రుద్రేశ్వర స్వామి వార్లకు మాస కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గణపతి పూజ, పుణ్యాహ వాచనం, మండపారాధన, కలశస్థాపన, అనంతరం కళ్యాణ క్రతువును నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం రుద్రేశ్వరునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈవో డి.అనిల్ కుమార్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూశారు. వైదిక కార్యక్రమాలను ఆలయ వేదపండితులు అవధాని గంగు మణికంఠ శర్మ, పెండ్యాల సందీప్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ పర్యవేక్షించారు.

నిబంధనలకు విరుద్ధంగా టపాసుల దుకాణాలు

- ఇళ్ల మధ్యలోనే విక్రయాలు..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు
- మామూళ్ల మత్తులో అధికారులు

హనుమకొండ టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం సమీపిస్తున్న తరుణంలో హనుమకొండ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారు. తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టక పోవడంతో అధికారుల తీరుపై నగర ప్రజలు పలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీపావళి పర్వదినానికి టపాసులు ప్రతీ ఏటా హనుమకొండ బాలసముద్రంలోని హయాగ్రీవచారి గ్రౌండ్‌లో కుడా అధికారుల నుంచి అనుమతి తీసుకొని టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది దుకాణాలకు కుడా అధికారులు 120 షాపులకు అనుమతి ఇవ్వగా, అదనంగా మరో 10 షాపులకు పైగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఫైర్ సేఫ్టీ, పోలీస్, రెవెన్యూ అధికారుల అనుమతులతో విక్రయాలను జరుపుతున్నారు.

కాగా, ఆదివారం 19 నుంచి 22వతేదీ వరకు అనుమతులు ఇవ్వడంతో శనివారం నుంచి కొంత మంది టపాసుల విక్రయాలు కొనసాగించారు. ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా టపాసుల దుకాణాల వద్ద ఇసుక బస్తాలు, నీటి బకెట్లు, నో స్మోకింగ్ బోర్డులు ఏర్పాటు చేయకుండానే విక్రయా లు జరుపుతున్నారు. ఒక్కో షాపులో వంద కిలోలలోపు టపాసులు విక్రయించాల్సి ఉండగా, పెద్ద మొత్తంలో టపాసులు నిల్వ చేసి విక్రయాలు జరుపుతున్నారు. అధికారులు టపాసుల నిర్వాహకుల వద్ద నుంచి మామూళ్లు తీసుకొని పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు? అంటూ స్థానికులు వాపోతున్నారు. జనావాసాలకు సుమారు 50 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సుబేదారి పరిధిలో కొంత మంది ఇళ్ల మధ్యలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేశారని, వీరికి పోలీసుల సహకారంతో విక్రయాలు జరుపు తున్నారని కొందరు చర్చించుకుంటున్నారు. నిబంధ నలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న టపాసుల లైసెన్స్ లను రద్దు చేసి ప్రజలకు హాని జరుగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


హయాగ్రీవచారి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు



ఘనంగా నరకాసుర వధ

» భాజాభజంత్రీలతో ఊరేగింపు » కార్యక్రమానికి తరలి వచ్చిన గాంధీనగర్ వాసులు


ఊరేగింపులో కృష్ణుడు, సత్యభామ వేషధారణలో చిన్నారులు


నరకాసుర ప్రతిమకు నిప్పు అంటిస్తున్న దృశ్యం


వడ్డెపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని వివిధ డివిజన్లలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నరకాసుర వధ కార్యక్రమాన్ని ఆదివారం ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. హనుమకొండ 57వ డివిజన్ గాంధీనగర్‌లో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సట్ల సత్తయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మాడిశెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో సాయంత్రం చిన్నారులను శ్రీకృష్ణ, సత్యభామ వేషధారణలో భాజా భజంత్రీలతో గాంధీ నగర్‌లో ఊరేగింపు నిర్వహించారు. శ్రీకృష్ణ, సత్యభామ వేషదారణలో ఉన్న చిన్నారులకు మహిళలు ఎదురేగి మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన నరకాసుర ప్రతిమను దహనం చేశారు. కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్‌రెడ్డి విశిష్ట అతిథిగా హాజరు కాగా కాలనీ ప్రముఖులు మూగల కుమార్ యాదవ్, జనార్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సుభాష్, వెంకటరమణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. 56వ డివిజన్‌లోని మహాలక్ష్మి దేవాలయం వద్ద, హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో ఏర్పాటు చేసిన నరకాసుర ప్రతిమలను నిర్వాహకులు దహనం చేశారు. టపాసుల మోతతో హనుమకొండలోని వివిధ కాలనీలు మార్మోగాయి.

ఏకశిల పార్కులో అభివృద్ధి పనులు షురూ

హనుమకొండ టౌన్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) రూ.5లక్షల నిధులతో అభివృద్ధి పనులను ఏకశిల పార్కు వాకర్స్ అసోసియేషన్ వంగ రాజిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. పార్కులో తూర్పు వైపు ఐరన్ గేట్, యోగా షెడ్, జిమ్‌లో కంకర, పిల్లల ఆట స్థలంలో ఇసుక, ఆర్చ్ వద్ద ఎర్రమట్టి, మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు కృషి చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వాకర్ అసోసియేషన్ కమిటీ తరఫున రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ పచ్చిమట్ల ఎల్లగౌడ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చాడా దశరథ రామిరెడ్డి, సెక్రటరీ వడాల సోమయ్య, సభ్యులు చెన్నం రవీందర్‌రెడ్డి, మునలి సురేష్‌రెడ్డి, కమలాకర్, కాంట్రాక్టర్ పి చంద్రమోహన్ పాల్గొన్నారు.


ఏకశిల పార్క్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు





బ్రాహ్మణ సేవా సంఘం తెలంగాణ కన్వీనర్‌గా మల్లికార్జునశాస్త్రి



కాజీపేట, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): అఖిల భారతీయ బ్రాహ్మణ సేవాసంఘం తెలంగాణ కన్వీనర్‌గా కాజీపేట విష్ణుపురికి చెందిన ఐనవోలు మల్లికార్జునశాస్త్రి నియమిస్తూ ఆదివారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు యల్. మురళీధర్ దేశ్‌పాండే ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో అఖిల భారతీయ బ్రాహ్మణ సేవాసంఘాన్ని విస్తరించి శాశ్వత కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

'విద్యార్థుల జీవితాలతో సీఎం చెలగాటం'

కేయూ క్యాంపస్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి చెలగాటం ఆడుతున్నారని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ ధ్వజమెత్తారు. ఆదివారం హనుమకొండ ఇందిరానగర్‌లోని ఎస్సీ హాస్టల్‌లో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు రూ.8వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రేణుకుంట్ల పవన్‌కుమార్, రాంప్రసాద్, జోషి, నిఖిల్, చరణ్, నాగరాజు, లడ్డూ, శ్రీనాథ్, అన్నమయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి


విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు

వడ్డెపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): విశ్వ బ్రాహ్మణులు స్వయం కృషితో ఎదిగి విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో రాణించి ప్రతిభను చాటాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రోడ్డులోని కేఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అభ్యుదయ సంఘం (వోపాస్) ఆధ్వర్యంలో ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విశ్వబ్రాహ్మణ పేద విద్యార్థులకు నగదుతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం వోపాస్ అధ్యక్షుడు సిద్దోజు విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి విద్య దోహద పడుతుందని అన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదని అంకితభావంతో కష్టపడి చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వోపాస్ ప్రచార కార్యదర్శి శ్రీరామోజు రాజ్‌కుమార్, వోపాస్ జిల్లా నాయకులు దాసోజు గోవర్ధన రాజు, పెండోట శ్రీనివాస్, డాక్టర్ కాగితపు సురేందర్, ఎర్రోజు భిక్షపతి, సిద్దోజు రాంబ్రహ్మం, సిద్దోజు ఓంబ్రహ్మం, పి.సదానందచారి, కన్నెకంటి వెంకటరమణ, పిన్నోజు సురేష్‌బాబు, వలబోజు కేశవరావు, డాక్టర్ పూర్ణచందర్, నర్సింహాచారి, శ్రీధర్, దేవేందర్‌తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తళుకులీననున్న దివ్వెల సవ్వడి

- నేడు దీపాల పండుగ
- లక్ష్మీపూజకు సన్నద్ధం
- పెద్దఎత్తున పూజా సామగ్రి కొనుగోలు

హనుమకొండ కల్చరల్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం జరపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. సోమవారం జరగనున్న దీపావళి ఇంటింటా సందడిని నింపనుంది. లక్ష్మీపూజలతో కళకళలాడనున్నది. అందరి ఇళ్లలో ఆదివారం నుంచే హడావుడి మొదలైంది. ఇళ్లను అందంగా అలంకరించే పనిలో నిమగ్నమయ్యారు. దీపావళి పండు రోజు లక్ష్మీపూజ, కేదారేశ్వర వ్రతం జరుపుకునేందుకు పూజా సామగ్రిని కొనుగోలు చేయడానికి వచ్చిన వారితో మార్కెట్లు, ప్రధాన కూడళ్లు కిటకిటలాడుతూ కనిపించాయి. హనుమకొండ చౌరస్తా, టైలర్‌స్ట్రీట్, కుమార్‌పల్లి మార్కెట్, విజయ టాకీస్ రోడ్డు తదితర ప్రాంతాలు జనసమ్మర్ధంగా మారాయి.

నేడే దీపావళి

దీపావళి ఎప్పుడు జరుపుకోవాలనే విషయంలో తొలుత కొంత అయోమయం ఏర్పడినా అందరూ సోమవారమే జరుపుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర ఆశ్వయుజమాస బహుళ అమావాస్య సోమవారం మధ్యాహ్నం 2.39 గంటలకు అమావాస్య ప్రారంభమై మరునాడు మంగళవారం (21న) సాయత్రం 4.04 గంటల వరకు ఉంటుందని, కనుక సోమవారం సాయంత్రం 5.30 గంటల నుంచి దీపావళి, ధనలక్ష్మి పూజలు నిర్వహించుకోవడం శుభప్రదమని వేదపండితులు చెబుతున్నారు.

దీపావళి అంటే..

అత్యంత ముఖ్యమైన, పవిత్రమైన పండుగల్లో దీపావళి ఒకటి. చీకటిమయమైన జీవితాల్లో వెలుగులు నింపే పండుగ దీపావళి. పరబ్రహ్మస్వరూపమైన జ్యోతి సర్వతమమును హరింప చేస్తుంది. జీవితాల్లో వెలుగలనింపి సర్వసుఖాలు కలుగజేస్తుంది. ఆ దీపాల సమూహమే ఈ దీపావళి. దీపావళి రోజు శైవులు కేదారేశ్వర వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వ్యాపారస్తులు ఈ రోజుననే ధనలక్ష్మి పూజ చేసి వ్యాపారాన్ని పునఃప్రారంభిస్తారు. అల్లుళ్లతో కొత్త దుస్తులు, మరదళ్ల సరదాలతో తీపి వంటలతో హాయిగా గడిపే రోజు ఇది. కొన్నిచోట్ల నరకాసురుడి బొమ్మల్ని బాణసంచాతో దహనం చేస్తారు. మనలోని అసురత్వాన్ని దహింప చేసుకోవాలన్నదే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం.

ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నిండాలి

- ఎంపీ కడియం కావ్య

ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆకాంక్షించారు. చెడుపై మం చి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలు, సిరులను కురిపించాలని ఎంపీ ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని ఎంపీ కోరారు.

బహిరంగ ప్రకటన

All that the house with open place admeasuring to an extent of 288.55 Sq. yards (OR) 241.25 Sq. Meters, ACC Plinth area 501-20 Sq.feets, bearing GP H.No. 1-45/2, (Assessment No. 299) Situated at KAMMATIPETA (GP), YELAIR (Revenue Village) and (Mandal) Hanumakonda (District), within the Minor Grampanchayath Kammaripeta Limits Under the Jurisdiction of Sub District Bheemadevarapally (2001) and Registration District Warangal bounded by: BOUNDARIES: NORTH: Open place of Malothu Ramesh, SOUTH: House of Lavudya Raju, EAST: CC Road, WEST: House of Lavudya Shanthamma

ఇట్లు సం/- తునికి శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్
ఇ.నెం. 2-10-119,
హనుమాన్ సంతోషిమాత గుడి దగ్గర, జ్యోతినగర్,
కరీంనగర్, సెల్ : 9440070078



వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయరూ ?

ఇబ్బందులు పడుతున్న వాకర్స్

వడ్డెపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య పరిరక్షణ నడక నిత్యాకృత్యమయ్యింది. మరి కొంత మంది ఓపెన్ జిమ్, స్విమ్మింగ్‌ను అలవర్చుకున్నారు. శివారు కాలనీల ప్రాంతాల్లో నడవడానికి పార్కులు లేక, చెరువు కట్టలపై వాకింగ్ ట్రాక్స్ లేక అవస్థలు పడుతున్నారు. హనుమకొండ 56వ డివిజన్ గోపాల్‌పూర్‌లోని చెరువు కట్టలపై వాకింగ్ ట్రాక్స్ లేక ఎత్తుపల్లాల కట్టలపై వాకర్స్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.


వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాల్సిన గోపాల్‌పూర్‌లోని అరకల సాయి కుంట దారి

అరకలసాయికుంట ట్రాక్‌కు అనువు

56వ డివిజన్ గోపాల్‌పూర్ శివారులోని అరకల సాయి కుంట ప్రాంతంలో నిత్యం వాక ర్స్ నడుస్తుంటారు. చెరువు కట్టపై పచ్చని చెట్లతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం అనువుగా ఉంటుంది. కాని కట్టపైన వాకింగ్ ట్రాక్ లేక గుంతలమయమైన నేలపైనే నడవాల్సి వస్తుందని పలువురు వాకర్స్ అంటున్నారు. గోపాల్‌పూర్ ఊర చెరువు కట్టపై సైతం ఆరోగ్య పరిరక్షణ కోసం నిత్యం వాకర్స్ నడుస్తుంటారు. ఈ రెండు చెరువు కట్టలపైన వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేసి ఇరువైపుల నీడనిచ్చే మొక్కలతో పాటు లైటిం గ్ సిస్టం ఏర్పాటు చేయాలని పలువురు వాకర్స్ కోరుతున్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి కూర్చోవడానికి బల్లలు వేయడంతో పాటు బోరు పంపులు ఏర్పాటు చేయాల్సి ఉంది.





ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం
సోమవారం • 20 అక్టోబరు 2025



బాణసంచా ప్రమాదకరం

బాణాసంచా ఎంతటి వినోదాన్ని అందిస్తుందో, అప్రమత్తంగా ఉండకపోతే అంతే హానికరం అవుతుంది. మరీ ముఖ్యంగా వాటి నుంచి వెలువడే పొగల్లో విషపూరిత రసాయనాలుంటాయి కాబట్టి వీటిని కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి. అవేంటంటే...

టపాసుల తయారీలో సల్ఫర్ (గంధకం), కార్బన్ వాడతారు. వీటి వల్లే టపాసులు పెద్ద పెద్ద వెలుగులను వెదజల్లుతాయి. అలాగే బాణాసంచా తయారీలో ఆర్సెనిక్, మాంగనీస్, సోడియం ఆక్సలేట్, అల్యూమినియం, ఐరన్ డస్ట్ పౌడర్, పొటాషియం, బేరియం నైట్రేట్ మొదలైన ఎన్నో రసాయనాలను వాడడం వల్ల టపాసులు కాల్చినప్పుడు దట్టమైన పొగలు అలముకుంటాయి. ఈ పొగల్లో సల్ఫర్ డయాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్...మొదలైన విష వాయువులు ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి హానికరం కాబట్టి ఇవిగో ఇలాంటి రక్షణ చర్యలు పాటించాలి.

- ముక్కుకీ, నోటికీ కాటన్ స్కార్ఫ్ చుట్టుకోవాలి.
- రంగుల పొగలు వెదజల్లే టపాసులు మరింత ప్రమాదకరమైనవి. వాటిని కాల్చకపోవటమే మంచిది.
- చైనా తయారీ టపాసులు కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషవాయువులను విడుదల చేస్తాయి. వాటికి బదులుగా దేశీయ టపాసులనే ఎంచుకోవాలి
- తక్కువ పొగ వెదజల్లే టపాసులకు పరిమితమవటం మేలు
- టపాసులు కాలేటప్పుడు వాటి మీదకు వంగి చూడకూడదు
- మూసి ఉన్న ప్రదేశాల్లో కాకుండా వాకిట్లో లేదా మేడ పైన, ఆట స్థలాల్లో టపాసులు కాల్చటం ఉత్తమం
- ఇంట్లోకి పొగ వెళ్లకుండా తలుపులు మూసి ఉంచాలి
- టపాసులు కాల్చిన మరునాడు ఉదయాన్నే వాకింగ్ చేయటం మానుకోవాలి. ఆ సమయంలో వాతావరణంలో కాలుష్యాల పరిమాణం ఎక్కువగా ఉంటుంది
- ఎక్కువ పొగను వెదజల్లే చిచ్చుబుడ్లు, మతాబులు, భూచక్రాలు లాంటి టపాసులను కాల్చకపోవడమే ఉత్తమం
- మరీ ముఖ్యంగా ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలున్నవాళ్లు టపాసులకు దూరంగా ఉండాలి
- అపార్ట్‌మెంట్లలో ఉండేవాళ్లు బాల్కనీల్లో కాకుండా కిందకి దిగి వచ్చి, అపార్ట్‌మెంట్ ఆవరణలో టపాసులు పేల్చాలి.

దీపావళి పండుగ రోజున పూజ సామాగ్రి కొత్తగా తళతళలాడాలని మహిళలంతా ఆరాటపడుతూ ఉంటారు. ముఖ్యంగా దీపపు కుందులు, మట్టి ప్రమిదల విషయంలో అస్సలు రాజీ పడరు. ఎక్కువగా శ్రమపడకుండా చిటికెలో వాటిని మెరిపించే చిట్కాలు ఇవిగో...

పండక్కి కొత్తగా...



వెండి కుందుల కోసం...



- వెండి కుందుల మీద తెల్లని టూత్‌పేస్ట్ రాసి లేదా టూత్‌పౌడర్ చల్లి పది నిమిషాలు అలాగే ఉంచాలి. ఆపైన చేతి రుమాలుతో గట్టిగా తుడిచేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. మెత్తటి స్క్రబ్బర్ మీద టమాటా కెచప్ వేసి దానితో మెల్లగా తోమినా వెండి కుందులు మెరిసిపోతాయి.
- వెడల్పాటి గిన్నెలో ఒక గ్లాసు వేడినీళ్లు పోసి, అందులో నాలుగు చెంచాల వెనిగర్, రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి బాగా కలపాలి. అందులో వెండి కుందులు ఉంచి అరగంటసేపు నాననివ్వాలి. తరువాత లిక్విడ్ డిటర్జెంట్‌తో రుద్ది కడిగితే జిడ్డు, మురికి తొలగిపోయి వెండి దీపాలు కొత్తవాటిలా మారతాయి.
- చిన్న గిన్నెలో రెండు చెంచాల డిటర్జెంట్ పౌడర్ వేసి నీళ్లు చిలకరిస్తూ పేస్టులా చేయాలి. ఈ పేస్టుని వెండి కుందులకు పట్టించాలి. పావుగంట తరువాత పాత టూత్‌బ్రష్‌తో తోమి మంచినీళ్లతో కడిగితే సరిపోతుంది.

ఇత్తడి కుందుల కోసం...

- చిన్న గిన్నెలో నాలుగైదు చింతపండు రెమ్మలను తీసుకుని వాటిమీద కొద్దిగా నీళ్లు చిలకరించి అయిదు నిమిషాలు ఉంచితే అవి మెత్తపడతాయి. వాటితో తోమితే ఇత్తడి కుందులు బంగారంలా మెరుస్తాయి. కుందులు జిడ్డుగా అనిపిస్తే వాటిమీద కొద్దిగా డిటర్జెంట్ పౌడర్ చల్లి చేత్తో రుద్ది కడిగితే సమస్య తీరుతుంది.
- వాడేసిన నిమ్మచెక్కతో కొద్దిగా ఉప్పు అద్ది తోమినా ఇత్తడి కుందులు కొత్తవాటిలా మెరుస్తాయి.

మట్టి ప్రమిదల కోసం...



- వెడల్పాటి గిన్నెలో సగానికిపైగా నీళ్లు పోయాలి. అందులో నాలుగు చెంచాల నిమ్మరసం, రెండు చెంచాల రాళ్ల ఉప్పు, ఒక చెంచా డిష్ వాషింగ్ లిక్విడ్ వేసి బాగా కలపాలి. తరువాత ఈ నీళ్లలో మట్టి ప్రమిదలను ఉంచి అరగంటసేపు నాననివ్వాలి. ఆపైన స్క్రబ్బర్‌తో రుద్ది కడిగితే జిడ్డు, మరకలు వదిలిపోయి ప్రమిదలు కొత్తగా కనిపిస్తాయి.
- చిన్న గిన్నెలో నాలుగు చెంచాల డిటర్జెంట్ పౌడర్, ఒక చెంచా వెనిగర్ వేసి బాగా కలిపి పేస్టులా చేయాలి. ఈ మిశ్రమాన్ని ప్రమిదలకు పట్టించి అరగంట తరువాత బ్రష్‌తో రుద్ది కడిగితే మంచి ఫలితం కనిపిస్తుంది.

ప్రమిదలు తయారుచేద్దాం రండి



దీపావళి పండుగ వస్తుందనగానే మహిళలంతా ప్రమిదలమీదే ఎక్కువగా దృష్టి పెడుతుంటారు. పూజ కోసం మట్టి ప్రమిదలను, ఇంటి అలంకరణకు రకరకాల దివ్వెలను కొనుగోలు చేస్తుంటారు. ప్రమిదలను కొని తెచ్చుకునేకన్నా పిల్లలతో కలిసి స్వయంగా తయారు చేసుకుంటే ఆ ఆనందం రెట్టింపవుతుంది. మరి ఇంకెందుకు ఆలస్యం! ఇంట్లోనే ప్రమిదలను తయారుచేద్దాం రండి..!





ఏం కావాలంటే...

- గోధుమ పిండి- అర కప్పు, నీళ్లు- తగినన్ని, నూనె- పావు కప్పు, ఒత్తులు- మూడు, జిగురు- ఒక బాటిల్, పెయింటింగ్ బ్రష్, చిన్న అద్దాలు, పూసలు, మెరిసే రాళ్లు, రంగులు- ఎరుపు, పసుపు, ఆకుపచ్చ

ఇలా తయారుచేయాలి...

- వెడల్పాటి గిన్నెలో గోధుమ పిండిని తీసుకుని నీళ్లు చిలకరిస్తూ చపాతీ పిండిలా గట్టిగా కలపాలి. ఆపైన మూతపెట్టి పావుగంటసేపు నాననివ్వాలి. తరువాత కొద్దికొద్దిగా పిండిని తీసుకుంటూ చిన్న ఉండల్లా చేయాలి. ఒక్కో ఉండ మధ్యలో బొటనవేలితో నొక్కి చేత్తో ప్రమిద ఆకారం వచ్చేలా చేయాలి. ప్రమిదకు ఒక వైపున ఒత్తి వేయడానికి వీలుగా నొక్కు పెట్టాలి.
- ఇలా తయారుచేసుకున్న ప్రమిదలను బేకింగ్ ట్రేలో అమర్చాలి. ఓవెన్‌ను 200 డిగ్రీల వద్ద ప్రీ హీట్ చేయాలి. తరువాత అందులో ప్రమిదల ట్రే పెట్టి పావుగంటసేపు బేక్ చేసి బయటికి తీయాలి.
- ప్రమిదలు పూర్తిగా చల్లారిన తరువాత వాటికి బ్రష్ సహాయంతో రంగులు వేసి ఆరబెట్టాలి.
- ఎరుపు రంగు వేసిన ప్రమిదలపై తెల్లగా మెరిసే రాళ్లు, పసుపు రంగు పూసలు అంటించాలి. పసుపు రంగు వేసిన ప్రమిదలపై ఆకుపచ్చని రంగుతో పూల కొమ్మల డిజైన్ వేసి ఎర్రటి రాళ్లు అంటించాలి. ఆకుపచ్చ రంగు వేసిన ప్రమిదలపై పసుపు రంగుతో మామిడి పిందెల డిజైన్ వేసి తెల్లటి రాళ్లు అంటిస్తే బాగుంటుంది.
- రంగు రంగుల ప్రమిదల్లో నూనె పోసి ఒత్తులు వేసి వెలిగించి ఇల్లంతా అలంకరిస్తే శోభాయమానంగా కనిపిస్తుంది.

అడవికి ఆత్మబంధువు

నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన ఆమె చదువు కోసం ఎన్నో కష్టాలు పడ్డారు. అభ్యంతరాలను, అవహేళనలను తట్టుకున్నారు. చెల్లెళ్లను ప్రయోజకుల్ని చేశారు. అటవీశాఖ అధికారిగా నల్లమల ప్రాంతంలో అక్రమార్కులకు సింహస్వప్నమైన భాగ్యమ్మ... "వన్యప్రాణులు, వృక్షాల సంరక్షణ కేవలం వృత్తికాదు... నా ఆరో ప్రాణం" అని చెబుతున్నారు.

అడవితో భాగ్యమ్మ అనుబంధం బాల్యంలోనే మొదలయింది. ఆమెది మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన దళిత కుటుంబం. భాగ్యమ్మ తండ్రి నరసింహ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటించే పని చేసేవారు. తమ పెద్ద కుమార్తె భాగ్యమ్మను, మరో ముగ్గురు కుమార్తెలను బాగా చదివించాలని తల్లిదండ్రులు భావించారు. కానీ ఆడపిల్లలు ఉన్నత విద్యావంతులైతే సంబంధాలు రావడం కష్టం అని తోటి కులస్తులు అభ్యంతరపెడితే, వీరికి పెద్ద చదువులెందుకని గ్రామస్తులు అవహేళన చేశారు. అయినా భాగ్యమ్మ పట్టుదలతో చదివేవారు.



అయితే తండ్రి మరణించడంతో... భాగ్యమ్మపైన, ఆమె తల్లి వెంకటమ్మపైన కుటుంబ బాధ్యతలు పడ్డాయి. వెంకటమ్మ కూలీ నాలీ చేసి పిల్లల్ని పోషించేవారు. "ఆ సమయంలో... కొండారెడ్డిపల్లి పాఠశాలలో టీచర్‌గా పని చేసిన గోపాల్ రెడ్డి నాకు మనోస్థైర్యాన్ని కల్పించారు. నేను ప్రయోజకురాలిని కావాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆశించారు" అని చెప్పారు భాగ్యమ్మ. ఆమె స్వగ్రామంలో పదో తరగతి, మహబూబ్‌నగర్‌లో ఇంటర్మీడియెట్, డిగ్రీ, బీఈడీ చదివారు. రాజేంద్రనగర్‌లో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారు. తనకు ఇష్టమైన నల్లమల ప్రాంతంలోనే ఉద్యోగం చేయాలనేది ఆమె కోరిక. ఆ క్రమంలో... 2008లో అచ్చెంపేట ఫారెస్ట్ డివిజన్‌లో బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు.

భయపడేది లేదు...

"నేను పుట్టిన కొండ్రావుపల్లి గ్రామం... కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభం కాకముందు గుక్కెడు నీళ్లకు అలమటించిన ప్రాంతం. నిరుపేదలైన మా తల్లిదండ్రులు ఎన్నో కష్టాలుపడ్డారు. మేం నలుగురం ఆడపిల్లలం. నాన్న మరణించడం, ఎవరినుంచీ సహాయం లభించకపోవడం మాలో కసిని పెంచింది. 'ఆడపిల్లలు ఏం చెయ్యగలుగుతారు?' అని ప్రశ్నించినవారికి మా గెలుపుతో సమాధానం ఇవ్వాలనుకున్నాను" అని చెప్పారు భాగ్యమ్మ. తల్లి సహకారంతో తన చెల్లెళ్లను ఆమె ప్రయోజకుల్ని చేశారు.

ఒక సోదరి పార్వతి మూసాపేట మండలంలో పంచాయతీ కార్యదర్శిగా, మరో సోదరి నాగర్‌కర్నూల్‌లో ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. ఇంకో సోదరి పద్మ పాలిటెక్నిక్ చేస్తోంది. జీవితంలో ఎదురైన సమస్యలను ఆత్మస్థైర్యంతో అధిగమించిన భాగ్యమ్మ... నల్లమల అటవీ ప్రాంతాన్ని, అందులో ఉన్న చెట్లను, వన్యప్రాణులను సంరక్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్నేళ్ల క్రితం సెక్షన్ అధికారిగా పదోన్నతి పొందిన ఆమె... 74 హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని ఆక్రమణల చెర విడిపించి, చెట్లు నాటించారు. మాచారం ప్రాంతంలో... వన్యప్రాణులకోసం 90 హెక్టార్లలో ఫల వృక్షాల పెంపకానికి కృషి చేశారు. రంగాపురం నుంచి రుసుల్‌చెరువు వరకు.. 30కిలో మీటర్ల రహదారి నిర్మాణానికి ఎదురైన అవాంతరాలను అధిగమించడంలో కీలకపాత్ర పోషించారు.



వన్యప్రాణులను చంపినవారి మీద 20కి పైగా కేసులు నమోదు చేశారు. ఆమె నల్లమలలో ఉంటే తమ ఆటలు సాగవనే ఆలోచనతో... కొందరు అనేక అవాంతరాలు కలిగించారు. డిప్యుటేషన్ల పేరిట ఇబ్బందులు పెట్టారు. "అలాంటి వాటికి నేను భయపడను. చెట్లకు, జంతువులకు హాని కలిగించేవారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తాను. ఎందుకంటే అవి నా ఆత్మబంధువులు" అంటున్నారు భాగ్యమ్మ

• మహమ్మద్ అబ్దుల్లాఖాన్

వర్షంలో తడుస్తున్నారా

ఒక్కోసారి అనుకోకుండా వర్షంలో తడుస్తూ ఉంటాం. కానీ కొంతమంది మాత్రం ఇష్టంగా వర్షంలో తడుస్తూ ఆనందిస్తుంటారు. ఇలా వర్షంలో తడవడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

- వర్షపు నీరు శుభ్రంగా ఉండదు. అందులో దుమ్ము, హానికారక బ్యాక్టీరియాలు, రసాయనాలు కలిసే అవకాశం ఉంటుంది. ఇలాంటి వర్షపు నీటిలో తడవడం వల్ల చర్మం మీద అలెర్జీ, దురద, దద్దుర్లు లాంటివి రావచ్చు. కుదుళ్లు బలహీనమై శిరోజాలు రాలిపోవచ్చు. సున్నితమైన చర్మం ఉన్నవారు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎక్కువసేపు వర్షంలో తడిస్తే.. కళ్లు ఎర్రబడడం, మండడం, వాయడం, దురద, గరగరలాడడం, నీళ్లు కారడం లాంటి సమస్యలు ఏర్పడవచ్చు.
- వర్షంలో తడుస్తున్నప్పుడు శరీర ఉష్ణోగ్రత క్రమంగా తగ్గుతూ ఉంటుంది. దీంతో జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి లాంటివి రావడమే కాకుండా శ్వాసకోశ సమస్యలు తలెత్తవచ్చు. మిరియాల పొడి కలిపిన వేడి పాలు లేదా ఏదైనా సూప్ తాగితే శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధమవుతుంది. వీలైనంతవరకూ వృద్ధులు, చిన్నపిల్లలు వర్షంలో తడవకపోవడమే మంచిది.
- వర్షంలో తడిసినప్పుడు ఎక్కువసేపు తడి దుస్తులతో ఉంటే శరీరంపై హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో చర్మ వ్యాధులు, శరీరం నుంచి దుర్వాసన లాంటి సమస్యలు రావచ్చు. ఇంటికి రాగానే గోరువెచ్చని నీటితో తలస్నానం చేసి పొడి దుస్తులు ధరించాలి. శిరోజాలను పలుచని తువాలు సహాయంతో తడి లేకుండా తుడుచుకోవాలి. లేదంటే తలలో చుండ్రు ఏర్పడుతుంది.
- ఆర్థరైటిస్, మోకాళ్ల నొప్పులు, అరికాలి మంటలు ఉన్నవాళ్లు వర్షంలో తడిస్తే సమస్యలు మరింత పెరుగుతాయి. కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.



అదనపు కొవ్వు తగ్గేదెలా?

మహిళలు సాధారణంగా పొత్తి కడుపు, చేతులు, తుంటి భాగాల్లో చేరే అదనపు కొవ్వుతో ఇబ్బంది పడుతూ ఉంటారు. హార్మోన్ల అసమతౌల్యం, పరిమితికి మించి బరువు పెరగడమే దీనికి ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఆహార నియమాలు పాటిస్తూ, వర్కవుట్స్ చేస్తూ, చిన్న చిట్కాలతో అదనపు కొవ్వును ఎలా కరిగించుకోవాలో తెలుసుకుందాం...

- రాత్రిపూట సరిగా నిద్రపోకపోవడం వల్ల పొత్తికడుపు భాగంలో కొవ్వు పేరుకుంటుంది. రోజుకు కనీసం ఎనిమిది గంటలపాటు హాయిగా పడుకుంటే ఒత్తిడి తగ్గి సమస్య తీరుతుంది. స్వీట్లు, కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తీసుకోకూడదు. తాజా పండ్లు, పెరుగు, డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలి. దీంతోపాటు రోజూ పదివేల అడుగులు వేస్తూ ఉంటే మంచి ఫలితం కనిపిస్తుంది.
- నూనె పదార్థాలు, జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం వల్ల భుజాలు, చేతుల్లో విపరీతంగా కొవ్వు చేరుతుంది. కేకులు, పేస్ట్రీలు, ప్రాసెస్ చేసిన పదార్థాలను తినడం పూర్తిగా మానేస్తే చేతుల్లోని కొవ్వు కరిగిపోతుంది. ప్రొటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలి. రోజుకు రెండు గుడ్లు తినడం శ్రేయస్కరం. చేతులను తరచూ కదిలిస్తూ ఉండాలి. ఆర్మ్ సర్కిల్స్, షాడో బాక్సింగ్, వాల్ పుషప్స్, బైసెప్ కర్ల్స్ లాంటి తేలికైన వర్కవుట్స్ చేస్తూ ఉంటే అదనపు కొవ్వు కరిగి చేతులు సన్నగా, అందంగా మారతాయి.
- రోజూ రన్నింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, బ్రిస్క్ వాకింగ్ చేస్తూ ఉంటే తుంటి భాగంలో పేరుకున్న కొవ్వు మాయమవుతుంది. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణధాన్యాలు, అవకాడో, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. మంచినీళ్లు ఎక్కువగా తాగడం, శారీరక శ్రమ, యోగ లేదా ధ్యానం చేయడం అలవాటు చేసుకుంటే సత్వరమైన ఫలితం లభిస్తుంది.



స్విచ్ బోర్డు మురికిగా ఉందా..?

ఇంట్లో ఉండే స్విచ్ బోర్డుల మీద ఎక్కువగా మురికి పేరుకుంటూ ఉంటుంది. ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోతే స్విచ్ బోర్డులు జిడ్డు మరకలతో నిండి అపరిశుభ్రంగా కనిపిస్తూ ఇంటి అందాన్ని తగ్గిస్తుంటాయి. చిన్న చిట్కాలతో స్విచ్ బోర్డులపై ఉండే మురికి, మరకలను ఏ విధంగా తొలగించవచ్చో తెలుసుకుందాం...



- స్విచ్ బోర్డు మీద కొద్దిగా టూత్‌పేస్టును రాసి పాత టూత్‌బ్రష్‌తో గట్టిగా రుద్దాలి. తరువాత పొడిగుడ్డతో తుడిచేస్తే మురికి మొత్తం తొలగిపోయి స్విచ్‌బోర్డు చక్కగా మెరుస్తుంది.
- ముందుగా మెయిన్, స్విచ్‌లను ఆఫ్ చేయాలి. ఒక నిమ్మకాయను తీసుకుని మధ్యకు కోయాలి. ఆ నిమ్మచెక్కతో మెత్తటి ఉప్పును అద్ది దానితో స్విచ్‌బోర్డును మెల్లగా రుద్దాలి. తరువాత స్పాంజ్ లేదా పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.
- ఒక గిన్నెలో రెండు చెంచాల వైట్ వెనిగర్, రెండు చెంచాల నీళ్లు పోసి బాగా కలపాలి. ఒక పలుచని చేతిరుమాలును తీసుకుని చిన్నగా మడిచి వెనిగర్ మిశ్రమంలో ముంచాలి. దానితో స్విచ్‌బోర్డును తుడిస్తే మొండి మరకలన్నీ తొలగిపోతాయి.
- చిన్న గిన్నెలో రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి నీళ్ల చుక్కలు చిలకరిస్తూ పేస్టులా చేయాలి. ఈ పేస్టును స్విచ్‌బోర్డుల మీద రాసి పది నిమిషాలు ఆరనివ్వాలి. తరువాత స్క్రబ్బర్‌తో రుద్ది పలుచని పొడి గుడ్డతో తుడిచేస్తే మురికి వదిలిపోతుంది.
- చిన్న దూది ఉండను తీసుకుని దానిమీద కొద్దిగా నెయిల్ పాలిష్ రిమూవర్ లేదా షేవింగ్ క్రీమ్‌ను వేయాలి. ఆ దూది ఉండతో స్విచ్‌బోర్డు మీద ఉన్న మరకలపై గట్టిగా రుద్దాలి. తరువాత స్పాంజ్‌తో తుడిచేస్తే స్విచ్‌బోర్డులు చక్కగా మెరుస్తుంటాయి.
- చిన్న గిన్నెలో రెండు చెంచాల బ్లీచింగ్ పౌడర్, రెండు చెంచాల నిమ్మరసం వేసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని స్విచ్‌బోర్డు మీద రాసి మెత్తని బ్రష్‌తో రుద్దాలి. తరువాత పొడిగుడ్డతో తుడిస్తే చాలు.



డిసెంబర్‌లో విడుదల



గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'యుఫోరియా'. భూమికా చావ్లా శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. సారా అర్జున్, నాజర్, రోహిత్ ప్రధాన తారాగణం. రాగిణి గుణ సమర్పణలో నీలిమ గుణ, యుక్తా గుణ నిర్మించారు. చిత్రబృందం ఆదివారం విడుదల తేదీని ప్రకటించింది. డిసెంబర్ 25న 'యుఫోరియా' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో చిరు దరహాసంతో కూడిన లుక్‌లో భూమిక కనిపించి ఆకట్టుకున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే హంగులతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు యూనిట్ తెలిపింది. కాలభైరవ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: ప్రవీణ్ కే పోతన్.



కలర్‌ఫుల్ కథతో...

ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, వంశీ పూజిత్ ముఖ్యతారలుగా ప్రణీత్ ప్రత్తిపాటి తెరకెక్కిస్తోన్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. ప్రముఖ గాయకుడు, నటుడు ఎస్పీ చరణ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేశ్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ 'ఈ సినిమా థియేటర్లలో యూత్‌ఫెస్టివల్‌లా ఉంటుంది. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ చిత్రానికి కథే హీరో' అని తెలిపారు.

యాక్షన్ రోల్‌లో...




కథానాయికగా వరుస విజయాలను అందుకొంటున్నారు సంయుక్త. కెరీర్‌లో తొలి సారి ఆమె ప్రధాన పాత్రధారిణిగా ఓ మహిళా ప్రాధాన్య చిత్రం తెరకెక్కుతోంది. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. సింధు మాగంటి సహ నిర్మాత. సంయుక్త స్వయంగా సమర్పిస్తున్నారు. యోగేశ్ కేఎంసీ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్రానికి 'ది బ్లాక్ గోల్డ్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను నిర్ణయించారు. దీపావళి సందర్భంగా చిత్రబృందం కొత్త లుక్‌ను నేడు విడుదల చేయనుంది. థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సంయుక్త యాక్షన్ రోల్‌లో అలరించనున్నారు, పోరాట ఘట్టాల్లో ఆమె నటన ఈ సినిమాకు ప్రత్యేకాకర్షణ అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సి.ఎస్, సినిమాటోగ్రఫీ: ఎ. వసంత్.













హథీరాం బావాజీ చరిత్రను కాపాడుకోవాలి: తెలంగాణ బంజార సంఘం

తిరుమల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): హథీరాం బావాజీ చరిత్ర కనుమరుగు కాకుండా చూడాలని తెలంగాణ బంజార సంఘం నేతలు ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, ఎంపీలు బలరాం నాయక్, ఈటల రాజేందర్ తదితరులు ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తిరుపతిలో హథీరాం బావాజీ మఠం కూల్చివేత అంశంపై పరిశీలనకు తాము వచ్చామని చెప్పారు. మఠానికి ఉన్న అనేక ఆస్తులు మాయం అయ్యాయని, ఉన్న ఆస్తులనైనా కాపాడుకోవాలనే లక్ష్యంతో తామున్నామని చెప్పారు. టీటీడీ బోర్డులో బంజారాలకు సభ్యులుగా అవకాశం కల్పించాలన్నారు.

ఫారం-7

(చట్టం-30/2013లోని సెక్షన్19(1) లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ)/ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ)

రూఢీ ప్రకటన

గెజిట్ నెం. /91/2025 తేది:13.10.2025

జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి తేది:25/09/2025

ఫైల్ నెం:ఙ4/2500/2025

ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), తేది:16/09/2025

యాదాద్రి భువనగిరి ఫైల్ నెం. ఎ/23/2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిధిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం ఆత్మకూరు(ఎం) గ్రామములో విస్తీర్ణం ఎ.41.24 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు(ఎం) మండలం ఆత్మకూరు(ఎం) గ్రామములో విస్తీర్ణం ఎ.41.24 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూల్

జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం: ఆత్మకూరు(ఎం) గ్రామం: ఆత్మకూరు(ఎం)

సర్వే నెం/ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం)	పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు	అనుభవదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు	విస్తీర్ణం (ఎ.గుం.)	చెట్లు/ కట్టడ ములు
573 ఖుష్కి/ భూదాన్ పట్టా 1.09	వాకిటి లత భర్త రమణా రెడ్డి	వాకిటి లత భర్త రమణా రెడ్డి	0.29½	---
	తుమ్మల సుదర్శన్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి	తుమ్మల సుదర్శన్ రెడ్డి తండ్రి రాజిరెడ్డి		---
	తోటకూర జయమ్మ భర్త మల్లయ్య	తోటకూర జయమ్మ భర్త మల్లయ్య	0.15	---
	తోటకూర సోమక్క భర్త నర్సయ్య	తోటకూర సోమక్క భర్త నర్సయ్య	0.04½	---
572 ఖుష్కి/ పట్టా 1.15	తుమ్మల బాస్కర్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి	తుమ్మల బాస్కర్ రెడ్డి తండ్రి వీరా రెడ్డి	0.08½	---
	బిరుదరాజు సంతోష్	బిరుదరాజు సంతోష్	0.07½	జామచెట్లు(05)
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
253 ఖుష్కి/ పట్టా 2-37	వంగేటి కృష్ణ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి కుందడి భూపాల్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి	వంగేటి కృష్ణ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి కుందడి భూపాల్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి	0-34.5	
	గాదె సుజాత భర్త గాదె వీర రెడ్డి	గాదె సుజాత భర్త గాదె వీర రెడ్డి	2-02.5	
		మొత్తం	41.24	

సెక్షన్ 15(కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయ పనివేళలందు చూసుకొనవచ్చును.

ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) అర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా — అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి — జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO.NO: 721/LA-PP/ADVT/PUBLICATION/2025-26

సామాజిక రుగ్మతలపై ప్రభాతభేరి

సృజనకు పదును పెడితేనే సమాజ జాగృతం

కవులు, కళాకారులకు మంత్రి జూపల్లి పిలుపు



హైదరాబాద్, రవీంద్రభారతి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సామాజిక రుగ్మతలపై ప్రభాత భేరి మోగించాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సందేశాత్మక రచనలు, ఆట-పాటలతో సమాజం జాగృతమవుతుందని అన్నారు. సమాజంలో రుగ్మతలకు విరుగుడుగా సాహిత్యం, కళారూపాల ద్వారా చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆదివారం రవీంద్ర భారతిలో భాషా, సాంస్కృతిక శాఖ, సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రభాతభేరి-తెలంగాణ సామాజిక చైతన్య' కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఆనాటి సాంఘిక దురాచారాల మాదిరిగానే, నేటి ఆధునిక పోకడల మాటున కొత్త సామాజిక రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో మానవతా విలువలు లోపించడం, ఆస్తి తగాదాలు, ఈర్ష్య ద్వేషాల కారణంగా కుటుంబ సభ్యులనే అంతమొందిస్తుండడంతో కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమవుతోందని అన్నారు. పెళ్లి-పేరంటాలకు అనవసరపు ఖర్చులు, కార్పొరేట్ విద్య-వైద్యంతో ఆర్థిక భారం, సెల్‌ఫోన్లకు బానిసలు కావడం, సోషల్ మీడియాలో మునిగి విలువైన సమయాన్ని వృథా చేసుకోవడం, మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగులకు బానిసలై ఆర్థికంగా నష్టపోవడం, ఆత్మహత్యలకు పాల్పడటం వంటివి ఆధునిక సమాజానికి అత్యంత ప్రమాదకరమైన సంకేతాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పర్చిన ఘనత సాహితీవేత్తలు, కవులు, కళాకారులదేనని, వారంతా సమాజహితానికి కొత్త దారులు దారి చూపేలా తమ సృజనకు పదునుపెట్టాలని సూచించారు. సమాజంలో మార్పు కోసం, గతి తప్పిన జీవన విధానాన్ని గాడిన పెట్టేందుకు కవులు, కళాకారులు, సాహితీవేత్తలు చైతన్యాన్ని, సరైన మార్గ దర్శకత్వాన్ని, దశ దిశను చూపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వినూత్న రచనలతో, విభిన్నమైన ప్రదర్శనలతో ఇలాంటి సామాజిక రుగ్మతలపై ఒక కొత్త పోరాటం ప్రారంభించాలని, ప్రభాతభేరి మోగించి ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, ప్రముఖ దర్శకులు నర్సింగరావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రజా కవి జయరాజ్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, సాహిత్య అకాడమీ సంచాలకుడు నమోజు బాలాచారి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ఆస్పత్రుల్లో హెల్త్ ఏటీఎంలు?

(మొదటిపేజీ తరువాయి)

టెస్టులతో పాటు, డెంగ్యూ, మలేరియా, హెచ్‌ఐవీ వంటి వ్యాధులకు సంబంధించిన రాపిడ్ టెస్టులు కూడా చేస్తాయి. మొత్తం 132 రకాల పరీక్షల ఫలితాలు నిమిషాల్లోనే అందుబాటులోకి వస్తాయి. ప్రతి రోగి ఆరోగ్య రికార్డు డిజిటల్‌గా తయారై, సురక్షితంగా నిల్వ చేయబడుతుంది. దీనివల్ల భవిష్యత్తులో ఆన్‌లైన్‌లో ఎప్పుడైనా వారి ఆరోగ్య వివరాలను పొందవచ్చు. పరీక్షలు పూర్తయిన వెంటనే, రోగి ఈ యంత్రం ద్వారానే ఎక్కడో ఉండే వైద్యుడితో వర్చువల్‌గా మాట్లాడవచ్చు. మిషన్ సేకరించిన ఆరోగ్య డేటా మొత్తం డాక్టర్‌కు అందుతుంది. దీని ఆధారంగా డాక్టర్ సలహాలు, చికిత్సను అందిస్తారు.

పోలిక నిర్ధారించుకున్న తర్వాతే..

కింగ్‌కోఠీ, మలక్‌పేట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రయోగాత్మకంగా రోజుకు 20-25 మంది రోగులకు హెల్త్ ఏటీఎం ద్వారా పరీక్షలు చేశారు. అదే రోగుల నుంచి రక్తనమూనాలను సేకరించి, నారాయణగూడలోని టీ డయాగ్నస్టిక్ కేంద్రానికి పంపి, అక్కడ వేరేగా పరీక్షలు చేశారు. హెల్త్ ఏటీఎం ద్వారా వచ్చిన టెస్టు ఫలితాలను, టీ డయాగ్నస్టిక్ ల్యాబ్‌లో చేసిన పరీక్షల ఫలితాలను పోల్చి చూశారు. రెండు నివేదికలు ఒకేలా ఉన్నాయి. అలాగే కొన్ని నమూనాలను ప్రైవేటు ల్యాబ్‌లకు కూడా పంపి పరీక్షించారు. అక్కడి నుంచి వచ్చిన ఫలితాలను హెల్త్ ఏటీఎం ఇచ్చిన టెస్టు రిపోర్టులతో పోల్చి చూస్తే ఒకేలా ఉన్నాయి. దీంతో హెల్త్ ఏటీఎంలు ఇచ్చే ఫలితాలు చాలా ఖచ్చితత్వంతో ఉన్నాయని వైద్యశాఖ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. ఇదే విషయాన్ని ప్రభుత్వానికి నివేదిక అందించింది.

ఇతర రాష్ట్రాల్లోనూ అధ్యయనం..

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక, సిక్కిం రాష్ట్రాలు పీహెచ్‌సీలు, ఇతర ఆస్పత్రుల్లో సెల్ఫ్ ఆపరేటెడ్ కియోస్కిలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అలాగే ప్రస్తుతం తెలంగాణలో పైలెట్ ప్రాజెక్టు కింద సేవలందిస్తోన్న ఢిల్లీ సంస్థనే ఇతర రాష్ట్రాల్లోనూ ఇటువంటి సేవలందిస్తోంది. అయితే అక్కడ ఈ హెల్త్ ఏటీఎం సేవలు ఎలా ఉన్నాయి? వాటిని ఎప్పటి నుంచి వాడుతున్నారు? తదితర విషయాలపై అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ ఉన్నతాధికారులతో హెల్త్ ఏటీఎంలపై సమీక్ష నిర్వహించారు. ముందుగా వీటిని ఏర్పాటు చేసిన ఆయా రాష్ట్రాలకు వెళ్లి అధ్యయనం చేసి, నివేదిక ఇవ్వాలని మంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా హెల్త్ ఏటీఎంలను ఏర్పాటు చేయడంపై మళ్లీ ఒక కమిటీని వేయనున్నారు. ఆ కమిటీ నివేదిక అనంతరం వీటిని కొనుగోలు చేయనున్నారు.



వరంగల్‌లోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు వైభవంగా కొనసాగాయి. నరకాసుర వధ ఘట్టం, ప్రత్యేక బాణాసంచా వెలుగులు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఉర్సు గుట్ట కుడా మైదానం కిక్కిరిసిపోయింది.

- ఆంధ్రజ్యోతి, కరీమాబాద్

వచ్చేనెల 3 నుంచి కాలేజీల సమ్మె

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం

ప్రైవేటు కళాశాలల సమాఖ్య నిర్ణయం

ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు

సర్కారుపై నమ్మకం సన్నగిల్లుతోంది

ప్రభుత్వం తీరుతో కాలేజీలను

కొనసాగించలేని దుస్థితి: యాజమాన్యాలు

హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం మరోసారి సమ్మె బాట పట్టాలని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఫీజుల చెల్లింపు కోసం గడచిన నెల రోజులుగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నా ఫలితం లేకుండా పోయిందని, అందుకే నవంబరు 3 నుంచి కాలేజీల నిరవధిక బంద్ పాటించాలని నిర్ణయించామని ప్రైవేటు కళాశాలల యాజమాన్య సంఘాల సమాఖ్య ప్రకటించింది. సమ్మెకు సంబంధించి ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు అందజేస్తామని తెలిపింది. ఆదివారం సమాఖ్య కార్యవర్గం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. ఫీజుల విషయంలో ప్రభుత్వం నుంచి చిత్తశుద్ధి కరువైందని సమాఖ్య ప్రతినిధులు ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హామీ ఇచ్చినా.. దీపావళికి ముందు రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి కనీసం చర్చించకపోవడం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్ బాబు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విశ్వాసంతో ఇప్పటివరకు సమ్మెను వాయిదా వేస్తూ వచ్చామని, కానీ.. రోజురోజుకూ సీఎంపై నమ్మకం సన్నగిల్లుతోందని అన్నారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ప్రైవేటు కళాశాలలు నడిపించలేని స్థితిలో ఉన్నాయని, మరో మార్గం లేకనే సమ్మె చేస్తున్నామని తెలిపారు. కాగా, ఆదివారం కార్యవర్గ సమావేశానికి ముందు సమాఖ్య సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారుగా ఉన్న కె.కేశవరావుతో సమావేశమై చర్చించారు. ముఖ్యమంత్రితో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

వేములపల్లి రాఘవేంద్ర చౌదరికి హెన్రీ ఫోర్డ్ పురస్కారం

అమెరికాలో అత్యుత్తమ సేవలకు దక్కిన గుర్తింపు



డెట్రాయిట్, అక్టోబరు 19: అమెరికాలో ఉంటోన్న తెలుగు తేజం, డాక్టర్ వేములపల్లి రాఘవేంద్ర చౌదరికి హెన్రీ ఫోర్డ్ పురస్కారం లభించింది. అమెరికా డెట్రాయిట్‌లోని హెన్రీ ఫోర్డ్ హెల్త్ సంస్థలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ విశిష్ట సేవా పురస్కారం దక్కింది. గతంలో ఆయన హెన్రీ ఫోర్డ్ ఆసుపత్రిలో పలు విభాగాల్లో పని చేసి ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం ఫ్యామిలీ మెడిసిన్ సేవల విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గడచిన 3 దశాబ్దాల్లో వందల మంది వైద్యులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. డాక్టర్ వేములపల్లి పూర్వీకులది ఆంధ్రప్రదేశ్ హనుమాన్ జంక్షన్ దగ్గర్లోని వేలేరు. మద్రాసు స్టాన్లీ మెడికల్ కళాశాల నుంచి 1982లో ఎంబీబీఎస్ పట్టా అందుకున్నాక ఇంగ్లాండ్‌లో ఎఫ్ఆర్‌సీఎస్ చేశారు. 1995-1998 మధ్య హెన్రీ ఫోర్డ్ ఆసుపత్రిలో సేవలందించారు. హెన్రీ ఫోర్డ్ పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ నెల 23న డెట్రాయిట్‌లోని సెయింట్ మార్టినస్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో రాఘవేంద్ర చౌదరికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రేవంత్‌రెడ్డికి రైతులంటే పట్టింపు లేదు

» మక్కల విక్రయానికి రైతుల పడిగాపులు: హరీశ్‌రావు



చిన్నకోడూరు, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాల మీద నోరు పారేసుకునుడే తప్ప రైతుల మీద పట్టింపు లేదని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం మాచాపూర్‌లో ఆరబోసిన మక్కలను ఆదివారం ఆయన పరిశీలించి రైతులను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఇప్పటికే అధిక వర్షాలు పడి పత్తి రైతులకు దిగుబడి తగ్గి నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పత్తిని కొనకుండా రైతులకు మరింత నష్టం చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేయకపోవడంతో రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 6 లక్షల ఎకరాల్లో మొక్క జొన్న సాగైందని మక్కలను రైతులు మార్కెట్‌లో పెట్టుకోని పడిగాపులు కాస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో సకాలంలో మక్కలు కొనుగోలు చేశామని ప్రస్తుతం మక్కలు చేతికి అందిన ఫలితం దక్కడం లేదని ధ్వజమెత్తారు. తొందరపడి రైతులు దళారులకు అమ్ముకోవద్దని సూచించారు. వెంటనే పత్తి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం 11 గంటలు మాత్రమే కరెంట్ ఇస్తున్నదని విమర్శించారు.

లైసెన్స్‌డ్ సర్వేయర్లతో పరిష్కారం సాధ్యమేనా ?

భూవివాదాల పరిష్కారంలో సర్వే కీలకం

ఈ ఏడాది చివరికి పది వేల మంది నియామకానికి ప్రణాళిక



హైదరాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ధరణిలో ఎదురైన ఇబ్బందులను అధిగమించి భూ సమస్యలకు గ్రామస్థాయిలోనే పరిష్కారం లభించేలా చేయడంపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ధరణి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి చర్యలు చేపట్టింది. ప్రతి మండలానికి నలుగురు నుంచి ఆరుగురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉంటే భూ వివాదాల పరిష్కారం వేగవంతం అవుతుందనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఆయా సర్వేయర్ల ద్వారా భూసర్వే, మ్యాపింగ్ చేసి కచ్చితమైన భూ రికార్డులను అందించాలనేది లక్ష్యం. ఇందుకోసం ఈ ఏడాది చివరికి 10 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. తొలి విడతగా శిక్షణ పూర్తి చేసుకున్న 3,456 మందికి ఆదివారం నియామక పత్రాలు అందజేశారు. మరో 3 వేల మంది ఇంకా శిక్షణ పొందుతున్నారు. శిక్షణలో భాగంగా వీరందరికీ డ్రోన్ సర్వే, జీఐఎస్ సాంకేతికత వినియోగం, డిజిటల్ మ్యాపింగ్ తదితర విషయాలను బోధిస్తున్నారు. ఇక, సర్వేయర్ల సంఖ్యకు అనుగుణంగా సాంకేతిక వనరులను కూడా ప్రభుత్వం సమకూర్చుకుంటోంది. సర్వే పనుల కోసం సుమారు 450 రోవర్లు కొనుగోలు చేస్తున్నామని సర్వే కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. కాగా, భూ వివాదాల పరిష్కారానికి సర్వే అత్యంత కీలకం. 95 శాతం వివాదాల్లో సర్వే లేనిదే సమస్య పరిష్కారం కాదు. భూమి సర్వే చేయకుండా రికార్డులు మార్చడం అసాధ్యం. అయితే, ఇంత కీలకమైన ఈ వ్యవస్థను లైసెన్స్‌డ్ సర్వేయర్ల చేతిలో పెడితే ఇబ్బందులు ఎదురవుతాయనే ఆందోళన రెవెన్యూ అధికారుల్లో వ్యక్తమవుతోంది. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం నిర్ణయించే విధి విధానాలు, సర్వేయర్ల పని తీరుపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయని అంటున్నారు. అయితే, ఏపీ తరహాలో ప్రతీ గ్రామానికి ఓ సర్వేయర్ చొప్పున 10,954 గ్రామాలకు నియమిస్తే భూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని భూ చట్టాల నిపుణుడు భూమి సునీల్ అభిప్రాయపడ్డారు.

ధరణి వల్లే బీఆర్ఎస్ ఓటమి

» రాష్ట్రం అభివృద్ధి కావాలంటే రైతు రాజు కావాలి : సీఎం రేవంత్



శిక్షణ పొందిన మహిళా సర్వేయర్‌కు లైసెన్స్ అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి పొంగులేటి తదితరులు

హైదరాబాద్/హైదరాబాద్ సిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ఎన్నో కారణాలు ఉండొచ్చని, కానీ.. బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి చట్టమే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హ యాంలో తెచ్చిన ధరణి చట్టం కొద్దిమంది దొరలకు చుట్టంగా మారిందన్నారు. ఆ చట్టం కారణంగా ఒక ఎమ్మార్వోను తగలబెట్టడంతోపాటు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో జంట హత్యలకు కారణమైందని పేర్కొన్నారు. ధరణి చట్టాన్ని అడ్డుపెట్టుకుని భూ దోపిడీ చేయాలనుకున్న దొరలకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజ లు గుణపాఠం చెప్పారని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని చెప్పానని, అన్నట్టుగానే ధరణిని వదిలించి.. ప్రజలకు చుట్టం లాంటి 'భూ భారతి' చట్టాన్ని తెచ్చామన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన.. శిక్షణ పొంది న సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. తెలంగాణను దేశ ముఖచిత్రంపై అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, దేశంలోనే మొదటిస్థానంలో ఉండేలా చేయాలన్నదే తన ప్రయత్నమని చెప్పారు. ఇందుకోసమే 'తెలంగాణ రైజింగ్-2047' విజన్ డాక్యుమెంట్‌ను తీసుకువస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ నుంచి 5శాతాన్ని ఇస్తున్నామని, 2047 నాటికి దీనిని 10 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే వ్యవసాయం అభివృద్ధి చెందాలని, అన్నదాతల సమస్యలు పరిష్కారమై రైతు రాజు కావాలని అన్నారు. ఇది జరగాలంటే సర్వేయర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. రైతులకు అన్యాయం చేయాలనుకుంటే సొంత కుటుంబాలకు అన్యాయం చేసినట్టేనని ఆయన అన్నారు.

దందాలకు అడ్డాగా పబ్లిక్ సర్వీస్ కమిషన్..

తెలంగాణ ఉద్యమ సమయంలో నీళ్లు-నిధులు-నియామకాలు అని చెప్పిన బీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలను పరిష్కరించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్, నిజామాబాద్‌లో వారి కుటుంబసభ్యులు ఓడిపోయినా వెంటనే ఉద్యోగాలిచ్చారు తప్ప.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వలేదని, ఇచ్చినా పరీక్షలు పెట్టలేదని విమర్శించారు. చివరికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ క మిషన్ దందాలకు అడ్డాగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నూతన ఛైర్మన్, సభ్యులను నియమించామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే దాదాపు 60 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ఆ తరువాత 562 గ్రూప్-1 పోస్టులు, 783 గ్రూప్-2 పోస్టులకు పరీక్షలు నిర్వహించడమే కాకుండా నియామక పత్రాలు కూడా అందించామని తెలిపారు. ఈ పరీక్షల విషయంలో కొంతమంది కేసులు వేశారని, అయినా కోర్టుల్లో కొట్లాడి అన్నింటిని పరిష్కరించుకున్నామని గుర్తుచేశారు. ఆ కారణంగానే 2011 తరువాత మళ్లీ ఇప్పుడు 2025లోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించామన్నారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి కూడా నియామక పత్రాలు అందించనున్నట్లు తెలిపారు. తాజాగా 3,456 మంది సర్వేయర్లుకు లైసెన్సులు ఇచ్చి బాధ్యతలు అప్పగిస్తున్నామని ఆయన చెప్పారు.

ఏళ్లు గడుస్తున్నా లభించని పరిష్కారం..

భూ యజమానులు, సర్వే చట్టం 1873లో వచ్చిందని, అయినా ఇంకా భూముల సమస్యలు పరిష్కారం కాలేదని సీఎం రేవంత్ అన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే సర్వేయర్లకు లైసెన్సులు ఇస్తున్నట్లు తెలిపారు. భూముల సరిహద్దులను నిర్ణయించే అధికారాన్ని సర్వేయర్ల చేతుల్లో పెడుతోందన్నారు. ఈ ప్రక్రియలో ఎవరైనా తప్పులు చేస్తే అది అందరికీ నష్టమని, ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ.. సర్వేయర్ లైసెన్సుల కోసం దాదాపు 10 వేల దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 7వేల మందికి శిక్షణ ఇచ్చి పరీక్ష నిర్వహించగా 3,456 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. వారందరికీ లైసెన్సులు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులకు, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్వే చేయాలని లైసెన్సులు తీసుకున్న సర్వేయర్లకు సూచించారు. కాగా, లైసెన్సులు తీసుకున్న సర్వేయర్లు తమకు జీతాలు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఒకరిద్దరు ప్లకార్డులను ప్రదర్శించారు. అయితే దీనిపై అధికారులు ఎవరూ ఎలాంటి సమాధానం చెప్పలేదు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం పార్టీ బీ ఫారంను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్.. మహేశ్ గౌడ్ ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

21 ఏళ్లకే ఎమ్మెల్యే!

(మొదటిపేజీ తరువాయి)



శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రులు పొంగులేటి, అడ్లూరి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు

ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్‌పై కుట్రలు చేస్తున్నాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఈ కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్‌గా మారిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాకపోవడానికి కూడా ఈ రెండు పార్టీలే కారణమని అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎనిమిది స్థానాల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి పడ్డాయన్నారు. "అసెంబ్లీ ఎన్నికల్లో 37% ఓట్లు సాధించిన బీఆర్ఎస్.. ఆ తర్వాత నాలుగు నెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 15 శాతానికి పడిపోయింది. 22% బీఆర్ఎస్ ఓట్లు ఎవరికి చేరాయి.? ఎవరెవరి మధ్యలో అవగాహన ఉంది.? ఎవరు ఎవరిని బలపరుస్తున్నారో అర్థం చేసుకోవాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ ఇదే తతంగాన్ని కొనసాగించాలని ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయి. ఈ కుట్రలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిద్దాం" అని సీఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఇస్తున్న రాజీవ్ సద్భావనా అవార్డును కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్‌కు బహూకరించారు. ఈ కా ర్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాలరావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మకానికి మారుపేరు యాదవులు..

యాదవులు నమ్మకానికి మారుపేరు అని, మాట ఇస్తే కట్టుబడి ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నమ్మినవారి కోసం ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చినా అండగా నిలుస్తారని తెలిపారు. యాదవుల సహకారంతోనే హైదరాబాద్ ప్రపంచ పెట్టుబడులకు ఆదర్శనగరంగా మారిందని, నగరంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నామని చెప్పారు. దీపావళి పండుగను పురస్కరించుకుని ఆదివారం ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో, అభివృద్ధిలో యాదవుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో సదర్‌ను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చాక సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించి నిధులు అందిస్తున్నామని చెప్పారు. వైఎంసీఏలో 1985లో ప్రారంభమైన సదర్ నుంచి ఇప్పటివరకు తాను ఉత్సవంలో పాల్గొంటున్నానని, యాదవోంకా ఖదర్.. హైదరాబాద్ సదర్ అని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవుల సహకారం ఎంతో అవసరమని, సంక్షేమం, రాజకీయ రంగంలో వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. ఏ సమస్య ఉన్నా.. ప్రభుత్వం వద్దకు రావాలని, అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. శ్రీ కృష్ణ సదర్ సమ్మేళనంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అతిథులకు సాంస్కృతిక కళాకారులు బోనాలు. కోలాటం, డప్పు, డోలు వాయిద్యాలు, బ్యాండ్ మేళాతో స్వాగతం పలికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాన వేదిక వద్ద కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

పప్పు దినుసుల సాగు విస్తీర్ణం పెరగాలి

» అధిక దిగుబడినిచ్చే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలి

» కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు గత సర్కారు మొండి చేయితో రైతులకు రూ.3000 కోట్లు నష్టం

» రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల



హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నూనె గింజలతో పాటు పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాల్సి ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ నెల 21న జరిగే 'రైతు నేస్తం' కార్యక్రమంలో పప్పు దినుసుల్లో అధిక దిగుబడినిచ్చే వంగడాలపై అన్నదాతలకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది యాసంగిలో రూ.2.68 కోట్ల సబ్సిడీతో 14 జిల్లాల్లో 19,397 ఎకరాలకు సరిపడా 5825 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల పంపిణీకి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేసిందని చెప్పారు. 84 క్వింటాళ్ల పొద్దు తిరుగుడు, 74 క్వింటా ళ్ల కుసుమలతోపాటు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నామని, ఇందుకు రూ.45.41 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రూ.48.54 కోట్లతో 2025-26 సంవత్సరంలో జాతీయ ఆహార భద్రత పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. విత్తనాలతోపాటు ప్రదర్శనా క్షేత్రాలు, విత్తనోత్పత్తి కార్యక్రమాలను చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. రైతులకిచ్చిన హామీ మేరకు జాతీ య నూనె గింజల మిషన్, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను చేపడుతున్నామన్న మంత్రి తుమ్మల.. ఇప్పటికే యాంత్రీకరణ లబ్ధిదారులను ఎంపిక చేశామని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాదనంతో అమల్యే పథకాలు ఒక్కొక్కటి పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో పదేళ్లలో అన్నదాతలు సుమారు రూ.3,000 కోట్లు నష్టపోయారని తుమ్మల వ్యాఖ్యానించారు.

ఎడారి దేశంలో అనాథ మృతదేహం

బహ్రెయిన్‌లో ఐదేళ్ల క్రితం తెలంగాణ ప్రవాసీయుడి మృతి

కుటుంబీకుల ఆచూకీ కోసం ఏళ్లుగా అధికారుల ప్రయత్నం

పాస్‌పోర్టు ప్రకారం మృతుడు జగిత్యాల జిల్లా మెట్‌పల్లివాసి

(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి)

ఎడారి దేశం బహ్రెయిన్‌లో ఓ తెలంగాణ ప్రవాసీయుడి మృతదేహం ఐదేళ్లుగా అనాథగా మిగిలిపోయింది. మృతుడి కుటుంబసభ్యుల వివరాలు తెలుసుకునేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడమే ఇందుకు కారణం. అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం మృతుడు తెలంగాణలోని జగిత్యాల జిల్లాకు చెందిన శ్రీపాద నరేష్. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి లోని రాంనగర్ లోని ఇంటి నెంబరు 1-9-391 చిరునామాతో పాస్‌పోర్టు పొందిన నరేష్ ఐదేళ్ల క్రితం బహ్రెయిన్‌లో మరణించాడు. ఆ పాస్‌పోర్టు గడువు కూడా పదేళ్ల క్రితమే ముగిసింది. దేశంలో అక్రమంగా నివాసముంటూ మరణించారు. పాస్‌పోర్టులోని వివరాల ప్రకారం నరేష్ తల్లిదండ్రులు నర్సయ్య, లక్ష్మి. కాగా, ఐదేళ్లుగా నరేష్ మృతదేహాన్ని తీసుకునేందుకు ఎవ్వరూ రాలేదు. దీంతో మృతుని కుటుంబీకుల కోసం బహ్రెయిన్‌లోని భారత ఎంబసీ అధికారులు ప్రయత్నిసున్నారు. మృతుడి కుటుంబసభ్యులు లేదా మృతునికి సంబంధించిన సమాచారం తెలిసి ఉంటే బహ్రెయిన్‌లోని భారత ఎంబసీకి hoc.bahrain@mea.gov.in అనే అడ్రస్‌కు ఈమెయిల్ చేసి లేదా 0097339418071 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని అధికారులు కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ కార్యాలయం - మంచిర్యాల
ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి)
తెలంగాణ ప్రభుత్వం, భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పన (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (2017 యొక్క చట్టం 21) లోని చాప్టర్-III A లోని 10 (A) నిబంధనలను అనుసరించి, చాప్టర్-II మరియు చాప్టర్-III మినహాయింపు ఇవ్వనైనది.

గెజిట్ నెం.19/2025 తేది: 16.10.2025
జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ఫైల్ నెం. C2/6966/2025 తేది: 16.10.2025
రాజస్వ మండలాధికారి గారి కార్యాలయం ఫైల్ నెం.A/3103/2020 తేది: 16.10.2025

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, మంచిర్యాల జిల్లా గారి ఆదేశాలానుసారం, మంచిర్యాల జిల్లా, కోటపల్లి మండలం దేవులవాడ గ్రామములోని భూమి విస్తీర్ణం ఎకరాలు 200-27 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో భాగంగా, ఈ దిగువ చూపిన భూములు అవసరమైయున్నదని భావించినందున భూసేకరణ, పునరుపాధి, పునరావాస కల్పనకు, పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర, భూసేకరణ, పునరావాస పరిహారం మరియు భూసేకరణ మరియు పునరావాసంలో పారదర్శకత మరియు పునరావాస రూల్స్ 2014 ద్వారా సంక్రమించిన అధికారములతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము భూసేకరణ, పునరావాస పరిహారం మరియు భూసేకరణ మరియు పునరావాసంలో పారదర్శకత మరియు పునరావాస చట్టంలోని సెక్షన్ 10 (A) లోని నిబంధనలను అమలు చేస్తూ, 2013 (కేంద్ర చట్టం నం.30 ఆఫ్ 2013)తో పాటు భూసేకరణ, పునరావాసం మరియు పునరావాసం (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం నం.21 ఆఫ్ 2017) లోని న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కును తెలంగాణ రాష్ట్రానికి వర్తింపచేయడంలో, ప్రభుత్వం నిర్ణయించింది మరియు తదనుగుణంగా, ప్రజా ప్రయోజనం దృష్ట్యా చట్టంలోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యాయం) మరియు చాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ అధ్యాయం) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

షెడ్యూల్
గ్రామము: దేవులవాడ మండలము: కోటపల్లి జిల్లా: మంచిర్యాల

క్ర. సం	సర్వే నం.	విస్తీర్ణం ఎ-గుంటలు	భూమి రకం ప్రభుత్వ/పట్టా/సీలింగ్/అసైన్మెంట్/ఇనామ్	భూమి విధము (మెట్ట/తరి)	పట్టాదారు పేరు/ తండ్రి/ భర్త పేరు	అనుభవదారు/ తండ్రి/ భర్త	భూసేకరణలోకి వచ్చు పంట రకము	చెట్లు/కట్టడాలు మరియు ఇతర మూలు
1	2	3	4	5	6	7	8	9
1	247	1.11	పట్టా	మెట్ట	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి	వరి	1 బోర్ బావి
2	248	0.10	పట్టా	మెట్ట	అల్లూరి జానకి భర్త సత్యనారాయణ రెడ్డి	అల్లూరి జానకి భర్త సత్యనారాయణ రెడ్డి	పత్తి	1 బోర్ బావి
3	249	0.11	పట్టా	మెట్ట	పానకంటి రాధ భర్త రాధాకృష్ణా రావు	పానకంటి రాధ భర్త రాధాకృష్ణా రావు	పత్తి	లేవు
4	254	5.34	పట్టా	మెట్ట	ఉనవునేని శ్రీ సుధ భర్త సురేందర్ రావు	ఉనవునేని శ్రీ సుధ భర్త సురేందర్ రావు	పత్తి	లేవు
5	255	3.34	పట్టా	మెట్ట	బోగుట గంగక్క భర్త కిష్టయ్య	బోగుట గంగక్క భర్త కిష్టయ్య	పత్తి	లేవు
6	256 /2	1.05	పట్టా	మెట్ట	మోజెమ్ లక్ష్మి భర్త కిష్టయ్య	మోజెమ్ లక్ష్మి భర్త కిష్టయ్య	వరి	లేవు
7	256 /3	1.06	పట్టా	మెట్ట	ఆసరెల్లి పెద్దమల్లయ్య తండ్రి పోచం	ఆసరెల్లి పెద్దమల్లయ్య తండ్రి పోచం	-	లేవు
8	257	1.05	పట్టా	మెట్ట	కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	పత్తి	1 బోర్ బావి
9	257 /1	0.08	పట్టా	మెట్ట	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	పత్తి	1 బోర్ బావి
10	257 /అ	0.08	పట్టా	మెట్ట	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	పత్తి	లేవు
11	258 /3	0.085	పట్టా	మెట్ట	కోరల్ల రమేష్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	కోరల్ల రమేష్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	వరి	1 బోర్ బావి
12	258 /4	0.085	పట్టా	మెట్ట	కోరల్ల రంగారెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	కోరల్ల రంగారెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	వరి	లేవు
13	258 /2	0.085	పట్టా	మెట్ట	కోరల్ల రవిందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	కోరల్ల రవిందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	వరి	లేవు
14	258 /5	0.085	పట్టా	మెట్ట	కోరల్ల ప్రభాకర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	కోరల్ల ప్రభాకర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	వరి	లేవు
15	258 /1	1.14	పట్టా	మెట్ట	కోరల్ల రాజేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	కోరల్ల రాజేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	వరి	లేవు
16	259	1.39	పట్టా	మెట్ట	బెల్లంకొండ విజయ చక్రధర్ రావు తండ్రి సత్యనారాయణ	బెల్లంకొండ విజయ చక్రధర్ రావు తండ్రి సత్యనారాయణ	వరి	1 బోర్ బావి
17	260 /1	0.24	పట్టా	మెట్ట	కోరల్ల రాజమణి భర్త బుచ్చిరెడ్డి	కోరల్ల రాజమణి భర్త బుచ్చిరెడ్డి	పత్తి	1 బోర్ బావి
18	260 /2	0.11	పట్టా	మెట్ట	కోరల్ల రాజేశ్వరరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	కోరల్ల రాజేశ్వరరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	పత్తి	లేవు
19	261	0.08	పట్టా	మెట్ట	సంటనేని సరళ భర్త గోపాల్ రావు	సంటనేని సరళ భర్త గోపాల్ రావు	పత్తి	లేవు
20	269	0.29	పట్టా	మెట్ట	కోరల్ల రాజేశ్వర్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	కోరల్ల రాజేశ్వర్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	పత్తి	1 బోర్ బావి
21	270	1.01	పట్టా	మెట్ట	కోరల్ల రాజమణి భర్త బుచ్చిరెడ్డి	కోరల్ల రాజమణి భర్త బుచ్చిరెడ్డి	పత్తి	1 బోర్ బావి
22	271	2.00	పట్టా	మెట్ట	అల్లూరి సత్యనారాయణ రెడ్డి తండ్రి జనార్ధన్‌రెడ్డి	అల్లూరి సత్యనారాయణ రెడ్డి తండ్రి జనార్ధన్‌రెడ్డి	పత్తి, వరి	1 బోర్ బావి
23	272	0.23	పట్టా	మెట్ట	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	పత్తి	లేవు
24	272 /అ	0.22	పట్టా	మెట్ట	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	వరి	1 బోర్ బావి
25	272 /1	1.02	పట్టా	మెట్ట	కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	పత్తి	1 బోర్ బావి
26	273	0.26	పట్టా	మెట్ట	ఆసరెల్లి రాజక్క భర్త అంకయ్య	ఆసరెల్లి రాజక్క భర్త అంకయ్య	పత్తి	లేవు
27	273 /1	1.11	పట్టా	మెట్ట	ఆసరెల్లి రాజక్క భర్త అంకయ్య	ఆసరెల్లి రాజక్క భర్త అంకయ్య	పత్తి	1 బోర్ బావి
28	324 /1	0.15	పట్టా	మెట్ట	గాదె మధునయ్య తండ్రి కిష్టయ్య	గాదె మధునయ్య తండ్రి కిష్టయ్య	పత్తి	1 బోర్ బావి
29	324 /అ	0.128	పట్టా	మెట్ట	గాదె ముత్తయ్య తండ్రి మల్లయ్య	గాదె ముత్తయ్య తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
30	324 /ఆ	0.128	పట్టా	మెట్ట	గాదె లాస్మయ్య తండ్రి మల్లయ్య	గాదె లాస్మయ్య తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
31	324 /ఇ	0.128	పట్టా	మెట్ట	గాదె మల్లక్క భర్త మధునయ్య	గాదె మల్లక్క భర్త మధునయ్య	పత్తి	లేవు
32	324 /ఈ	0.128	పట్టా	మెట్ట	గాదె పాపయ్య తండ్రి మల్లయ్య	గాదె సమ్మక్క భర్త పాపయ్య	పత్తి	లేవు
33	324 /ఉ	0.128	పట్టా	మెట్ట	గాదె వెంకన్న తండ్రి మల్లయ్య	గాదె వెంకన్న తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
34	325	0.07	పట్టా	మెట్ట	నిమ్మటి మధునయ్య తండ్రి రోశయ్య	నిమ్మటి మధునయ్య తండ్రి రోశయ్య	వరి	లేవు
35	325 /2	0.07	పట్టా	మెట్ట	నిమ్మటి సదానందం తండ్రి మధునయ్య	నిమ్మటి సదానందం తండ్రి మధునయ్య	వరి	లేవు
36	325 /3	0.07	పట్టా	మెట్ట	నిమ్మటి సాగర్ తండ్రి మధునయ్య	నిమ్మటి సాగర్ తండ్రి మధునయ్య	పత్తి	లేవు
37	349	0.28	పట్టా	మెట్ట	మూల సాయిచందర్ రెడ్డి తండ్రి సత్యనారాయణ	మూల సాయిచందర్ రెడ్డి తండ్రి సత్యనారాయణ	పత్తి	లేవు
38	350	0.04	పట్టా	మెట్ట	నిమ్మటి సతీష్ తండ్రి మధునయ్య	నిమ్మటి సతీష్ తండ్రి మధునయ్య	పత్తి	లేవు
39	353	0.08	పట్టా	మెట్ట	కోరల్ల రవిందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	కోరల్ల రవిందర్ రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	పత్తి	1 బోర్ బావి
40	354 /1	0.18	పట్టా	మెట్ట	దొండపాటి కళావతి భర్త రాజాపాల్ రెడ్డి	దొండపాటి కళావతి భర్త రాజాపాల్ రెడ్డి	పత్తి	1 బోర్ బావి
41	354 /2	0.11	పట్టా	మెట్ట	దాసిరెడ్డి నరేందర్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి	దాసిరెడ్డి నరేందర్‌రెడ్డి తండ్రి రాజిరెడ్డి	పత్తి	1 బోర్ బావి
42	354 /3	0.08	పట్టా	మెట్ట	దాసిరెడ్డి రాజిరెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	దాసిరెడ్డి రాజిరెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి	పత్తి	లేవు
43	355	0.14	పట్టా	మెట్ట	కోరల్ల మానస తండ్రి బుచ్చి రెడ్డి	కోరల్ల మానస తండ్రి బుచ్చి రెడ్డి	పత్తి	1 బోర్ బావి
44	355 /1	0.12	పట్టా	మెట్ట	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణా రెడ్డి	పత్తి	లేవు
		0.05	పట్టా	మెట్ట		కోరల్ల మానస తండ్రి బుచ్చి రెడ్డి	పత్తి	
45	355 /అ	0.12	పట్టా	మెట్ట	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	పత్తి	లేవు
		0.05	పట్టా	మెట్ట		కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	పత్తి	
46	356	0.18	పట్టా	మెట్ట	1.కోరల్ల రంగారెడ్డి 2.కృష్ణా రెడ్డి	1.కోరల్ల రంగారెడ్డి 2. కృష్ణా రెడ్డి	-	లేవు
47	363	0.31	పట్టా	మెట్ట	కోరల్ల సుశీల భర్త నర్సింహా రెడ్డి	కోరల్ల సుశీల భర్త నర్సింహా రెడ్డి	పత్తి	1 బోర్ బావి
48	364	0.20	పట్టా	మెట్ట	కోరల్ల సాయినాథ్ తండ్రి రామ్ రెడ్డి	కోరల్ల సాయినాథ్ తండ్రి రామ్ రెడ్డి	పత్తి	లేవు
49	364 /అ	0.19	పట్టా	మెట్ట	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	పత్తి	లేవు
50	365	0.09	పట్టా	మెట్ట	కోరల్ల రామ్ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి	కోరల్ల మధుసూదన్‌రెడ్డి తండ్రి రఘుపతిరెడ్డి	-	లేవు
51	366	0.15	పట్టా	మెట్ట	బెల్లంకొండ విజయ చక్రధర్ రావు తండ్రి సత్యనారాయణ	బెల్లంకొండ విజయ చక్రధర్ రావు తండ్రి సత్యనారాయణ	పత్తి	లేవు
52	367 /2/3	0.06 75	పట్టా	మెట్ట	కోరల్ల రమేష్ రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	కోరల్ల రమేష్ రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	పత్తి	లేవు
53	367 /2/4	0.06 75	పట్టా	మెట్ట	కోరల్ల రంగా రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	కోరల్ల రంగా రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	పత్తి	లేవు
54	367 /2/2	0.06 75	పట్టా	మెట్ట	కోరల్ల రవీందర్ రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	కోరల్ల రవీందర్ రెడ్డి తండ్రి ప్రతాప్‌రెడ్డి	పత్తి	లేవు
55	367 /2/1	0.06 75	పట్టా	మెట్ట	ప్రభాకర్ రెడ్డి కోరల్ల తండ్రి ప్రతాప్‌రెడ్డి	ప్రభాకర్ రెడ్డి కోరల్ల తండ్రి ప్రతాప్‌రెడ్డి	పత్తి	లేవు
56	367 /3	0.27	పట్టా	మెట్ట	కోరల్ల రాజేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	కోరల్ల రాజేశ్వర్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి	పత్తి	లేవు
57	368	0.17	పట్టా	మెట్ట	కోరల్ల మధుసూదన్‌రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి	కోరల్ల మధుసూదన్‌రెడ్డి తండ్రి రాఘవ రెడ్డి	పత్తి	1 బోర్ బావి
58	369	0.19	పట్టా	మెట్ట	కోరల్ల పద్మ భర్త కోరల్ల రాంరెడ్డి	కోరల్ల పద్మ భర్త కోరల్ల రాంరెడ్డి	పత్తి	లేవు
59	370 /1	0.08	పట్టా	మెట్ట	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణారెడ్డి	కోరల్ల సత్తమ్మ భర్త కృష్ణారెడ్డి	పత్తి	లేవు
60	370 /అ	0.08	పట్టా	మెట్ట	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి	కోరల్ల రామ్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి	పత్తి	లేవు
61	370 /2	0.35	పట్టా	మెట్ట	కోరల్ల మానస తండ్రి బుచ్చిరెడ్డి	కోరల్ల మానస తండ్రి బుచ్చి రెడ్డి	పత్తి	1 బోర్ బావి
62	371	0.11	పట్టా	మెట్ట	పడాల సమ్మయ్య తండ్రి చంటయ్య	పడాల సమ్మయ్య తండ్రి చంటయ్య	పత్తి	లేవు
63	371/ 1	0.11	పట్టా	మెట్ట	పడాల వస్సం తండ్రి చంటయ్య	పడాల వస్సం తండ్రి చంటయ్య	పత్తి	లేవు
64	371/ 2	0.1133	పట్టా	మెట్ట	పడాల చంద్రయ్య తండ్రి మల్లయ్య	పడాల చంద్రయ్య తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
65	371/ 3	0.1133	పట్టా	మెట్ట	పడాల దేవేందర్ తండ్రి మల్లయ్య	పడాల దేవేందర్ తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
66	371/ 4	0.1133	పట్టా	మెట్ట	పడాల లక్ష్మణ్ తండ్రి మల్లయ్య	పడాల లక్ష్మణ్ తండ్రి మల్లయ్య	పత్తి	లేవు
67	372	0.34	పట్టా	మెట్ట	బెల్లంకొండ విజయచక్రధర్‌రావు తండ్రి సత్యనారాయణ	బెల్లంకొండ విజయచక్రధర్‌రావు తండ్రి సత్యనారాయణ	పత్తి	లేవు
68	373	0.08	పట్టా	మెట్ట	మంగలి గుడువయ్య రామయ్య, రాజయ్య మల్లయ్య	బెల్లంకొండ విజయ చక్రధర్ రావు తండ్రి సత్యనారాయణ	-	లేవు
69	392	2.1	పట్టా	మెట్ట	మూల సత్యనారాయణ రెడ్డి తండ్రి రాంరెడ్డి	మూల సత్యనారాయణ రెడ్డి తండ్రి రాంరెడ్డి	పత్తి	1బోర్ బావి
70	393	0.19	పట్టా	మెట్ట	ఆసరెల్లి కిష్టయ్య, రోశయ్య, రామయ్య పోచం తండ్రి	ఆసరెల్లి కిష్టయ్య, రోశయ్య, రామయ్య పోచం తండ్రి	-	లేవు
71	394/ 2	0.0725	పట్టా	మెట్ట	ఆసరెల్లి పర్వతాలు తండ్రి ఎర్రయ్య	ఆసరెల్లి పర్వతాలు తండ్రి ఎర్రయ్య	వరి	లేవు
72	394/ 3	0.0725	పట్టా	మెట్ట	ఆసరెల్లి రాజు తండ్రి మల్లయ్య	ఆసరెల్లి రాజు తండ్రి మల్లయ్య	వరి	లేవు
73	394/ 1	0.145	పట్టా	మెట్ట	ఆసరెల్లి నర్సేశ్వర్ తండ్రి రామయ్య	ఆసరెల్లి నర్సేశ్వర్ తండ్రి రామయ్య	పత్తి	లేవు
74	Malai No.1	1.38	పట్టా	మెట్ట	రంగు బొందయ్య తండ్రి మల్లయ్య	పొచం ప్రశాంత్ తండ్రి రాజయ్య	-	లేవు
75	Malai No.2	1.3466	పట్టా	మెట్ట	ఆసినదా రాములు తండ్రి హనుమంతు	బోగుట కిష్టయ్య తండ్రి లింగయ్య	-	లేవు
76	Malai No.2	1.3466	పట్టా	మెట్ట	ఆసినదా మారయ్య తండ్రి గట్టయ్య	గగ్గురి పెద్ద లచ్చయ్య తండ్రి ముత్తయ్య	-	లేవు
77	Malai No.2	1.3468	పట్టా	మెట్ట	ఆసినదా బాపయ్య తండ్రి గట్టయ్య	గగ్గురి పోచం తండ్రి ముత్తయ్య	-	లేవు
78	Malai No.3	4.13	పట్టా	మెట్ట	బోగుట దుర్గయ్య తండ్రి లచ్చయ్య	బోగుట దుర్గయ్య తండ్రి లచ్చయ్య	-	లేవు
79	Malai No.3	4.12	పట్టా	మెట్ట	గగ్గురి చిన్న లచ్చయ్య తండ్రి దుర్గయ్య	గగ్గురి చిన్న లచ్చయ్య తండ్రి దుర్గయ్య	-	లేవు
80	Malai No.4	12.27	పట్టా	మెట్ట	మరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	ఆసినదా రాములు తండ్రి బాపయ్య	-	లేవు
81	Malai No.5	6.19	పట్టా	మెట్ట	మరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి వెంకట రెడ్డి	మారబోయిన లచ్చయ్య తండ్రి పోచం	-	లేవు
82	Malai No.6	2.17	పట్టా	మెట్ట	మరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	రంగు రాకేష్ తండ్రి బొందయ్య	-	లేవు
83	Malai No.6	2.33	పట్టా	మెట్ట	రంగు పెద్ద మల్లయ్య	పసేం శంకర్ తండ్రి కిష్టయ్య	-	లేవు
84	7మల్లై	3.14	పట్టా	మెట్ట	మరెడ్డి సుబ్బారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	రంగు బాలకృష్ణ తండ్రి గణపతి	-	లేవు
85	7మల్లై 1	0.12	పట్టా	మెట్ట	మరెడ్డిసుబ్బారెడ్డి తండ్రి వెంకటరెడ్డి	రంగు బాలకృష్ణ తండ్రి గణపతి	-	లేవు
86	8మల్లై	4.12	పట్టా	మెట్ట	బొంగిరి అంబల్ తండ్రి మల్లయ్య	బొల్లె సమ్మయ్య తండ్రి దుర్గయ్య	-	లేవు
87	8/1 మల్లై	0.22	పట్టా	మెట్ట	బొల్లె మొండి తండ్రి బొందయ్య	బొల్లె సమ్మయ్య తండ్రి దుర్గయ్య	-	లేవు
88	Malai No.9	6.27	పట్టా	మెట్ట	రంగు రాకేష్ తండ్రి రాజం	పసేం శంకర్ తండ్రి కిష్టయ్య	-	1బోర్ బావి
89	Malai No.10	5.07	పట్టా	మెట్ట	బొంగిరి అంబల్ తండ్రి మల్లయ్య	పసేం రాజయ్య తండ్రి పోచం	-	లేవు
90	Malai No.11	7.15	పట్టా	మెట్ట	బొల్లె లచ్చయ్య తండ్రి చిన్నన్న	పసేం శంకర్ తండ్రి కిష్టయ్య	-	లేవు
91	12 మల్లై	2.36	పట్టా	మెట్ట	బొల్లె దుర్గయ్య తండ్రి ఎల్లయ్య	బొల్లె దుర్గయ్య తండ్రి ఎల్లయ్య	-	లేవు
92	12/1 మల్లై	2.36	పట్టా	మెట్ట	బొల్లె రామయ్య తండ్రి ముత్తయ్య	బొల్లె దుర్గయ్య తండ్రి ఎల్లయ్య	-	1బోర్ బావి
93	Malai No.13	4.3	పట్టా	మెట్ట	బొల్లె రామయ్య తండ్రి ముత్తయ్య	బొల్లె దుర్గయ్య తండ్రి ఎల్లయ్య	-	1బోర్ బావి
94	Malai No.13/ 1A	1.14	పట్టా	మెట్ట	గడ్డం గట్టు	పసేం రాజయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
95	Malai No.14	4.11	పట్టా	మెట్ట	పసేం పర్వతాలు తండ్రి పోచం	పసేం రమేష్ తండ్రి పర్వతాలు	-	లేవు
96	Malai No.14/1	2.06	పట్టా	మెట్ట	రంగు పెద్దమల్లయ్య	పసేం సమ్మయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
97	Malai No.15	5.38	పట్టా	మెట్ట	పెద్దపల్లి మల్లయ్య	పసేమ్ ప్రశాంత్ తండ్రి రాజం	-	లేవు
98	16 మల్లై	6.34	పట్టా	మెట్ట	పెద్దపల్లి నర్సయ్య తండ్రి బానయ్య	పసేం దుర్గయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
99	17 మల్లై	6.08	పట్టా	మెట్ట	రంగు కిష్టయ్య తండ్రి శంకర్	గగ్గురి మారయ్య	-	లేవు
100	Malai No.17/2	0.33	పట్టా	మెట్ట	పసేం లస్మయ్య తండ్రి చిన్న మల్లయ్య	గగ్గురి మారయ్య	-	లేవు
101	Malai No.18	7.10	పట్టా	మెట్ట	గగ్గూరి మల్లయ్య తండ్రి చిన్న మల్లయ్య	గగ్గూరి దుర్గయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
102	Malai No.18	1.36	పట్టా	మెట్ట	పసేం లచ్చయ్య తండ్రి చిన్న మల్లయ్య	గగ్గురి దుర్గయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
103	19/1 మల్లై	5.15	పట్టా	మెట్ట	పసేం లస్మయ్య తండ్రి చిన్న మల్లయ్య	పిట్టల మల్లేశ్ తండ్రి శంకరయ్య	-	లేవు
104	20 మల్లై	7.10	పట్టా	మెట్ట	బొల్లె భాస్కర్ తండ్రి బాపయ్య	బొల్లె పోచమల్లు తండ్రి లచ్చయ్య	-	లేవు
105	21 మల్లై	4.08	పట్టా	మెట్ట	పసేం లచ్చు తండ్రి రొండయ్య	పసేం పోచయ్య తండ్రి లచ్చుమల్లు	-	లేవు
106	21/1 మల్లై	1.07	పట్టా	మెట్ట	పసేం బస్సయ్య తండ్రి చిన్న మల్లయ్య	పిట్టల సంపత్ తండ్రి శంకరయ్య	-	లేవు
107	Malai No.21/3	2.18	పట్టా	మెట్ట	పసేం బానయ్య తండ్రి మల్లయ్య	పసేం లలితమ్మ తండ్రి లచ్చయ్య	-	లేవు
108	22 మల్లై	4.28	పట్టా	మెట్ట	మారబోయిన లచ్చయ్య తండ్రి పోచం	బొల్లె బాలయ్య తండ్రి దుర్గయ్య	-	లేవు
109	23 మల్లై	4.38	పట్టా	మెట్ట	ఆసినదా గౌరయ్య తండ్రి నారాయణ	గగ్గురి దుర్గయ్య తండ్రి మల్లయ్య	-	లేవు
110	24 మల్లై	1.05	పట్టా	మెట్ట	రంగు పున్నం తండ్రి వెంకటి	బోగుట శంకర్ తండ్రి లింగయ్య	-	లేవు
111	Nadi Nala 1	0.24	నది	-	నది నాలా	నది నాలా	-	లేవు
112	Nadi Nala 2	0.19	నది	-	నది నాలా	నది నాలా	-	లేవు
113	Nadi Nala 3	1.38	నది	-	నది నాలా	నది నాలా	-	లేవు
114	Nadi Nala 4	4.30	నది	-	నది నాలా	నది నాలా	-	లేవు
	మొత్తం విస్తీర్ణం : 200.27							

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణలో ఎలాంటి కుటుంబాలు ప్రభావితము కావడంలేదు. అందువల్ల పునరుపాధి పునరావాస కల్పన వర్తించబడదు.
భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్ మంచిర్యాల లేదా రాజస్వ మండలాధికారి, మంచిర్యాల వారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం/కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనం చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులను పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోకి ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం ప్రత్యేక కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / లావాదేవీలు మొదలగు చర్యలు చేపట్టరాదు.
సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణ పై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినములలోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి, మంచిర్యాల
సం/- అదనపు కలెక్టర్ మంచిర్యాల
సం/- జిల్లా కలెక్టర్, మంచిర్యాల

స్థలం: మంచిర్యాల, తేది: 16.10.2025
DIPR RO NO.720/LA-PP/ADVT/PUBLICATION/2025-26



తన్వి..రజతంతోనే సరి

ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్

గువాహటి: తనకంటే మెరుగైన ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో సంచలనాలు సృష్టించిన భారత షట్లర్ తన్వీ శర్మ జోరుకు ఫైనల్లో బ్రేక్ పడింది. 'స్వర్ణ' చరిత్ర సృష్టించాలన్న భారత టీనేజర్ కల నెరవేరలేదు. ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్స్‌లో 16 ఏళ్ల తన్వి 7-15, 12-15తో అన్యపత్ (థాయ్‌లాండ్) చేతిలో ఓటమి చవిచూసింది. దాంతో ఆమె రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ టోర్నీలో సైనా నెహ్వాల్, అపర్ణా పోపట్ తర్వాత తుదిపోరుకు చేరిన భారత క్రీడాకారిణిగా తన్వి ఇప్పటికే చరిత్ర సృష్టించింది. ఈ చాంపియన్‌షిప్‌లో సైనా 2008లో స్వర్ణం, 2006లో రజతం, అపర్ణా పోపట్ 1996లో రజతం సాధించారు.

పోరాడినా పోయింది!

- స్మృతి, దీప్తి, హర్మన్ శ్రమ వృథా
- 4 పరుగులతో ఓడిన భారత్
- సెమీస్‌కు ఇంగ్లండ్ ● నైట్ శతకం

మహిళల వరల్డ్‌కప్



నేటి మ్యాచ్
శ్రీలంక x బంగ్లాదేశ్
రేపటి మ్యాచ్
దక్షిణాఫ్రికా x పాకిస్తాన్
(మధ్యాహ్నం 3 నుంచి స్టార్ నెట్‌వర్క్‌లో)

ఇండోర్: స్టార్ బ్యాటర్లు స్మృతి మంధాన (88), హర్మన్‌ప్రీత్ కౌర్ (70)తోపాటు దీప్తి శర్మ (50, 4/51) ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్నా.. గెలుపు వాకిట భారత మహిళల జట్టుకు నిరాశే ఎదురైంది. వరల్డ్ కప్‌లో ఆదివారం ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో భారత్ 4 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. ఈ గెలుపుతో ఇంగ్లండ్ సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకోగా.. భారత్ వరుసగా మూడో ఓటమిని చవి చూసింది. తొలుత ఇంగ్లండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 288 పరుగులు చేసింది. హీథర్ నైట్ (109) సెంచరీతో సత్తా చాటగా, అమీ జోన్స్ (56) రాణించింది. శ్రీచరణి 2 వికెట్లు పడగొట్టింది. ఛేదనలో భారత్ ఓవర్లన్నీ ఆడి 284/6 స్కోరుకే పరిమితమైంది. ఫామ్‌లో లేని జెమీమా రోడ్రిగ్స్ స్థానంలో పేసర్ రేణుక జట్టులోకి వచ్చింది. నైట్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది.

ఆఖర్లో తడబాటు: ఛేదనలో ఓపెనర్ ప్రతీక రావల్ (6), హర్లీన్ (24) స్వల్ప స్కోరుకే వెనుదిరిగారు. కానీ, మంధాన, కౌర్ మూడో వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొన్నారు. 26వ ఓవర్‌లో మంధాన అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. తర్వాతి ఓవర్‌లో హర్మన్ ఫిఫ్టీ సాధించింది. అయితే, దూకుడుగా ఆడుతున్న కౌర్‌ను బ్రంట్ క్యాచవుట్ చేసింది. ఈ దశలో దీప్తి, మంధాన జాగ్రత్తగా ఆడుతూ పరిస్థితి చేయి దాటకుండా చూశారు. కానీ, సెంచరీకి చేరువవుతున్న స్మృతిని స్మిత్ క్యాచ్ అవుట్ చేయడంతో.. నాలుగో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ధాటిగా ఆడే రిచా (8) వికెట్ పారేసుకొంది. అర్ధ శతకం పూర్తి చేసుకొన్న దీప్తి నిర్లక్ష్యపు షాట్‌తో వికెట్ పారేసుకోవడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఆఖరి 6 బంతుల్లో 14 పరుగులు అవసరమవగా.. అమన్‌జోత్ (18 నాటౌట్), స్నేహ్ రాణా (10 నాటౌట్) జట్టును గెలిపించలేకపోయారు.



మెరిసిన టాపార్డర్: నైట్‌తోపాటు టాపార్డర్ బ్యాటర్లు రాణించడంతో ఇంగ్లండ్ సవాల్ విసరగలిగే స్కోరు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న ఇంగ్లండ్‌కు ఓపెనర్లు బ్యూమాంట్ (22), జోన్స్ తొలి వికెట్‌కు 73 పరుగుల భాగస్వామ్యంతో శుభారంభాన్ని అందించారు. అయితే, బ్యూమాంట్‌ను బౌల్డ్ చేసిన దీప్తి జట్టుకు బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత వచ్చిన నైట్ ఎడాపెడా షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న జోన్స్‌ను కూడా దీప్తి వెనక్కిపంపినా.. కెప్టెన్ బ్రంట్ (38), నైట్ మూడో వికెట్‌కు 113 పరుగులు జోడించడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు దిశగా సాగింది. బ్రంట్‌ను శ్రీచరణి పెవిలియన్ చేర్చగా.. సెంచరీ సాధించిన నైట్ రనౌట్ అయింది. అయితే, డెత్ ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన దీప్తి, చరణి.. ఇంగ్లండ్ 300 మార్క్‌కు చేరకుండా అడ్డుకొన్నారు.

స్కోరుబోర్డు

ఇంగ్లండ్: బ్యూమాంట్ (బి) దీప్తి 22, అమీ జోన్స్ (సి) మంధాన (బి) దీప్తి 56, హీదర్ నైట్ (రనౌట్) 109, బ్రంట్ (సి) హర్మన్ (బి) శ్రీచరణి 38, డంక్లీ (సి) దీప్తి (బి) శ్రీచరణి 15, ఎమ్మా లంబ్ (సి) మంధాన (బి) దీప్తి 11, క్యాప్సీ (సి) హర్లీన్ (బి) దీప్తి 2, చార్లీ డీన్ (నాటౌట్) 19, ఎకెల్‌స్టోన్ (రనౌట్) 3, లిన్సే స్మిత్ (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు: 13; మొత్తం: 50 ఓవర్లలో 288/8; వికెట్ల పతనం:** 1-73, 2-98, 3-211, 4-249, 5-254, 6-257, 7-276, 8-280; **బౌలింగ్:** రేణుక 8-0-37-0, క్రాంతి 8-0-46-0, స్నేహ్ రాణా 10-0-56-0, శ్రీచరణి 10-0-68-2, దీప్తి 10-0-51-4, అమన్‌జోత్ 4-0-26-0.

భారత్: ప్రతీక (సి) జోన్స్ (బి) బెల్ 6, స్మృతీ మంధాన (సి) క్యాప్సీ (బి) స్మిత్ 88, హర్లీన్ (ఎల్బీ) డీన్ 24, హర్మన్‌ప్రీత్ (సి) లంబ్ (బి) బ్రంట్ 70, దీప్తి (సి) డంక్లీ (బి) ఎకెల్‌స్టోన్ 50, రిచా (సి) నైట్ (బి) బ్రంట్ 8, అమన్‌జోత్ (నాటౌట్) 18, స్నేహ్ రాణా (నాటౌట్) 10, **ఎక్స్‌ట్రాలు: 10; మొత్తం: 50 ఓవర్లలో 284/6; వికెట్ల పతనం:** 1-3, 2-42, 3-167, 4-234, 5-256, 6-262; **బౌలింగ్:** బెల్ 9-0-52-1, స్మిత్ 10-0-40-1, బ్రంట్ 8-0-47-2, డీన్ 10-0-67-1, ఎకెల్‌స్టోన్ 10-0-58-1, క్యాప్సీ 3-0-20-0.

ఉత్కంఠ పోరులో టైటాన్స్ అదుర్స్

న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ తాజా సీజన్‌లో ఇప్పటికే ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకున్న తెలుగు టైటాన్స్ మరోసారి విజృంభించింది. ఆదివారం హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో టైటాన్స్ 30-25తో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్‌లో యు ముంబా టైబ్రేకర్‌లో 7-5తో హరియాణా స్టీలర్స్‌పై నెగ్గింది. నిర్ణీత సమయానికి ఇరుజట్లు 37-37తో సమంగా నిలిచాయి.

వాలీబాల్ లీగ్‌లో గోవా అద్భుత విజయం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో గోవా గార్డియన్స్ తమ సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో ఢిల్లీ తుఫాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గోవా 14-16, 11-15, 15-11, 16-14, 15-11తో గెలిచింది.



అవును..పెళ్లి చేసుకోబోతున్నాం

ధ్రువీకరించిన పలాష్ ముచ్చల్
మంధానతో లవ్‌లో ఉన్నట్టు వెల్లడి

ఇండోర్: టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన (29)కు, తనకు నడుమ 'సమ్‌థింగ్..సమ్‌థింగ్' ఊహాగానాలు నిజమేనని బాలీవుడ్ మ్యూజిక్ కంపోజర్, సింగర్ పలాష్ ముచ్చల్ (30) ధ్రువీకరించాడు. తామిద్దరం లవ్‌లో ఉన్నట్టు వెల్లడించాడు. త్వరలో తాము వివాహ బంధంలో అడుగుపెట్టనున్నట్టు కూడా చెప్పాడు. 'మంధాన ఇండోర్ కోడలు కాబోతోంది' అని పలాష్ తెలిపాడు.

ఎవరీ పలాష్..: ఇండోర్‌లోని మార్వాడీ కుటుంబానికి చెందిన పలాష్ ముచ్చల్.. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందాడు. ప్రముఖ గాయకుడిగా, సంగీత దర్శకుడిగానూ బాలీవుడ్‌లో పేరుపొందాడు. శిల్పా శెట్టి చిత్రం 'డిష్యూమ్' చిత్రంతో సంగీత దర్శకుడిగా అరంగేట్రం చేశాడు. 2019 నుంచి పలాష్, స్మృతి డేటింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. వీరిద్దరు కలిసున్న ఫొటోలు పలుమార్లు సోషల్‌మీడియాలో వైరల్ అయినా మంధాన కానీ, ముచ్చల్ కానీ వాటిపై స్పందించలేదు.

సూపర్.. సిరాజ్



తొలి వన్డేలో సిరాజ్ పేసర్‌గానే కాకుండా తనలోనూ అద్భుత ఫీల్డర్ ఉన్నాడని చాటుకున్నాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో రెండో బంతిని రెన్షా లాంగాఫ్ దిశగా భారీ షాట్ ఆడాడు. కచ్చితంగా సిక్సర్‌గా వెళ్తుందనుకున్న ఆ బంతిని అక్కడే ఉన్న సిరాజ్ అమాంతం ఎడమ వైపు గాల్లోకి ఎగిరి పట్టుకుని లోనికి విసిరాడు. దీంతో ఆసీస్‌కు సింగిల్ మాత్రమే వచ్చింది. అయితే ఈ అద్భుత విన్యాసానికి ఆటగాళ్లతో పాటు ప్రేక్షకులు సైతం చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు.

బ్యాట్లెత్తేశారు

తొలి వన్డేలో భారత్‌కు ఆసీస్ ఝలక్
నిరాశపర్చిన రో-కో
రాణించిన మార్ష్



2 మూడు ఫార్మాట్లలోనూ కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌ను ఓడిన రెండో భారత సారథిగా గిల్. కోహ్లీ ముందున్నాడు.

1 ఆసీస్ గడ్డపై 30 వన్డేలు ఆడిన విరాట్ డకౌట్ కావడం ఇదే తొలిసారి.

పెర్త్: ఈ ఏడాది వన్డేల్లో అప్రతిహతంగా సాగుతున్న భారత జోరుకు ఆస్ట్రేలియా చెక్ పెట్టింది. ఆదివారం జరిగిన తొలి వన్డేలో అటు బ్యాటింగ్.. ఇటు బౌలింగ్‌లో విఫలమైన గిల్ సేనపై డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన ఆసీస్ 7 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో వరుసగా 8 విజయాల తర్వాత భారత్‌కు తొలి ఓటమి ఎదురైంది. అలాగే మూడు వన్డేల ఈ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. గురువారం రెండో వన్డే అడిలైడ్‌లో జరుగుతుంది. మరోవైపు సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ (8), విరాట్ కోహ్లీ (0)లపై అంచనాలు పెట్టుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. భారత ఇన్నింగ్స్‌లో నాలుగుసార్లు వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించగా, టీమిండియా 136/9 స్కోరు సాధించింది. రాహుల్ (38), అక్షర్ (31), నితీశ్ (19) మాత్రమే రాణించారు. హాజెల్‌వుడ్, ఓవెన్, కునేమన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. తర్వాత ఆసీస్ లక్ష్యాన్ని 22 ఓవర్లలో 131 పరుగులుగా సవరించారు. ఈ ఛేదనను ఆసీస్ 21.1 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులతో పూర్తి చేసింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్), ఫిలిప్ (37), రెన్షా (21 నాటౌట్) సత్తా చాటారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా మార్ష్ నిలిచాడు.

మార్ష్ అజేయంగా..: ఓపెనర్ మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. ఓపెనర్ హెడ్ (8), షార్ట్ (8) పవర్‌ప్లేలోనే వెనుదిరిగినా.. మార్ష్, ఫిలిప్ భారీషాట్లతో భారత బౌలర్లపై ఆధిపత్యం చూపారు. సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ ఓవర్లలో మార్ష్ ఒక్కో సిక్సర్‌తో విరుచుకుపడ్డాడు. 16వ ఓవర్‌లో ఫిలిప్ వెనుదిరిగినా అప్పటికే మూడో వికెట్‌కు 55 రన్స్ జత చేరి మ్యాచ్ ఆసీస్ వైపు నిలిచింది. ఇక ఆ తర్వాత రెన్షా, మార్ష్ మరో వికెట్ కోల్పోకుండా ఆడి 29 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించారు.

పేలవ ఆరంభం: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను బౌన్సీ పిచ్‌పై పేసర్లు స్టార్క్, హాజెల్‌వుడ్, ఎలిస్ కొత్త బంతితో వణికించారు. ముఖ్యంగా రోహిత్, విరాట్ తమ ఆటతీరుతో ఉసూరుమనిపించారు. కెప్టెన్సీ కూడా లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడతాడనుకున్న హిట్‌మ్యాన్ ఇబ్బంది పడి చివరకు హాజెల్‌వుడ్ ఎక్స్‌ట్రా బౌన్స్‌కు పెవిలియన్‌కు చేరాడు. ఇక ఆసీస్ గడ్డపై అద్భుతంగా ఆడే విరాట్ 8 బంతులాడినా ఖాతా కూడా తెరువలేదు. కవర్‌డ్రైవ్ ఆడే ప్రయత్నంలో కూపర్ అద్భుత క్యాచ్‌కు దొరికిపోయాడు. అంతలోనే చక్కగా కుదురుకున్న గిల్ (10)ను ఎలిస్ అవుట్ చేయడంతో 25/3 స్కోరుతో జట్టు కష్టాల్లో పడింది. ఆటు 9-17 ఓవర్ల మధ్య ఏకంగా నాలుగు సార్లు వర్షంతో ఆటంకం కలిగింది. దీంతో మ్యాచ్‌ను పలు దఫాలుగా 49, 35, 32 చివరగా 26 ఓవర్లుగా కుదించాల్సి వచ్చింది. శ్రేయాస్ (11) కూడా నిరాశపర్చిన వేళ.. అక్షర్, రాహుల్ జోడీ మాత్రం ఆదుకునే ప్రయత్నం చేసింది. వరుస బౌండరీలతో స్కోరును పెంచుతూ ఐదో వికెట్‌కు 39 పరుగులు జోడించారు. 20వ ఓవర్‌లో అక్షర్‌ను కునేమన్ అవుట్ చేయగా.. తర్వాతి ఓవర్‌లోనే రాహుల్ రెండు వరుస సిక్సర్లతో 17 రన్స్ రాబట్టాడు. సుందర్ (10)తో కలిసి తను ఆరో వికెట్‌కు 31 రన్స్ రాబట్టాడు. అయితే సుందర్, రాహుల్, హర్షిత్ (1), అర్ష్‌దీప్ (0) 12 బంతుల వ్యవధిలోనే వెనుదిరగ్గా ఆఖరి ఓవర్‌లో నితీశ్ రెండు సిక్సర్లతో స్కోరును 130 దాటించాడు.

స్కోరుబోర్డు

భారత్: రోహిత్ (సి) రెన్షా (బి) హాజెల్‌వుడ్ 8, గిల్ (సి) ఫిలిప్ (బి) ఎలిస్ 10, విరాట్ (సి) కూపర్ (బి) స్టార్క్ 0, శ్రేయాస్ (సి) ఫిలిప్ (బి) హాజెల్‌వుడ్ 11, అక్షర్ (సి) రెన్షా (బి) కునేమన్ 31, రాహుల్ (సి) రెన్షా (బి) ఓవెన్ 38, సుందర్ (బి) కునేమన్ 10, నితీశ్ (నాటౌట్) 19, హర్షిత్ (సి) ఫిలిప్ (బి) ఓవెన్ 1, అర్ష్‌దీప్ (రనౌట్) 0, సిరాజ్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: **8; మొత్తం: 26 ఓవర్లలో 136/9. వికెట్ల పతనం:** 1-13, 2-21, 3-25, 4-45, 5-84, 6-115, 7-121, 8-123, 9-124; **బౌలింగ్:** స్టార్క్ 6-1-22-1, హాజెల్‌వుడ్ 7-2-20-2, ఎలిస్ 5-1-29-1, ఓవెన్ 3-0-20-2, కునేమన్ 4-0-26-2, షార్ట్ 1-0-17-0.

ఆస్ట్రేలియా: మార్ష్ (నాటౌట్) 46, హెడ్ (సి) హర్షిత్ (బి) అర్ష్‌దీప్ 8, షార్ట్ (సి) రోహిత్ (బి) అక్షర్ 8, ఫిలిప్ (సి) అర్ష్‌దీప్ (బి) సుందర్ 37, రెన్షా (నాటౌట్) 21, **ఎక్స్‌ట్రాలు: 11; మొత్తం: 21.1 ఓవర్లలో 131/3. వికెట్ల పతనం:** 1-10, 2-44, 3-99; **బౌలింగ్:** సిరాజ్ 4-1-21-0, అర్ష్‌దీప్ 5-0-31-1, హర్షిత్ 4-0-27-0, అక్షర్ 4-0-19-1, నితీశ్ 2.1-0-16-0, సుందర్ 2-0-14-1.

బిజినెస్

మీషో.. రూ.4,250 కోట్ల ఐపీఓ

న్యూఢిల్లీ: మరో ఈ-కామర్స్ సంస్థ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ప్రైమరీ మార్కెట్ ద్వారా రూ.4,250 కోట్లు సమీకరించేందుకు ఈ-కామర్స్ సంస్థ మీషో సెబీకి దరఖాస్తు చేసింది. ఈ ఐపీఓ ద్వారా ప్రారంభంలో కంపెనీలో పెట్టుబడి పెట్టిన పీఈ సంస్థలు కూడా తమ వాటాలో కొన్ని షేర్లను విక్రయించనున్నాయి. ఐపీఓ ద్వారా సేకరించే నిధుల్లో కొంత మొత్తాన్ని వ్యాపార విస్తరణ కోసం ఉపయోగించాలని మీషో భావిస్తోంది.

జూన్ నాటికి ఎమిరేట్స్ ఎన్‌బీడీ పెట్టుబడులు

ఆర్‌బీఎల్ బ్యాంక్

ముంబై: అన్ని అనుమతులు లభిస్తే, వచ్చే ఏడాది జూన్ నాటికి ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ నుంచి 300 కోట్ల డాలర్ల పెట్టుబడులు అందుతాయని ఆర్‌బీఎల్ బ్యాంక్ భావిస్తోంది. ఈ పెట్టుబడి ద్వారా ఎమిరేట్స్ ఎన్‌బీడీ, ఆర్‌బీఎల్ బ్యాంక్ ఈక్విటీలో 60 శాతం వాటా పొందుతుంది. ఈ నిధులతో తమ వ్యాపారాన్ని పెద్దఎత్తున విస్తరిస్తామని బ్యాంక్ ఎండీ, సీఈఓ సుబ్రమణియ కుమార్ చెప్పారు. ఈ పెట్టుబడులతో వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటిగా ఎదగనున్నట్టు తెలిపారు. పెద్దపెద్ద కంపెనీలకు రుణాలతో పాటు వెల్త్ మేనేజ్‌మెంట్ సేవల్లోకి ప్రవేశించనున్నట్టు చెప్పారు.

25,400 దిగువన బేరిష్

(అక్టోబరు 20-24 తేదీల మధ్య వారానికి)


డా. భువనగిరి అమర్‌నాథ్ శాస్త్రి

- నిఫ్టీ గత వారం 25,061-25,782 పాయింట్ల మధ్యన కదలాడి చివరకు 1.65 శాతం లాభంతో 25,710 వద్ద క్లోజైంది.
- ఈ వారాంతంలో 25,400 కన్నా దిగువన ముగిస్తే స్వల్పకాలానికి బేరిష్ అవుతుంది.

బ్రేకౌట్ స్థాయి: 26,000 బ్రేక్‌డౌన్ స్థాయి: 25,400
నిరోధ స్థాయిలు: 25,925, 26,025, 26,125
(25,825 పైన బుల్లిష్)
మద్దతు స్థాయిలు: 25,500, 25,400, 25,300
(25,600 దిగువన బేరిష్)

ఆస్ట్రో టెక్

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



20వ తేదీ			
హైదరాబాద్	540	విజయవాడ	560
వరంగల్	542	గోదావరి	553
చిత్తూరు	583	విశాఖపట్నం	545
		డజను గుడ్లు రూ.	72

ఫామ్‌గేట్ ధర వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	112	విజయవాడ	126
వరంగల్	112	గుంటూరు	121
కరీంనగర్	112	ఒంగోలు	121
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	112
కర్నూలు	112	నెల్లూరు	117
విశాఖపట్నం	129	అనంతపురం	117
గోదావరి	126		

'పసిడి, వెండి'పై జర జాగ్రత్త



అతిగా కొంటే అనర్థమే
ర్యాలీకి బ్రేక్ పడే అవకాశం

న్యూఢిల్లీ: బంగారం, వెండి ధరలు రేసు గుర్రాల్లా పరుగెడుతున్నాయి. ధరలపరంగా రోజుకో రికార్డు సృష్టిస్తున్నాయి. గత ఏడాది ధనత్రయోదశి నుంచి ఈ ఏడాది ధనత్రయోదశి మధ్య 10 గ్రాములు మేలిమి (24 క్యారట్లు) పసిడి ధర రూ.81,400 నుంచి రూ.1,34,800కు చేరి మదుపరులకు 62 నుంచి 65 శాతం లాభాలు పంచింది. వెండి ధరా నేనేమీ తక్కువ కాదంటూ 69 నుంచి 70 శాతం వరకు పెరిగింది. దీంతో చాలా మంది ముఖ్యంగా మహిళలు, అయ్యో చౌకగా ఉన్నపుడు వీటిని కొనలేకపోయామే అని బాధపడుతున్నారు. పెట్టుబడి లాభాల కోసం చూసే మదుపరులదీ ఇదే బాధ. గత ఏడాది ఇదే కాలంలో స్టాక్ మార్కెట్ అత్తెసరు లాభాలతో సరిపెట్టగా బంగారం, వెండి మాత్రం మదుపరులకు గతంలో ఎన్నడూ లేని విధంగా బంపర్ లాభాలు పంచాయి.

కరెక్షన్‌కు అవకాశం!

ఈ ఏడాది ఇప్పటి వరకు చూసినా బంగారం, వెండి మదుపరులకు 50 శాతం పైనే లాభాలు పంచాయి. ఇంకా పెరుగుతాయా? తగ్గుతాయా? అంటే ఎవరూ కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. అయితే ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరిన బులియన్ మార్కెట్ త్వరలోనే దిద్దుబాటుకు లోనయ్యే పరిస్థితి ఉందని మార్కెట్ వర్గాల అంచనా. ప్రాథమిక పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేకపోయినా.. లాభాల స్వీకరణ అమ్మకాలు ఇందుకు దోహదం చేస్తాయని భావిస్తున్నారు. ఈ దిద్దుబాటు కూడా 5 శాతం నుంచి 7 శాతం మించకపోవచ్చని అంచనా వేస్తున్నారు. ట్రంప్ బెదిరింపులు ఫలించి రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి బ్రేక్ పడినా ఈ దిద్దుబాటు 10 నుంచి 15 శాతానికి మించకపోవచ్చని భావిస్తున్నారు.

"బంగారం, వెండి ధరలు ఎంతగా పెరిగినా.. పెట్టుబడుల్లో అవి ఒక పరిమితి స్థాయికి మించి ఉండకూడదు. మదుపరులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం పసిడి ధరల పెరుగుదలకు ఎలాంటి ఫండమెంటల్స్ లేవు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నాటి నుంచే ఇది పెరగటం ప్రారంభమైంది. మొత్తం పెట్టుబడుల్లో బంగారం, వెండి వాటా 10 శాతానికి మించకుండా చూసుకోవటం మంచిది."

- నీలేష్ షా, ఎండీ, కోటక్ మహీంద్రా ఏఎంసీ

పెట్టుబడుల్లో 10 శాతం వరకు ఓకే

ఇటీవల పెట్టుబడి లాభాల కోసం బంగారం, వెండి కొనే దారి సంఖ్య భారీగా పెరిగింది. గతంలో మన దేశంలో బంగారం, వెండి కొనే వారిలో 60 నుంచి 65 శాతం మంది నగ నట్రా కోసం కొనే వారు. కేవలం 35 నుంచి 40 శాతం మంది మాత్రమే పెట్టుబడి లాభాల కోసం కొనేవారు. ఇప్పుడది తిరగబడింది. ఇటీవలి ర్యాలీతో అది మరింత పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. కొంత మందైతే స్టాక్ మార్కెట్ పెట్టుబడులతో విసిగిపోయి ఉన్న నాలుగు రాళ్లతో బంగారం, వెండి కొనేస్తున్నారు. ఇది ఏ మాత్రం మంచిది కాదని మార్కెట్ వర్గాల అభిప్రాయం. ఆర్థిక పరిస్థితులు, అనిశ్చిత కుదుటపడి ఆర్‌బీఐతో సహా కేంద్ర బ్యాంకులన్నీ పసిడి, వెండి కొనుగోళ్లకు ఫుల్ స్టాప్ పెట్టి, అమ్మకాలు మొదలు పెడితే ఈ రెండు లోహాల ధర భారీగా దిద్దుబాటుకు లోనయ్యే అవకాశం ఉంది. అదేజరిగితే లాభాల మాట దేవుడెరుగు, ఉన్న పెట్టుబడులే హరించుకుపోయే ప్రమాదం ఉందని ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇన్వెస్టర్ తన పెట్టుబడుల్లో 10 నుంచి 15 శాతానికి మించి బంగారం, వెండిలో మదుపు చేయకపోవడం మంచిదని సూచిస్తున్నారు.

26,000 వద్ద నిరోధం

టెక్ వ్యూ


వి. సుందర్ రాజా

గత వారం ఆరంభంలో నిఫ్టీ 25,000 దిగువకు చేరి ఆ తర్వాత బౌన్స్‌బ్యాక్ అయ్యింది. చివరి మూడు సెషన్లలో ర్యాలీని కనబరుస్తూ 424 పాయింట్ల లాభంతో 25,700 స్థాయిల్లో క్లోజైంది. నిఫ్టీ గత మూడు వారాలుగా 1,100 పాయింట్ల మేర లాభపడి ప్రస్తుతం ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిలైన 26,000కు చేరువలో ఉంది. ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటం మంచిది. టెక్నికల్‌గా చూస్తే కీలక నిరోధ స్థాయిలైన 26,000 ఎగువన నిలదొక్కుకుంటేనే తదుపరి అప్‌ట్రెండ్‌ను కొనసాగిస్తుందా లేదా అనేది తేలుతుంది. మిడ్‌క్యాప్-100 సూచీ వీక్లీ ప్రాతిపదికన 205 పాయింట్లు లాభపడింది. గరిష్ఠ స్థాయిల వద్ద అప్రమత్త ట్రెండ్‌ను సూచిస్తోంది. స్మాల్‌క్యాప్-100 ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసి ఎలాంటి మూమెంట్‌ను సూచించటం లేదు.

బుల్లిష్ స్థాయిలు: సానుకూల ట్రెండ్ కోసం 26,000 ఎగువన నిలదొక్కుకోవాల్సి ఉంటుంది. ఇది గత ఏడాది సెప్టెంబరులో ఏర్పడిన స్థాయి. ఇక్కడి నుంచే మార్కెట్ బలమైన కరెక్షన్‌లోకి జారుకుంది. ఇక్కడ కన్సాలిడేషన్‌కు అవకాశం ఉంది. అప్‌ట్రెండ్‌ను కనబరచాలంటే మాత్రం ఈ స్థాయిలకు ఎగువన బలంగా నిలదొక్కుకోవాల్సి ఉంటుంది. తదుపరి ప్రధాన నిరోధ స్థాయి 26,300.

బేరిష్ స్థాయిలు: ఒకవేళ నిఫ్టీ డౌన్‌ట్రెండ్‌ను సూచిస్తే 25,500 దిగువన తదుపరి మద్దతు స్థాయిలుంటాయి. రక్షణ కోసం ఈ స్థాయిలకు ఎగువన పటిష్ఠంగా క్లోజ్ కావాల్సి ఉంటుంది. తదుపరి ప్రధాన మద్దతు స్థాయి 25,000.

బ్యాంక్ నిఫ్టీ: గత వారం 1,100 పాయింట్ల మేరకు ర్యాలీ సాధించిన ఈ సూచీ ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయిలైన 57,710 వద్ద ముగిసింది. టెక్నికల్‌గా పుల్‌బ్యాక్ రియాక్షన్‌కు అవకాశం ఉండటంతో అప్రమత్తంగా వ్యవహరించటం మంచిది. తదుపరి ప్రధాన నిరోధ స్థాయి 58,000. ఇక్కడ కొద్ది రోజులు నిలదొక్కుకుంటేనే అప్‌ట్రెండ్‌ను కొనసాగిస్తుంది. ఒకవేళ కరెక్షన్‌ను కనబరిస్తే సానుకూల ట్రెండ్ కోసం 57,500 దిగువన మద్దతు స్థాయిలు ఉంటాయి. ఇక్కడ కూడా నిలదొక్కుకోకపోతే తదుపరి మద్దతు స్థాయి 57,000 వద్ద ఉంటుంది.

పాటర్న్: పాజిటివ్ ట్రెండ్ కోసం 25,500 వద్ద "అడ్డంగా ఏర్పడిన సపోర్ట్ ట్రెండ్ లైన్" వద్ద నిలదొక్కుకోవాలి. ప్రస్తుతం మార్కెట్ స్వల్పకాలిక ఓవర్‌బాట్ పొజిషన్‌కు చేరువలో ఉంది. గరిష్ఠ స్థాయిల వద్ద స్వల్పకాలిక ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.

టైమ్: ఈ సూచీ ప్రకారం గురువారం తదుపరి మైనర్ రివర్సల్ ఉండవచ్చు.

సోమవారం స్థాయిలు
నిరోధం : 25,910, 26,000
మద్దతు : 25,780, 25,700

అంతర్జాతీయ పరిణామాలే కీలకం!

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం మెరుగ్గా కదలాడే అవకాశం ఉంది. ఇప్పటికే కార్పొరేట్ ఫలితాల సీజన్ మొదలైంది. జీఎస్‌టీ తగ్గటం, కొనుగోళ్లు పెరగటంతో కంపెనీల మార్జిన్లు పెరిగే అవకాశం ఉంది. అయితే జియో పొలిటికల్ పరిణామాలపై ఓ కన్నేయటం మంచిది. ఎంపిక చేసుకున్న స్టాక్స్‌లోనే ట్రేడింగ్ చేయాలి. నిఫ్టీ 25,700 ఎగువన నిలదొక్కుకుంటే మూమెంటమ్ మరింత బలపడుతుంది. ప్రస్తుతం ఆటో, మెటల్స్, డిఫెన్స్, టెలికాం, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ షేర్లు జోరు ప్రదర్శిస్తున్నాయి.

స్టాక్ రికమండేషన్స్

పిడిలైట్: రెండేళ్లుగా ఎలాంటి రిటర్న్ ఇవ్వని ఈ షేరు ప్రస్తుతం పుంజుకుంటోంది. ఫిబ్రవరి నుంచి అప్‌ట్రెండ్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం కన్సాలిడేషన్ జరుగుతోంది. గత శుక్రవారం రూ.1,542 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,520 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,660 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.1,490 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

ఐటీసీ: ప్రస్తుతం ఈ షేరు కనిష్ఠ స్థాయిల్లో కదలాడుతోంది. జీఎస్‌టీ సంస్కరణల నేపథ్యంలో లాభదాయకత పెరిగే అవకాశం ఉండటంతో ఇన్వెస్టర్లు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. గత శుక్రవారం రూ.412 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.410 శ్రేణిలో ప్రవేశించి రూ.470 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.395 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

బెర్జర్ పెయింట్స్: కొన్ని నెలల పతనం తర్వాత పుంజుకున్న ఈ షేరు ప్రస్తుతం దిద్దుబాటు దశలో ఉంది. స్వల్పకాలిక మూమెంటమ్ బలపడుతోంది. పండగల నేపథ్యంలో లాభదాయకత పెరగవచ్చు. గత శుక్రవారం రూ.544 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.525 స్థాయిలో ప్రవేశించి రూ.650 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.505 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

మహీంద్రా ఫైనాన్స్: రెండేళ్లుగా రేంజ్ బౌండ్‌లో కొనసాగుతున్న ఈ షేరు ప్రస్తుతం అప్‌ట్రెండ్‌లోకి అడుగుపెట్టింది. మూమెంటమ్, డెలివరీ పెరిగాయి. బుల్లిష్‌నెస్ కనిపిస్తోంది. గత శుక్రవారం రూ.300 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.280 పై స్థాయిలో ప్రవేశించి రూ.355 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.260 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

మారికో: గడిచిన ఏడాది కాలంలో 10 శాతం రిటర్న్ ఇచ్చిన ఈ కౌంటర్‌లో మూమెంటమ్ బలపడుతోంది. ఈ షేరు మరింత పెరిగే అవకాశం ఉంది. గత శుక్రవారం రూ.735 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.725పై స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.840 టార్గెట్ ధరతో కొనుగోలు చేయవచ్చు. రూ.705 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.



- మూర్తి నాయుడు పాదం,
మార్కెట్ నిపుణులు, నిఫ్టీ మాస్టర్
+91 98855 59709
niftymasterlive@gmail.com

నోట్ : పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు మదుపరులు తమ ఫైనాన్షియల్ అడ్వైజర్ల సలహాలు తీసుకోవాలి.

25 వరకు జీఎస్‌టీఆర్-3బీ రిటర్నుల గడువు

న్యూఢిల్లీ: పన్ను చెల్లింపుదారులకు ఊరట కలిగిస్తూ ప్రభుత్వం జీఎస్‌టీఆర్-3బీ పన్ను రిటర్న్ దాఖలు గడువును మరో ఐదు రోజులు పొడిగించింది. సెప్టెంబర్ నెల, జూలై- సెప్టెంబరు త్రైమాసికానికి సంబంధించిన జీఎస్‌టీఆర్-3బీ రిటర్నులను పన్ను చెల్లింపుదారులు ఈ నెల 25వ తేదీలోగా సమర్పించవచ్చని కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) తెలిపింది. సాధారణంగా ప్రతి నెల 20, 22, 24 తేదీల్లో వర్గాల వారీగా పన్ను చెల్లింపుదారులు ఈ రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

ఏఐతో ఉద్యోగాల కోతలు ఉండవు

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈఓ జగదీశన్

ముంబై: కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా సంస్థలో ఎలాంటి ఉద్యోగాల కోతలు, తొలగింపు ఉండబోవని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈఓ, ఎండీ శశిధర్ జగదీశన్ స్పష్టం చేశారు. ఏఐని ఉద్యోగాలు తీసివేసే సాధనంగా కాకుండా.. సిబ్బంది నైపుణ్యాలు, సామర్థ్యాలను పెంచే ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏఐని గణనీయంగా వినియోగిస్తున్నప్పటికీ ప్రస్తుతం బ్యాంకులో 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులున్నారని, గడచిన ఆరు నెలల్లో కొత్తగా 5,000 మంది ఉద్యోగులను నియమించుకున్నట్లు జగదీశన్ వెల్లడించారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న
14 నర్సింగ్ స్కూళ్లకు షోకాజ్

- వారంలో సమాధానమివ్వాలని ఆదేశించిన వైద్యశాఖ
- 23 చోట్ల ముగిసిన తనిఖీలు.. ప్రభుత్వానికి నివేదిక

హైదరాబాద్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 14 నర్సింగ్ విద్యాసంస్థలకు వైద్య విద్య సంచాలకుడు (అకడమిక్) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో పేర్కొన్న అంశాలకు వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. వాటిలో ఏడు నర్సింగ్ కాలేజీలు ప్రభుత్వం వద్ద అనుమతి తీసుకున్నప్పుడు ఇచ్చిన చిరునామా ఒకటి కాగా.. ప్రస్తుతం అవి నడుస్తున్నది మరొకచోట అనే విషయం తనిఖీల్లో వెలుగుచూసింది. మరో ఏడు నర్సింగ్ స్కూల్స్‌లో.. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల మేరకు కనీస మౌలిక సదుపాయాలు లేవని, తగినంతమంది అధ్యాపకులు లేరని తేలింది. నిబంధనల ప్రకారం లేని నర్సింగ్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలంటూ ప్రభుత్వానికి వైద్యశాఖ నివేదిక ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో నర్సింగ్ స్కూల్స్, కాలేజీలపై ప్రభుత్వానికి కొన్నాళ్లుగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఈ అంశంపై దృష్టి సారించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.. తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్లగొండ జిల్లాల్లో పలు నర్సింగ్ స్కూల్స్, కాలేజీలపై నర్సింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలోని బృందాలు తనిఖీలు చేశాయి. మొత్తం 23 నర్సింగ్ స్కూల్స్‌పై ప్రాథమికంగా సర్కారుకు ఫిర్యాదులందినట్లు సమాచారం. ఒక్కో నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు ఇద్దరేసి చొప్పున మొత్తం 46 మంది అధికారులు తనిఖీలు చేశారు. రెండు రోజుల పాటు తనిఖీల అనంతరం వాటిలో లోపాలు, నిబంధనల పాటించని కాలేజీలపై అకడమిక్ డీఎంఈ నివేదిక రూపొందించి, ప్రభుత్వానికి నివేదించారు.

ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం

ప్రభుత్వ ఆదేశాల మేరకు 23 నర్సింగ్ స్కూల్స్‌లో రెండు రోజుల పాటు తనిఖీలు నిర్వహించాం. ఆయా విద్యాసంస్థల్లో ఐఎన్‌సీ నిబంధనల మేరకు అధ్యాపకులు ఉన్నారా? మౌలిక సదుపాయాలున్నాయా లేవా తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం అనుమతిచ్చిన చోట నే స్కూల్ నడుపుతున్నారా లేదా అనే అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నాం. తనిఖీలకు వెళ్లిన అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇచ్చాం. మా నివేదిక ఆధారంగా.. నిబంధనల ప్రకారం నడవని నర్సింగ్ స్కూల్స్‌పై చర్యలుంటాయి.

- డాక్టర్ శివరాంప్రసాద్(డీఎంఈ, అకడమిక్)

కమర్షియల్ నల్లా కనెక్షన్ల జల్లెడ!

- జీహెచ్‌ఎంసీలో వాటర్ బోర్డు స్పెషల్ డ్రైవ్.. 700 మందితో రెండు నెలల సర్వే
- అక్రమార్కులకు జరిమానా విధింపుపై సమాలోచన

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ పరిధిలోని అమీర్‌పేట ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఓ భవనంలో పదేళ్లుగా హాస్టల్ కొనసాగుతున్నా.. గృహ అవసరాల కేటగిరీలోనే నల్లా కనెక్షన్ ఉంది. ఆ భవనానికి ప్రతి నెలా 20 వేల లీటర్ల తాగు నీటిని ఉచితంగా అందిస్తున్నారు. వాటర్ బోర్డు సర్వేలో ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు.. వెంట నే ఆ కనెక్షన్‌ను వాణిజ్య కేటగిరీలోకి మార్చారు. ఇలా.. జీహెచ్‌ఎంసీ పరిధిలో గృహ అవసరాల కేటగిరీలో నల్లా కనెక్షన్లు పొంది.. వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న వాటి సంఖ్య లక్షకుపైగానే ఉంటుందని వాటర్‌బోర్డు అంచనా వేస్తోంది. కనెక్షన్లు ఇచ్చేటప్పుడు అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరించడమే ఈ పరిస్థితికి కారణమన్న వాదనలున్నాయి. ఈ నేపథ్యంలో వాటర్‌బోర్డు ఆదాయం పెంపుపై దృష్టి సారించిన ఎండీ అశోక్‌రెడ్డి.. అక్రమంగా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న నల్లా కనెక్షన్ల నిగ్గు తేల్చేందుకు చర్యలు చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రధాన రోడ్ల వెంట ఉన్న భవనాల్లో సర్వే చేసే ప్రక్రియ ప్రారంభించారు. ఇందుకోసం వాటర్‌బోర్డు ఆపరేషన్ మెయింటెనెన్స్ విభాగంలోని 700 మంది సేవలను వినియోగిస్తున్నారు. ప్రతి భవనాన్ని తనిఖీ చేస్తూ.. ఆ భవనానికి ఉన్న నల్లా కనెక్షన్ వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రధాన రోడ్లకు ఇరువైపులా ఉన్న 2.17 లక్షల నల్లా కనెక్షన్లను సర్వే చేయాలని ప్రాథమికంగా ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు 17,931 నల్లా కనెక్షన్లను సర్వే చేయగా.. ఇందులో 1,745 కనెక్షన్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే వాణిజ్య కేటగిరీలోకి మార్చేందుకు చర్యలు చేపట్టారు. ఈ సర్వేలోనే ఎలాంటి అనుమతి లేని 214 నల్లా కనెక్షన్లతోపాటు 17 భవనాలకు నల్లా కనెక్షన్ లేకపోయినా సీవరేజ్ కనెక్షన్ అక్రమంగా పొందినట్లు గుర్తించారు. ఈ సర్వే మరో 2 నెలల పాటు జరగనుందని అధికారులు వెల్లడించారు. ఇన్నాళ్లుగా వాణిజ్య అవసరాలకు నీళ్లను వినియోగించి గృహ అవసరాల కేటగిరీలో బిల్లులు చెల్లించిన వారికి ఎంత జరిమానా విధించాలన్న అంశంపైనా అధికారులు సమాలోచనలు చేస్తున్నారు.

‘జాగృతి జనం బాట’ సక్సెస్ కావాలి స్వామీ!

తిరుమల వెంకన్నను వేడుకున్న కల్వకుంట్ల కవిత

హైదరాబాద్/తిరుమల, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ‘జాగృతి జనం బాట’ కార్యక్రమం విజయవంతం కావాలని తిరుమల శ్రీవేంకటేశ్వరుడిని వేడుకున్నట్లు తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శ్రీవారిని ఆమె ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి నాలుగు నెలల పాటు జాగృతి జనం బాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. స్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. కాగా, దర్శనం అనంతరం కవిత శ్రీవారి ఆలయం పక్కనే ఉన్న హథీరాంజీ మఠానికి వెళ్లారు. హథీరాంజీ బర్సి ఉత్సవం సందర్భంగా మఠంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మఠాన్ని తొలగించి దుకాణ సముదాయాన్ని నిర్మించే నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా తిరుమలకు దర్శనానికివచ్చే బంజారా బిడ్డలకు వసతి, సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రసంగం చివరిలో కవిత నోట జై తెలంగాణతో పాటు జై ఆంధ్రా అనే నినాదం వినిపించడం విశేషం.

జాగృతి ఐటీ విభాగం కార్యవర్గం ఏర్పాటు

తెలంగాణ జాగృతి ఐటీ విభాగం నూతన కార్యవర్గాన్ని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇందులో జాగృతి ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడుగా గుండె బోయిన శశిధర్‌ను గతంలోనే నిర్ణయించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మహిళా ప్రతినిధులుగా.. పశుపతినాథ్, ఎల్‌కే అశోక్ కుమార్, పద్మ, పి.శక్తి స్వరూప్‌సాగర్, అన్నపూర్ణ తదితరులున్నారు.



శ్రీవారి ఆలయం ఎదుట కల్వకుంట్ల కవిత దంపతులు





Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Andhrajyothi Building, Madikonda Village, Khazipet Mandal, Hanamkonda (Dist), Pin. 506142, Editor: N.Rahul Kumar. Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.